"శ్రీనివాసోవిజయతేతరాం"

పీఠిక.

అభిరూపశేఖరులారా!

శ్లో॥ యద్వేదాధ్యయనం, తపోవనిషదాం, సాంఖ్యస్య యోగస్యచ।
జ్ఞానం, తత్కథనేనకిం నహితతః కశ్చిద్గుణో నాటకే।
యత్ప్రౌఢిత్వముదారతా చవచసాం, యచ్చార్థతో గౌరవం।
తచ్చేదస్తితతస్తదేవగమకం, పాండిత్యవైదగ్ధ్యయోః॥

అని సుకవితారాజ్య సార్వభౌముఁడగు శ్రీభవభూతి మహాకవి చెప్పినచందమున మనశ్రీనివాస కవివర్యునకు నుండు నాంగ్లేయాది నిఖిలభాషానిష్ణాతత్వము, వేదాదివివిధగ్రంథ పరిశోధన జన్యపాండిత్య పరిపాకవిశేషము, రసికజన సమాజమనోవశీకరణ చణంబగు సరసార్థ వచోరచన చాతుర్యము, అసమానలౌకిక మనీషా లసమానత్వము, మున్నగుగానములనిచ్చటఁగొనియాడిన నవిప్రకృతనాటకగ్రంథమునకు నుత్కృష్టావహములు కానేరవు. కావున నవ్వాని పొంతఁబోక కబ్బమునకు వన్నెయు, వాసియుఁదెచ్చు వాక్ప్రౌఢిమ, పదలాలిత్యము! అర్థగౌరవము, భావగాంభీర్యము, రసపరిపోషకత్వము, మొదలగు విషయములఁగూర్చి మెచ్చటించుటయే ముఖ్యముగానున్నది. అయినను నధునాతన పీఠికాకారచయితలసరణి ననుసరించి. మనకవికుంజరుఁడు దాదాపు 4-5 మాసములక్రిందటఁ గాలగతినొందిన సుప్రసిద్ధమహాపురుషుఁడయ్యు నతని జీవితచరిత్రమును సంగ్రహముగ వ్రాయ సమకట్టితి.

— (*) శ్రీనివాససుకవి జన్మభూమి నిర్ణయము. (*) —

ఎవ్వానివదన రాజీవరంగస్థలంబున నలువరాణి నిచ్చలును నట్టువలు సలుపుచుండునో! ఎవ్వాఁడు కువ్యాఖ్యావిషమూర్ఛితయగు

కాళిదాస కవితాకన్యకను దనదుసంజీవినిచేఁ దెప్పిరిల్లఁజేసి, వెజ్జులయన్నయని వన్నెకెక్కెనో! ఏమహామహు దివ్యనామామృతమును వీనులారఁగ్రోలని యక్షరాస్యుఁడొక్కఁడైన నీభువినిగానంబడఁడో! ఏమహితచారిత్రుని యశఃకుసుమంబుల ధరియించి దివాకర నిశాకరులు పుష్పవంతులను సార్థకనామమును బడసిరో!

ఏవిద్వదవతంసుఁడు అనన్య జనసామాన్యమగు మహామహోపాధ్యాయ బిరుదమునకు మార్గదర్శియయ్యెనో! అట్టిచుళుకీకృత సకల శాస్త్రజలధియగు కోలచల శ్రీమల్లినాథసూరి వంశమున ఘనశ్రీనివాస కవిముక్తామణి విరూపాక్షక్షేత్రమునకు సమీపమునందు కామాలాపురమను గ్రామమునఁ క్రీస్తుశకం 1854-3-13 తేదీలకు సరియగు ప్రమాదీచ సంవత్సర ఫాల్గుణాసిత చతుర్దశినాఁడుద్భవించె. ఇతఁడు బాల్యముననే సంస్కృతభాషను జక్కఁగనభ్యసించి, పిదప నాంగ్లేయభాషయందసమాననైపుణ్యమును గడించి, కొంత కాలము రాజకీయోద్యోగిఁగ నుండి, తర్వాతన్యాయవాదిపరీక్షలయందుత్తీర్ణుఁడై, బలారిపురవరమున న్యాయవాదిగ వెలుగుచుండె. ఇతనికి నొకకూఁతురును, నలుగురు కుమారులును, గలరు. మఱియు నితఁడు 1917 సం॥ ఏప్రేల్ 7 తేది దేహళీపురమున జరిగిన విద్వత్సభయని ప్రసిద్ధిఁగాంచిన యాంధ్రసాహిత్య పరిషత్సభకగ్రాసనాధిపుఁడుగ నియమింపఁబడియుండె. ఇట్లుండ నీతత్కవిచంద్రుఁడు రాజవ్రణపీడితుఁడై యాంధ్రకువలయంబు వసివాడఁగ కవిచక్రంబులుల్లసిల్ల 1919 సం॥ జూన్ 23 తేది యస్తమించె.

—(*) ఏతత్కవికృతములగు నితర గ్రంథములు. (*)—

సునందనీ, శిలాదిత్య, ప్రతాపరుద్రీయము, విజయనగరసామ్రాజ్యనాశనము, మొదలగు చరిత్రనాటకములును, శిరోమణి, ప్రహ్లాద, పాదుకాపట్టాభిషేకము, సత్యహరిశ్చంద్రీయము, మున్నగు పురాణ నాటకములును, గొన్ని ప్రహసనగ్రంథములును, శ్రీమచ్ఛంకరాచార్య జీవిత

చరిత్రము మొదలుగాఁగల చరిత్రగ్రంథములును నున్నవి. వీనిలో ముద్రితగ్రంథరాజములు కొన్ని పండితమనః పుండరీకముల రంజింపఁజేయుచునే యున్నవి. అముద్రిత గ్రంథావళింతలో వెలువడి, కోవిదజనకరకమలములు నలంకరింపఁగలవు. ఇట్లీవఱకు నేకవియుఁ జరిత్ర గాథలను నాటకములుగాఁ జేసియుండలేదు గాన నితఁడాంధ్రచరిత్రనాటక పితామహుఁడనియు, నాంధ్రకవి రాజనియు, బిరుదమును బొందియున్నాఁడు.

—(*) ఇతివృత్త విమర్శనము. (*)—

ఇందలి కథాశరీరము జగత్ప్రసిద్ధమైన యేకాదశీవ్రత మహిమాంతర్గత మగుటంజేసి ప్రఖ్యాతమనియే చెప్పఁదగును గాని, సారోద్ధార, బ్రహ్మాండ, పాద్మాది పురాణములయందుండు రుక్మాంగద చరిత్రము నవలోకింప

విశ్వావసుఁడను గంధర్వుఁడేతెంచి రుక్మాంగదుని యుద్యానవనకాసార సరసిరుహముల నపహరించుటయు, నద్దాని నెఱింగి [illegible] లకు లేతెంచి, యతని విమానమును గాల్చి, బాధితునిగాఁ జేసి రాజధానమునకుఁ గొంపోవుటయుఁ, బరస్పర సంభాషణానంతర[illegible] రుక్మాంగదుఁడు తన్మహిమ నెఱిఁగి వినయవినమితశిరస్కుఁడై [illegible] క్షమింపవేఁడుటయుఁ, బిదప గంధర్వుఁడేకాదశిదివసమున [illegible] వారిప్రణాళికను దారవోసినఁగాని దాదివికేగనని చెప్ప[illegible] యందు తనభటుల కాజ్ఞాపించి వనితతో జగడమాడి యేకా[illegible] బుట్టువడియు డిస చాఁకలి యొకదానిని భర్తృసమేతముగాఁ [illegible] తె [illegible] వ్రతము గంధర్వునికిప్పింపఁ దన్మహిమచే [illegible] దుర్వ్యాపకుఁడుం బోలెఁ బైకెగసిపోవుటయు ననునీ మన నాటక [illegible] కథాంశ మగుటఁ గాన్పించుట లేదు. అట్లయిన నీయితివృత్తము [illegible] నని చెప్పక తప్పదు. మఱియు సకల కవికులతిలకుఁడగు [illegible] మహాకవి శాకుంతలనాటకమున దుష్యంతుఁడను నాయకునికిఁ బ్ర[illegible]

మైన శరత్ప్రదోషనివారణార్థమై యంగుళీయక దర్శనాదివస్తువును గల్పించి, శృంగార రసపరిపోషణమొనర్చిన వరువున మనకవియు, నేకాదశీవ్రత మహిమాతిశయమును స్థాపించుటకును, దద్వ్రతాచరణమునందు రుక్మాంగదునికిఁ గలిగిన దృఢతరాభినివేశమునకును, గారణముగఁ బైఁజెప్పిన కథాంశమును గల్పించి, స్వోద్దిష్టశాంతరసపరిపోషణమును నిర్వహించెనని యూహింపవలయు. అదియెట్లంటేని, వ్రతాది సద్ధర్మానుష్ఠానములననేమో! కనివినియెఱుఁగని దుర్జాతిసంజాతయగు నాఁతి, మగనితో జగడమాడి యేకాదశీదివసమున నుపవసించిన ఫలమే, గంధర్వునికి రెక్కలఁగలిగించునంతటి మహిమగలదన్నచో! నేఁకనిరంతర ధర్మాచరణపరాయణుఁడును, సత్కులసంభూతుఁడును, యుక్తాయుక్త వివేకవిచక్షణుఁడును, నగుమనుజుఁడు శ్రీహరిపాదపంకజములందుఁ జిత్తమునిడి, హరివాసర వ్రతమాచరించిన నతనిసుకృత మహిమమునకు మేరకలదా? యనువిషయము కైముతికన్యాయసిద్ధమై కేశవవాసరవ్రత మహిమాతిశయమును స్థిరపఱచుచున్నది. రెండవది, మనుజునిఁ గార్యములయందుఁ బ్రవర్తింపఁజేయుటకుఁ గారణభూతములగు ఫలములు దృష్టము, అదృష్టము అని రెండుగలవు, వానిలోనదృష్టఫలము కేవలమాప్తవాక్యముచే విశ్వసింపఁదగినదియై పరోక్షానుభావ్యమైనందునఁ బురుషునికి దృఢాభినివేశమును గలిగింపనేరదు. దృష్టఫలమన్ననో! యటుగాక ప్రత్యక్షప్రమాణ సిద్ధమైనదగుటఁ స్వసంవేద్యమై యిహానుభావ్యమగుటచే దృఢతరాభి నివేశమును గలిగించును. అనునీవిషయమును మనకవిమతల్లజుఁడు చక్కఁగాఁ బరామృశించి, రుక్మాంగదుఁడు గురుదైవతములయందెంత భక్తిఁగలవాఁడయ్యు, వారదుఁపుచెప్పిన యేకాదశీవ్రతమహిమను విన్నంతమాత్రముననే యతనికా వ్రతమునందంతటి యభినివేశముప్పతిల్లుట, స్వభావవిరుద్ధమని యెంచి, తద్వ్రతమహిమచే విశ్వావసుఁడను గంధర్వుఁడు దివికేగుటయను దృష్టఫలవంగతమగు పైఁగథాంశమునుగల్పించి, యద్దానిచే రుక్మాంగదుని

మానసమునందుద్భవించిన భగవద్భక్తి భావనాస్వరూపంబైన శోకాఖ్య శాంతరసస్థాయిభావంబును నుద్దీపితముగాఁజేసి, స్వకల్పిత శాంతరసపరిపోషణమును గడునిపుణముగా నిర్వహించెను. పాఠక మహాశయులారా! నేనుగవికల్పితమని నుడివిన కథాభాగసంగతమును రుక్మాంగదచరిత్రము మఱియేపురాణమునందైన నుండినచో నిచ్చోటనేఁ జేసిన యధికప్రసంగిత్వమును మన్నించెదరు గాక.

—(*) పాత్రౌచిత్యము. (*)—

రుక్మాంగదుఁడు వింధ్యాటవికిఁబోవఁ బ్రయాణమైయుండ నతని పట్టఁపురాణియగు సంధ్యావళి యతనికడకేతెంచి ప్రయాణ కారణమును నొక్కి యడుగు సందర్భమున

“(రుక్మాంగదుడు—నాళీకాననా? నాప్రయాణమునకు నిజమగు కారణంబుఁ దెలిపెద.

చ॥ అతివరో! వింధ్యవాటిఁ దనరారు గిరీశుని దేవళమ్మునన్।
రతిసతియో, భుజంగకులరామయొ, నాఁజెలువొందు నారి సం।
తతము సతీపతిస్మరణతత్పరయై, యతిచిత్రగాన సం।
గతి భువనైకమోహినిగఁ బ్రాలుచునున్నది చూడఁబోయెదన్॥

ప్రాణసతీ—ఆచానయమాన గాననైపుణ్యం బిజ్జగాన నెందును గాననని, మనయాస్థాన గాయకశిఖామణి రాగేశ్వరుఁడు నైతము పలికెను,” అనియున్నది.

దీనింబట్టిచూడ, “శ్లో॥ నిశ్చింతోధీరలలితః కలా సక్తస్సుఖైకభూః” అనులక్షణానుసారముగ మనకథానాయకుఁడగు రుక్మాంగదుఁడు విశారదాది సచివవర్గమునందు రాజ్యభారమునిడి, నిశ్చింతుఁడై యుండుటచే సంగీతాదికళలయందాసక్తియు, నిరుపమానభోగానుభవాపేక్షయు, మొదలగు ధీరలలితనాయకు లక్షణములఁగలిగియున్నట్లు

తెలియవచ్చుచున్నది. కాఁబట్టి మనకవిమగల్లజుఁడు పాత్రౌచిత్యమును గూడఁ జక్కఁగనను్ఠించినాఁడనుట కేసందియము లేదు.

—(*) రసవివేకము (*)—

ఈనాటకమునందు శాంతరసమే ప్రధానముగా నుండినను, రుక్మాంగదాశ్రితమగు రత్యాఖ్యస్థాయిభావము, మోహినియనునాయిక యొక్క రూపయౌవనలావణ్యాది దర్శనముచేతను, మందమారుతస్పందన, కోకిలాలాప, శ్రవణాదులచేతను, నుద్దీపితమై, పూర్వోక్తకామినీ కటాక్ష భ్రూవిక్షేపాదులచే ననుభావితమై, స్తంభ, ప్రళయ, రోమాంచాది సాత్వికభావభాసురంబై, తత్కామినీవిషయక సంభోగౌత్సుక్యావేగాదులచే వ్యభిచరితమై, రసరూపముగాఁ బరిణమించిన శృంగారమనునదియు, మోహిని ధర్మాంగదుని శిరమును ద్రుంచుమని చెప్పిన సమయమున రుక్మాంగదుని మానసమునందుద్భవించిన శోకాభిదమగు స్థాయిభావము, . (" రుక్మాంగదా! ఆలస్యమేల? వైళమ్మె వాలమ్మున నీబాలునిశిరము తఱుగుము") అనినిర్బంధించు మోహినియొక్క క్రూరవాక్యశ్రవణముచేతను, సుకుమారకుమారాకారవీక్షణముచేతను, నుద్దీపితమై, పుత్రుని యొక్క దీనదృష్టి ప్రసరణాదులచే ననుభావితమై, శోకాతిరేకమునఁ గలిగినయశ్రు, వైవర్ణ్య, వైస్వర్యాది సాత్వికభావసంగతమై దైన్య, చింతా, వ్యామోహాదులచే వ్యభిచరితమై, రసరూపముగాఁ బరిణమించిన కరుణమనునదియు, నంగత్వమును బ్రవిష్టములై మిక్కిలి చక్కఁగాఁ బరిపోషింపఁబడినవి.

సహృదయులారా! పెక్కుమాటలేటికి? అస్మత్కృతములగు నాటకములలోని యాయాభాగములఁ దిలకించినట్లయిన సిక్కేసరులమిన్న, శృంగారరసాభివృద్ధిచేయు విషయమునందు శ్రీకాళిదాసమహాకవికిని, కరుణరసాభివర్ధన విషయమున శ్రీభవభూతిమహాకవికిని, వెనుదీయువాఁడు కాఁడను తలంపు మీడెందమునఁ బొడముఁగలదని నాకుఁ దప్పరాని నమ్మకము.

—(*) పాకము (*)—

ఇతనికవిత్వమంతయు ద్రాక్షాపాకముగనుండియుఁ, గొండొకచో మాత్రము నారికేళపాకమని వచింపఁదగియున్నది. రసజ్ఞులగు నెల్లవారును పాకభేదము నెల్లెలుంగఁగలరు? కాఁబట్టి కలవనికీవిషయము నంతయు కవిశ్రాంతి నొసంగెడు.

—(*) గుణము — శయ్య (*)—

సీ॥ ఖేచరత్వము మాని, భూచరత్వము బూని,
నీచవృత్తి నిజేచ్ఛ నేరవనఁగ।
దానవారులఁ గేరి, మానవాళిని జేరి
మాననీయంబని మనుదు నెటుల।
నవసుధారుచిఁ బీడి, చవిలేనికడి వేఁడి,
భువి నెటుజీవింతుఁ బోలుననుచు॥

అనునీపద్యమునందలి వాక్యములు వేర్వేఱునమర్పఁబడియుండుటచే మాధుర్యాఖ్యగుణమును బదములొండొంటితో మిక్కిలి మైత్రిఁగలిగి వర్తించుచున్నందున శయ్యయు, నలరారుచున్నవి.

—(*) వృత్తి (*)—

సీ॥ నిరుపమానవిలాస, నీహారకరహాస,
యసదృశచాంపేయకుసుమనాస।
బింబఫలాధర, పీనపయోధర,
కంబుకంధర, కాలకంధచికుర।
రాజితరాజమరాళయానాంచితయాన,
రాజీవలోచన, రాజవదన,।
అంచితకాంచన చంచలాంచితదేహ,
నవకోమల మృణాళనాళబాహ॥

స్వర్ణశుభవర్ణరుచిర, శ్రీవర్ణకర్ణ।
ఫుల్లకమలారుణోరు విస్ఫురణచరణ।
విపులసికతాతల నితంబబింబవిభవ।
అఖిలలోకైకమోహిని, యౌవనాంగి॥

ఈపద్యము కోమలార్థసందర్భ గర్భితమగుటంజేసి, కైశికీవృత్తికి నుదాహృతంబయ్యె.

—(*) రీతి (*)—

ఉ॥ సోగమెఱుంగు తేజమున సోయగమందిన పూవుఁదీఁగయో ।
నాగవెలుంగుచుక్క బురుషనాగకులాంకుశమై చెలంగుచుక్క ।
వాగమృతంబుఁజిలుకుచును, వారిజపత్రవిశాలలోచనా ।
వేగమె రావె మోహిని, నవీనవిలాసవయోవినోదినీ ॥

ఇత్యాది నాతిదీర్ఘసమాసోపేతమై, మృదుపద బంధబంధురమై యున్నందున వైదర్భీరీతికి నుదాహరింపఁబడియె.

—(*) ధ్వన్యలంకారములు (*)—

ఉ॥ తమ్ములుపుండరీకములు, దండలుమాలలు, శీతవాతపో ।
తమ్ములురూప్రభంజన విధమ్ములు, శాతశిలీముఖమ్ములా ।
తుమ్మెదచాలు, చందమురుఁడు దోసపుగామయె, తాళనకటా ।
నెమ్ములుపోశిఖుల్, భువిని నేతలసంగతి లేనినాతికిన్ ॥

ఇచట విరహిత వనితావస్థను శ్లేషానుప్రాణిత విరోధాభాసాలంకారముచే సహృదయ హృదయంగమమగునట్లు వర్ణించియున్నాఁడు. మఱియు నీయలంకారముచేత విరహులగువారికి సంధ్యా సందర్శన, మంద మారుత స్పందన, మయూర నినాదాకర్ణనాదులు కామోద్దీపకములగుటం జేసి, విరహములను వస్తువు ధ్వనితమగుచున్నది.

— (*) కల్పనాచాతుర్యము (*) —

మ॥ అలశక్తిత్రయుఁడర్ణవావ గరిమంబాశించి, ప్రాగ్జన్మపూ ।
జలప్రాబల్యముచే సఖీమణిశిరోజాతంబు నీలంబయెన్ ।
ఫలియించె న్మృదులాధరంబరుణమై బాగొప్పెలోలేక్షణం ।
బులుధావళ్య ధళంధళారుచులసొంపుల్ బెంపుజూపట్టుచున్ ॥

ఇవ్వెడ హేతూత్ప్రేక్షా కల్పనాచాతుర్య మనల్పముగఁ జూపట్టెడి.

—(*) ఆరోపప్రావీణ్యము (*)—

సీ॥ పున్నాగచిత్తాగములను భేదింపఁగ,
కంద్రగోడ్డలిగాదె, కలికిపలుకు।
ఆగమతత్త్వ విద్యాచంద్రికను గప్పు,
కాలమేఘముకాదె, కాంతకొప్పు।
ప్రాగ్జన్మకృతపుణ్య పశ్యతోహరములై,
పరిణమించునుగాదె తరుణికనులు।
నిశ్చలహృదయాంబు నిధినిఁగదల్చెడు,
మారుతాకృతికాదె, మగువతెగువ।
భక్త్యాతాపసజన స్థైర్యపర్వతముల।
పాలిటిపిధారల తివలభావహావ।
విభ్రమవిలాస వీక్షణవిభవగతులు।
కానఁబడియనఘ్నువదలు మాకాంతయిపుడు॥

ఈపద్యమునందు కామకలాకౌశల్యము గలవానిమనస్సునైనను మరల్పఁజాలిననుట, యతిశయోక్తి కాదు. మఱియు, నిచటసమస్తవస్తువర్తిసావయవరూపకాలంకార స్వరూపమగు నారోపణము, కడుంగడుఁ బ్రశంసనీయము.

—(*) సంగ్రహనైపుణి (*)—


సీ॥ జలజాతగర్భుని చదువులకునుఁబోడు,
నిర్జరాదులకుఁ బెన్నిధులవీడు।
సిరధిమునిఁగెడు ధారణికినినావ,
త్రిదశారిహృదయ నిస్త్రింశనఖుఁడు।
భూనభంబులదవ్వు మేనఁగొల్చినవాఁడు,
రాజులరక్త తర్పణపరుండు।
దశశిరోధికి విపద్దశఁగూర్చుదైవంబు,
రేవతీదేవికి భావజుండు॥

అసురకాంతలశీలాగ్ని నార్పుఘనుఁడు ।
తురగఖురఘట్టితానేకదురితచయుఁడు ।
పంచతత్వావిశిష్టకృపణవవాసి ।
కాసునిఁగఁ బ్రోచుఁ దాసదాధరణినన్ను ॥

కట్టకడకుఁ బదిపద్యములచేనైన, వర్ణింపకతీరని భగవద్దశావతారముల నొక్కపద్యముచే నిచట మిక్కిలిచక్కఁగా వర్ణించి, కవి తనసాటిలేని సంగ్రహనైపుణ్యమును గనఁబఱచియున్నాఁడు.

ఇంతియకాదీగ్రంథమునం దచ్చటచ్చట, సందర్భోచితములై, ముద్దులమూటఁగట్టు లోకోక్తులును, శబ్దాలంకారాదులచే నొప్పారురసవంతములగు పద్యములును, పెరివిగాఁ గన్పట్టుచున్నవి. కాని వానినన్నిటిని నిచ్చటఁ బొందుపఱుపవలెనన్న, నేను గార్యాంతరాయత్తమానసుఁడనగుటచేతను, వ్యాసము విస్తారమగునను భీతివల్లను, సాకల్యముగ నిరూపింపక దిఙ్మాత్రప్రదర్శన మొనర్చితిని. వెండియుఁ బ్రాచీననాటకలక్షణములననుసరించి, వ్రాసినదో నీనాటిసభ్యుల కభిరుచింపకుండుటచేఁ బ్రదర్శనయోగ్యములు కానేరవనియెంచి, కవియిచట వానినంతగాఁ బాటింపఁడాయె. సర్వజ్ఞత్వ మొకరిసొమ్ముగాదు. గనుక నచట నచటఁ గొన్ని నెఱసులు గన్పట్టుచుండినను, "గచ్ఛతస్స్ఖలనం క్వాపి" యనువాక్యోక్తిననుసరించి, గుణగ్రహణపారీణులగు పండితులు పురోభాగిత్వము నవలంబింపకుందురుగాత. ఇట్లు భాషాయోషామణిని సనూనాలంకారభూషితనుగాఁ జేసి, జగద్విఖ్యాతనిఁగాంచి, యశశ్శరీరముచే మనియుండు మనకవిముక్తామణి యుత్పత్తికిఁ గారణభూతమగు కోలచలవంశము పుడమి నాచంద్రతారార్కముగ వర్ధిల్లుఁగాతమని సర్వేశ్వరునిఁ బోరింబోరిఁ బ్రార్థించుచు నీవ్యాసమునింతటితో విరమించెద.

ఇట్లు విన్నపించు సుధీజనవిధేయుఁడు,
రావాడి వెంకటరామశాస్త్రి,
తెలుఁగు పండితుఁడు.



శ్రీ.

ప్రథమాంకము.

ప్రథమరంగము.

రుక్మాంగదుఁడు - సర్వోత్తమాచార్లు - నారాయణభట్టాచార్లు.
వనపాలకులు (పిఠాపురోపవనము- దేవాలయముసరస్సు)

రుక్మాంగదుఁడు దేవపూజసలుపుచుండును.

రుక్మాం॥ కం॥ నారాయణ భువనావన।
పారాయణ పరమపురుష పరపారగతా।
వారణరక్షణ దురితని।
వారణచణచరణ నీకు వందనమిదెదక॥

(అనుచు వందనంబిడి.)

దండకము.— శ్రీమద్రమామానినీ మానసాంభోజమిత్రా, మహోన్మత్తదైతేయవంశాటవీవీతిహోత్రా। నిరాఘాటనీరంధ్రజీమూత సంఘాతనీకాశ తేజోరుగాత్రా। ధరిత్రీకళత్రా, దయాస్నిగ్ధశోభాయమానోరునేత్రా। గిరీశాజశక్రామరస్తుత్యచారిత్ర। సర్వాఘవల్లీలవిత్రా। పవిత్రా, పునర్జన్మపాథోధినిర్మగ్న దీనావనాయానమాత్రా। సువిజ్ఞానపాత్రా। విహంగేశపత్రా। విమత్తారిజైత్రా। లసద్వల్లవీయావనోద్యానచైత్రా। సుపర్వేశదుర్వార గర్వోగ్రసంఘాతజీమూతసంఘాత సంత్రస్తగోవ్రాతకత్రాతరూపాంద్రి,

తాంగుష్ఠ దేశస్థగాత్రా। యశోదాదయాపుత్ర, నీచిత్రచారిత్రముఁ
స్తోత్రముఁజేయ బ్రహ్మేశ్వరాహీశ దేవాదులుఁ జాలరన్నఁ
[illegible] దీనుండెట్లేర్పనో తండ్రి, నీదివ్యదేహంబునఁ
[illegible] లోకంబులుఁ గాదె, గాయత్రి నీపాదరూపం
బు గాదే, మహాదేవ। వారాన్నిధిఁ యోగనిద్రానుసంధాన మో
దంబునన్నీవు నారాయణాకారతఁ దాల్చి రాజింపవే దేవ, మత్స్మ
నవై వేదముల్నాల్గు రక్షింపవే, కూర్మమై కుంభినీధ్రంబు మున్నీటి
లోఁ దేల్పవే, కోలమై కుంభినిఁ గాచి హేమాక్షునిఁ గూల్పవే, నార
సింహాకృతిఁ బూని దైతేయునిఁ గూల్చి ప్రహ్లాదునిఁ నిర్భరాహ్లా
దునిఁ జేయవే, పొట్టివై యాబలిఁ మెట్టవే, జామదగ్న్యుండవై భూమి
పాలాళినిఁ జంపవే, రాముఁడై భీమసంగ్రామమందా మహారావణుఁ
లోకవిద్రావణుఁ ముంపవే, రేవతీ కాముఁడై బ్రోవ వేయాదవాళిఁ,
భువిఁ బుద్ధుఁడై దేవసంరక్షణాబద్ధుఁడై లోకసంబంధసంబుద్ధిమై
యాసురస్త్రీలకుఁ శీలభంగంబుఁ గావింపవే, కల్కివై దుష్టులఁ బలర
నఁ జంపవే, దేవదేవా: ననుఁ గావవే, శిష్టరక్షావనా, దుష్టశిక్షా
చణా, ఘోరసంసార నీరాకరోత్తారకా, క్రూరనక్తంచరవ్రాతదర్ప
ర్వ నిర్వాపకా, ధర్మవిస్తారకా, సౌఖ్యసంధాయకా, మోక్షలక్ష్మీ
మనోనాయకా, గానమోదాత్మకా, దీనసంరక్షకా, కుండలీతల్పకా,
భక్తసంకల్పకా, బ్రహ్మరుద్రానిలాదిత్యసంస్తుత్యపాదా, సురేశార్థిత
శ్రీద, మాసేంద్రహృన్మోద, నీపాదముల్ నమ్మితిఁ బ్రోవుమా మాధ
వా మ్రొక్కెదఁ, మ్రొక్కెదఁ, మ్రొక్కెదఁ.

దేవా- చరాచర ప్రపంచంబున భవద్వ్యతిరిక్తంబగు వస్తువు
వమాత్రమైనఁ గానరాదుగదా. వేదాంతవేద్యా: తావకపాదారవింద
సంస్మరణంబుగదా దురితనివారణంబై తత్త్వవిజ్ఞాన ఘంటాపథంబున
[illegible] కాయంబును కైవల్యోద్యానంబుఁజేర్చును. యోగిజనవాగ్గే
యూః అమేయంబగు భవన్నామధేయ స్మరణానందరోమాంచితకాయ

విభాసితమునినికాయమును ముక్తిరమాధారేయులఁ జేయఁబూను నీ యప్రమేయ మహిమాతిశయంబు వర్ణింపనలవిగా? గదాధరా! నీకథాసుధారసధారాధునీస్నాయమాన మానసులకు సత్యవిశుద్ధప్రభావ మహిమంబు మహనీయంబుగ సిద్ధించునుగదా. కంసారీ: మాతృగర్భాంధకూపతతులమునిఁగి సంసారావర్తగర్తంబునఁ బరిభ్రమించి రుగ్జరామరణాది దుర్దశలపాలై దరిదాపుఁగానక తిరుగునరులు తావకీననామధ్యానసలిలధౌత మహాకలుషజాలురై ముక్తికామినీ పరిణయానందము నందుదురుగాదే?

॥సీ॥ సంసారచక్రచంక్రమణార్తినరులకే దేవునిపదసేవ దిటఁపునావ।
భవజరామరణాది బంధ బాధితులకే దేవునామము ముక్తిదేవళమ్ము।
దైతేయకుల పర్వతంబులకేదేవు దర్శనంబగు వజ్రధారసమము
విపులాఘసందోహ విపినదావంబార్పఁ జాలునెవ్వనికీర్తిజాలమహిమ॥

॥గీ॥ వేదవేదాంగవేదాంతవేద్యుఁడెవఁడు!
మహితమాయాసమావృతమహిముఁడెవఁడు।
ఆదిమధ్యాంతరహితుఁడై యన్నియగుచు।
నెవఁడువిలసిల్లు వానినే నెంతుమదిని॥

(అనుచు జాఁగిలిమ్రొక్కి కూర్చుని).

ఆచార్యులవారు ఇఁకఁబుష్పార్చనకుఁ బ్రారంభింతము.

సర్వో॥—మహారాజా- కానిమ్ము- (భట్టాచార్లనుఁజూచి) భట్టాచార్యులవారూ; విష్ణుసాహస్రనామావళి పుస్తకముఁదెచ్చినారా?

భట్టాచార్లు.—అయ్యా, మీరు తెచ్చియుందురని నేనుపేక్షించితి.

సర్వోత్తమా.—మీరు తెత్తురని నేఁడే వదలితి.

భట్టా.—అయ్యా, పుస్తకముఁదెచ్చు[illegible] మీపైయుం[illegible] నేనెట[illegible]నని తలంచితిరి? ఇవిజ్ఞానశూన్యత కాదా.

రుక్మాంగద.—ఆచార్యులవారూ! మీరేల కలహించెదరు? ఇదిగో నా పుస్తకమిచ్చెద- పుచ్చుకొనుఁడు.

భట్టాచార్లు.—(అందికొని)- (సహస్రనామావళిఁ బ్రారంభించును) (రుక్మాంగదుఁడు కమలార్చన చేయుచుండును అపుడు రెండు కమలములు తక్కువపడును)

రుక్మాంగదుఁడు—ఏమియద్భుతంబు? పూజకునిన్న యొకటి, నేఁడు రెండు పూలు తక్కువపడుటకుఁ గారణంబేమియుండును? సాహస్రకమల సారసంబని యెన్నికఁగన్న సరోవరలక్ష్మికి నిటు కుందురా నేల? ఇది చోరకృత్యంబని నేనమ్మెద.

భట్టాచార్యులు.—భూపాలాగ్రణీ, "పత్రం- పుష్పం- ఫలం- తోయం" అనియున్నది- పుష్పములు లేనిచో జలముతో నర్ఘ్యమిడఁదగును.

సర్వోత్తమా—ఆచార్యులవారు- ఏమిమాటలాడెదరు? నీచోన్నతపదవుల నాలోచించికదా మాటలాడవలెను. ఏమియులేని దరిద్రులకాశ్లోకార్థమన్వయించునుగాని యిట్టి సంపత్సార్వభౌములకు నదియన్వయించునా? సహజకమలములు లేనియెడల సువర్ణకమలమ్ములచే శ్రీమన్నారాయణ పాదపూజసలుపనగును.

రుక్మాంగదుఁడు.—ఆచార్యులవారూ- అటులనే సువర్ణకమలములచే సుపర్ణవాహనునిఁబూజించెద.

భట్టాచార్లు.—అటులనే కానిండు, (అనుచు మిగలిన రెండు నామములుచ్చరించును).

రుక్మాంగదుఁడు.—(పూజించి మంగళహారతిచేసి)

పృథ్వీవృత్తము. నమామియదునాయకం । నవఘనాభనీలాంగకం
నమామిగరుడధ్వజం । నరవృగేంద్రరూపాత్మకం
నమామిపురుషోత్తమం । నగవిపక్షసంరక్షకం
నమామినరకాంతకం । నతజనాఘనిర్మూలకం॥

(అనుచుఁబునర్చందనంబులాచరించి విప్రవరులకుఁదాంబూలదక్షిణలిచ్చి)

విప్రవరులారా. తాముగృహంబులకువెళ్ళుఁడు.

విప్రులు—చిత్తము. (విప్రులు నిష్క్రమింతురు).

రుక్మాంగదుఁడు.—ఏవరురా యిచటనుండువనపాలకులు?

వనపాలకులు —మహాప్రభూ వచ్చితిమి.

రుక్మాంగదుఁడు.—ఓరీ నిన్నటిదినంబున నారాయణారాధనకు నొక పుష్పంబు తక్కువపడెను నేఁడు రెండుతక్కువాయెను. కారణం బేమి? ఈవనంబెవరో చోరులుప్రవేశించి కమలములు దొంగలించుచున్న వారనితోఁచెడు.

వనపాలకుఁడు.— మహాప్రభూ: రేలుంబవలు కంటికివత్తినిడుకొని కట్టుకావలిగఁ గాసారంబుగాచుచున్నాము. ఇందెవఁడు నడుగిడిన జాడకానరాదు.

రుక్మాంగదుఁడు.—ఓరీ బుద్ధిహీనులారా? చోరులెవరో ప్రవేశింతుర నుటకు సందియంబులేదు ఈరాత్రి వారిజాడనెఱింగిపట్టి తేకున్న మిము వధింపనాజ్ఞ యొసంగెద వెళ్లుఁడు.

(కావలివారు చిత్తమనుచు వెళ్లుదురు.)

నిష్క్రమము.

ద్వితీయరంగము.

(౦)

కావలివారు, విశ్వావసుఁడను గంధర్వుఁడు,

—* పీఠి. *—

కాముపాలుఁడు —ఓరీ పంచవదనా? జనులు సంచరించుతలమిది గుంప్ర నంబడి వీఁడుతప్పించుకొనిపోవును సుమా హెచ్చరిక.

పంచవసన.—నిజము వీని రెట్టలు విఱిచి వీపునఁ గట్టి తీసుకొనిపోవుదము.

విశ్వావసుఁడు—అధికారులారా! నన్నే బాధింపకుఁడి. నేఁదప్పించుకొని పఱుగిడునట్టి ద్రోహినిగాను. మీరాజు సరసకు వచ్చెదను. ఇదినా గ్రహచారబలము.

చ:॥ ముదమున నీరసాతలయమున్ గనవచ్చితి నేల? వచ్చి స
మ్మదమున నీవనంబుగన మానసమందున నెన్న నేల? శా
రదనవసౌరభమ్మిచట రాజిలఁ జేసెనదేల? యేల నే
హృదయమునన్ దలంచితిని యింపని దాని గ్రహింప నక్కటా॥

భటవరులారా నేనన్నిటఁ జెడితిని-వియత్పదవిఁ గోల్పోయి విపదబ్ధిని మునింగితి.

॥సీ॥ ఖేచరత్వము మాని భూచరత్వముఁ బూని నీచవృత్తినిఁ జిక్కి నే మనఁగ
జానవారులఁ గేరి మానవాళినిఁ జేరి మాననీయంబని మనుదు నెటుల?
నవసుధారుచి వీడి చవిలేని కడి వేఁడి భువి నెటు జీవింతుఁ బోలునను చు?
కులవిద్య మాను చు ఖలవిద్య నేర్చుచు నిలనుండ మనసెటు గలుగు నకట?

॥గీ॥ పాకశాసన, పావక, పాశి, పవన,
ముఖ్య దిక్పాలవరులకు మ్రొక్కుకరము
లెటుల భూభారముగ నేలు కటిలఁ బ్రాపుల
గాంచిమోడ్చును? కష్టసంకటము గాదె॥

హా! నేనెంత చింతించిన నేమి ప్రయోజనము, రానున్నది రాక మానునా!

కావలివారు.—ఏమయా? పెండ్లినడకలు నడచెదవు. త్వరగ నడువుము.

అనుచుఁ బిలిచికొనిపోవుదురు.

నిష్క్రమణము.

తృతీయరంగము.

రాజాస్థానము.

రుక్మాంగదుఁడు. విశారదుఁడు (మంత్రి). విశ్వావసుఁడు. వనపాలకులు-

రుక్మాంగదుఁడు—విశారదా! ఇప్పుడు రెండుదినంబులనుండి నామనంబు నకించుకైనను హర్షంబులేదయ్యె.

విశారద—మహాప్రభూ! కారణం బేమి?

రుక్మాంగ—ఏమని తెలుపుమను?

చ॥ కమలసహస్రమొక్కటిగాను దటాకమునందుఁదగ్గఁగా
నమరదుసంతసంబు హృదయంబునకున్, మురవైరిసేవ లో
పముగలుగంగ నెవ్వఁడో కొటాయక యొక్కకసారసంబుని
త్యముగొనిపోవుఁజౌర్యమున నద్భుతమిద్ది యమాత్యపుంగవా॥

విశారద— సారసంబులిటు తగ్గు కారణంబున నా- సరసీరుహాక్షుని విపక్షపక్షపాచరక్షుమా భృత్సహస్రాక్షుని అఘుమదగజహర్యక్షుని త్రిభువనరక్షుని పాదసేవకున్యూనత కలిగినది ఏమిసేయుదు.

(కావలివారు- విశ్వావసునిఁబట్టికొనివచ్చి యాస్థానముననిలిపి రాజునకు మ్రొక్కి)

కావలివారు—మహాప్రభూ! తమదేవపూజకులోపము మాయుదర సేవకునపాయము గలుగనెంచిన కలుషాత్మకుఁడు వీఁడేను. వీఁడింద్రజాల విద్యానైపుణిసిమించి గగనమార్గమున వనమునదిగి వనజంబుల నపహరించుచున్నవాఁడు- వీనికిఁదగిన శిక్షయొనర్పకున్న మముఁబోలుసేవకుల ప్రాణములకు నిత్యగండమైయుండును-

రుక్మాంగదుఁడు—(విశ్వావసునెగాదిగఁజూచి) ఓరీ నీవెవఁడవు? ఏకారణంబున నాయుపవనంబుఁజొచ్చి వారిజంబులనపహరించితివి? నిజముఫలికి ప్రాణంబుఁగాపాడికొనుము.

విశ్వావసుఁడు—సార్వభౌమా!

ఉ॥ సర్వజనానురంజనము, సామనిరూపితతత్త్వసార, మా
ఖర్వసుపర్వమానససుఖంబగు పర్వము, వాగ్వధూమణీ॥
పూర్వపయోధరామృతము, పూర్వభవార్జితపుణ్యపాకమై
పర్వఫలమ్ము, గానము, శుభమ్మగు మాకదిజన్మమూలమై॥

భూమిపాలా- నేనుగంధర్వుఁడను భూలోకావలోకనోత్సకుఁడనై దివ్యవిమాన సాహాయ్యమునభువికిఁ దిగితిని- ఇచటమఱియమరు దుచ్చలిత పద్మినీతటంబుగాంచితి- తత్సరసీసరోజాతసారసౌరభాతిశయమునకు ముదితహృదయుఁడనైతి- తత్పరిగ్రహణంబుఁగోరి యొకపుష్పంబు చౌర్యంబునఁగొని పోవయత్నించుచుండ నీభటులు ననుఁబట్టి దివ్యవిమానంబు గాల్చి ననునీసరసకునీడ్చికొనివచ్చిరి. ఇది యనావృత్తాంతంబు-

రుక్మాంగదుఁడు—(డిగ్గునసింహాసనంబుదిగి వ్యసనమభినయించి) హా నేనెంతపాతకిని_

మ॥ క్రతుకర్మంబులు, కానసాంతరతపోకార్యంబులుఁ, నిష్ఠురా
తతికష్టవ్రతదేవతార్చనలు, భూదైవోత్తమారాధనల్,
సతతంబేరికిఁదృప్తిగాను సలుపఁ లక్ష్యంబుగాఁ గాంతురా
క్రతుభుగ్వంశజుఁడైన యీఘనునకుఁ గష్టంబులఁ బెట్టితిఁ॥

(నిట్టూర్పులువిడుచుచు) అకటా? అవిద్యాజనితములగు నరిషడ్వర్గమునకుఁ లోఁబడి భవజరామరణములకుఁ జిక్కి తమ్ముతామెఱుంగని శరీరధారులే మహాపురుషచరణారాధనచే దురితార్ణవతారణుని సృష్టికారణుని శ్రీమన్నారాయణుని శ్రేయఃపదప్రాప్తిఁ గోరుదురో యట్టిమహానుభావులే కట్టెదుటసాక్షాత్కరింపనట్టి వారిని శిరసావహించిపూజించి వారియాశీర్వచనంబులందక వారిఁ గట్టి కొట్టి కష్టములఁ బెట్టిన నను బోలు మూఢఃనిజన్మంబు వ్యర్థంబు.

అయ్యో? ఏమహామహుల,యేదివ్యపురుషుల,కరుణాకటాక్షవీక్షణం బులందఁగోరి వారితృప్తికై నిత్యకర్మానుష్ఠానపరులై పంచమహా యజ్ఞంబులుగావించి, యజ్ఞ, వాజపేయ పౌండరీకాది సవనంబులు సేయుదురో యట్టిదేవులు మహానుభావులు దుర్జనదుర్దర్శనీయులు తామై దర్శనంబిచ్చియుండ నట్టివారినిఁ దిరస్కరించి పరిభవించి బంధించియుంచిన నేనెంతటిఘోరకలుషాత్ముఁడనో తెలియదు? నేనేమి సేయుదు? ఈదురితంబునెటులీఁగుదు! (విశ్వావసునింజూచి) మహానుభావా- నాతప్పుసైరింపుము- ననుదండింపుము- నాశరీరము నీయధీనము.

విశ్వావసు--సార్వభౌమా, నీయం దేమంతయును లేదు, నీభటులొనర్చినతప్పు నీయదికాదు. ఇంతకు నీభటులుతామైయొనరించినవారుకారు సేవకులైనవారు స్వామికార్యముల జాగరూకతఁగలిగియుంట సహజము

రుక్మాంగదుఁడు—గంధర్వోత్తమా? అటులఁ దలఁచితి రేని నాప్రణామం బులుగొని నన్నాశీర్వదించి పోయెదరని వేఁడెద.

విశ్వా॥—నృపాలా- నేఁబోవుటెటుల? నాదివ్యవిమానంబులుఁగాల్చిరి.

రుక్మా॥--(హాయని వెసనమభినయించుచు) మహానుభావా; ఏమిసేయుదు ఈవిషయంబున నాకేమియుఁదోఁపదు.

విశ్వావ॥—భూమిపాలా! ఇందులకు నాకొకసదుపాయంబు దోఁచుచున్న యది. ఈపురంబున నేమానవుఁడైనను మొన్నరాత్రిఫలాహారంబుఁగొని నిన్నంతయు నుపవాసంబునఁదపించి నేఁడుప్రాతఃకాలంబున నాహారంబుఁగొనియుండినచో నట్టినాఁడు తనచేనార్జింపఁబడిన యాత్రిదినపుణ్యఫలంబు నాకు ధారవోసెనేనిఁ దత్పుణ్యఫలంబున నే దివికేగ శక్తుఁడనగుదు.

రుక్మాంగ—(అచ్చెరువంది) (మంత్రినిఁజూచి) విశారదా? అట్టివాఁడు మనపురియందెవ్వఁడైనదొరకునా?

విశారదఁడు—సార్వభౌమా! విచారించెద (భటులనుజూచి) భటులారా; ఈదివ్యపురుషుని చే నుడువంబడినట్టి మానవుఁడెవఁడ యినను౦డినఁ బిలిచికొనిరండు. చక్ర౯గానరయుఁడు.

రుక్మాం॥—(విశ్వావసుఁజూచి) మహానుభావా? అట్టిమానవుఁడు దొర కునంతవఱకు మీసేవకుఁడొనరించు సపర్యలనందుచు నాగృహంబున సుఖంబుగనుందురని ప్రార్థించెద.

విశ్వా॥—నృపాలా? నీయిష్టానుసారంబుగానిమ్ము.

రుక్మాం॥—అట్లైనరండు.

నిష్క్రమము.

తృతీయరంగము.

—(0)—

చాకలదుర్గి, దుర్గఁడు, మారమ్మ, భటులు.

దుర్గఁడు—ఏమే ఈపాడుగుడిలో నేల కూడులేక పడితివే? నీకైవెదకి వేసరితి. ఒక మాట యాడినందుకింతకోపమేలనే? నీవిట్లైన సంసారమెటులగును? రమ్ము బసకువెళ్లుదము.

దుర్గి—పో-పో- ఇచ్చటకేలవచ్చితివి? సంసారముచేయను ఆముసలి ముండ నీతల్లియున్నదియే.

దుర్గఁడు—అయ్యో: ఆమూడుకాళ్ళముదసలి యేమిచేయును? నిన్న మనగాడిద రంగఁడు తప్పించుకొనిపోయియుండెను- దానిని వెదకు టకుఁబోయి ముండ్లకంపలోఁబడి కష్టపడినది.

దుర్గి—ఆముండకటులనే కావలెను.

దుర్గఁడు—ఆమెయేమిచేయును నీకుమంచిది చెప్పెను.

దుర్గి—ఆమెకుమంచులు నేవినిన సంసారమిదివఱకే పాడైపోవుచుండెను.

దుర్గఁడు—ఏమేమేటుమాటలాడెదవు? సంసారము పాడుచేయుటకేనా చేతనున్న కాసంతయు నిచ్చి మాకుఁ బెండ్లిచేసినది?

దుర్గి—పెండ్లిచేసినదో-పిడుగు చేసినదో నాకుఁ దెలియదు. ఎటులయిన బిల్లలనుగనుమని నన్ను బాధించుచున్నది. కాలాచేతా మొత్తుచున్నది

దుర్గఁడు—చూడవే మాయమ్మకు సంసారముపై నెంతయాశ- పిల్లలనుగని యిల్లు పెంపమని పలికినది. అందులోఁదప్పేమి?

దుర్గి—ఆమెదేమితప్పులేదు- నిన్నుకట్టుకొన్నది నాదితప్పు.

దుర్గఁడు—ఎవరిదయినను దప్పుగాని రమ్ము- ఇంటికిఁబోదము. రంగయ్య శెట్టిగారింటిలో పెండిలియఁట. బట్టలకుఁదొందర పెట్టుచున్నారు.

దుర్గి—ఎవరయినను తొందరపెట్టనీ- ఆముండబ్రదికి యింటిలోనుండు వఱకు నేఁగాలిడను- వేఱేయిల్లుచూచి కాపురముండు నెడల వచ్చెదను లేకున్న యీదేవుఁడే మగఁడని యిచట నేపడిచచ్చెదను.

దుర్గఁడు—వలదే నామాటవిను- పెండ్లికిఁజేసినయప్పు తెంచినపిమ్మట వేఱేయిల్లు చేసెదను రెండుదినములెటులైన సైఁచికొనియుండుము,

దుర్గి—ఆరెండుదినము లీగుడిలోనేయుండెద.

(మారమ్మప్రవేశము.)

మారమ్మ—(ఎగాదిగఁజూచి) ముసలిముండనుగుడిసెలో దిగఁగుక్కి గుడిలోఁ బెండ్లామతో ముచ్చటలాడవచ్చితివా? పరాయిగి [illegible] దాయెను- ఇంటితల్లి వేఱాయెను- పాపిష్కాలము. ఓసీ చండా[illegible] డా; ఇచటికేలవచ్చితివి? దానిమోముఁజూడక యొకగడియయైన నిలువఁజాలవా? దానికాళ్ళమీదఁబడి తలపై నెక్కించుకొని యారే గింపులు చేసికొమ్ము,

దుర్గి — (కోపమున లేచి) ముసలిముండా; యిట్టిమాటలాడి ఆలుమగండ్లను వేఱ్పాటుచేయనున్నావా? నీవు నాయత్తవుకావు నాపానము పాలిమిత్తివి. కావుననే నీవున్నచోట నేనుండను. నాకువిషమైన నిచ్చి చంపెదవు.

మారమ్మ — (కోపమున) ముండా- విషమిచ్చి కోడలిని జంపుటకు నే నీతల్లి వంటిదానను గాను. బహుదార్మికురాలను.

దుర్గి — నీ దరుమము పిల్లలను కనుమని నాకుఁ జెప్పినపుడే తెలిసెను. మా యమ్మ కులములోఁబుట్టిన పిల్లకైననట్టిబుద్ధిరాదు. మాయింటఁబుట్టిన గాడిదకైనను చెడ్డబుద్ధిరాదు. నీవు చెడ్డ కాన్పులు గనినదానవనికదా నీతోసంబంధము చేయను నాయింటివారను మానపడిరి. నీది నీవు తెలుసుకొని మాటలాడుము. హెచ్చరిక.

మారమ్మ — గాడిదముండా, నానడత నెంచెదవా? నీతల నెంట్రుకలు కత్తిరించెద. హెచ్చరికలంజా (అనుచు దుర్గిని దన్నఁబోవును)

(భటుఁడు ప్రవేశము)

భటుడు — మీ రెవరిచటనింత గత్తెర చేయుచున్నారు?

దుర్గఁడు — (భయపడి) అయ్యా, మేముచాకలివాండ్లము (దుర్గిఁ జూపి) ఇది నాభార్య, (మారమ్మనుజూపి) ఇది నాతల్లి. అత్తకోడండ్రు మొన్న సాయంకాలము తగవులాడిరి. ఇదియిల్లువిడిచి గుడిచేరినది, నిన్నంతయుఁ గటిక యుపవాసము చేసినది. ఇపుడించుక రొట్టెముక్క కొఱికినది. ఇంటికిరమ్మంటే రాదు మరల మాయమ్మతోఁ గొట్లాడుచున్నది

భటులు... (ఒకరిమొగమొకరుచూచి సంతోషమభినయించుచు) మీరందఱు మా రాజువద్దకు రావలెను. రాజుగారు దీనిని విచారింతురు.

దుర్గఁడు — అయ్యా మారాజులారా గద్దలము చేయక యింటికిఁబోదుము. దయచేసి మమ్ము విడువుడు.

మారి—అయ్యలారా: మీబట్టలు నెల యూరకయుదికెదము. మమ్మువిడు వుఁడు. ఈముండనుండి మాకిన్నికష్టములువచ్చెను.

దుగ్గి—అయ్యా, ఈముసలిముండ యింతచేసినది. దానిని గొనిపోయి కొఱతవేయుఁడు.

మారి—వయసుముండా: వయసుముండను నిన్నువదలి ముసలిదానిని నన్నేలపట్టుకొనిపోదురు.

భటులు—మీరందఱు రాజువద్దకురండు. రాజు మీయుదంతము విచారించును (అనుచుఁబట్టుకొనిపోదురు)

నిష్క్రమము.

✻ పంచమరంగము. ✻

రుక్మాంగదుఁడు, విశ్వావసుఁడు, విశారదుఁడు, భటులు,
చాకలివాండ్లు. నారదుఁడు.

ఆస్థానము.

రుక్మాంగదుఁడు—సచివవర్యా: ఈఘనునిచే నుడువంబడినట్టి మానవుఁడొకఁడైనను మనపట్టణంబున దొరకఁడయ్యెఁగాఁబోలు. వెదకంబోయిన మనభటులు వేళయయినను రాకయున్నవారు. అయ్యో: ఈమహామహునకెంత యపచారంమొనర్చినవారమైతిమి.

విశారదుఁడు—మహాప్రభూ: తామొనర్చిన యపచారంబిందెద్దియును లేదు. తెలియక మీసేవకులుచేసిన కర్మఫలంబు మిమ్ముఁజెందదు. అటుచెందినను మీపశ్చాత్తాపము తత్ఫలం బపనయించును.

విశ్వావసుఁడు— నృపాలా నీవుచింతిల్లకు. ఇందేతప్పును లేదు. నీసేవకులు తమకువిధించినపనిని నెరవేర్చినారు.

చం॥ తమకువిధించినట్టిపని ధర్మముసేయుటసేవకాళికిన్.
క్రమమిదియంమఁజేసి, మఱిఁగర్జముగాదదిచేయనంచుఁగా
ర్యమునఁదలంచు భృత్యుఁడు ధరాతలమందున నింద్యుఁడౌఁగదా?
యమరనెయట్టివానికి నిహంబున మేలును మీఁదు ముక్తియున్ ॥

రుక్మాంగదుడు—గంధర్వోత్తమా, కావుననే యిప్పని సేవకునియందు ధర్మముస్థాపించును. భూపతియందు భూరిపాతకముస్థాపించును.

విశ్వావసుఁడు—నృపాలా: చోరులనుబట్టి శిక్షించుట రాజులకుధర్మమేగదా: ఇఁకనీతప్పేందేమున్నది?

(ప్రవేశము, భటులు, చాకలివాండ్లు)

భటుఁడొకఁడు— రుక్మాంగదభూపాలా; దండము. ఈపట్టణమంతయు జలగడిగితిమి. తమ చేను మేవంబడినట్టి వాఁడెవ్వఁడును దొరకఁడాయె. ఎవనినడగినను మూఁడుమారులు భుజించి మఱియొకతూరి భుజించుటకు సిద్ధపడియుండినట్టివారుగాని కటికయుపవాసంబు చేసినవారొకరును లేరు. ఈచాకలి దుర్గి, అత్తతోను మగనితోను మొన్నరాత్రి కొట్లాడి పస్తుగ మనయూరివెలుపటి దేవాలయములో దేవుఁడాయని పడియుండినదఁట, నిన్నంతయు నుపవాసంబున నున్నది నేఁడుదయమున యీదుర్గఁడు కనుఁగొని పాశ్చమునిలు పుటకై రొట్టెముకఁయిచ్చెనఁట. దానినిఁగొఱికినిరుఁద్రావినదఁట.

విశారదుఁడు—దుర్గా: ఇదినిజమేనా?

దుర్గఁడు—దేవరా. నిజము. నాదితప్పు. ఇపుడు నన్నుమన్నించితిరేని ముందునేనెన్నఁడు దానినిఁదన్నను.

మారమ్మ—అయ్యా: పేదలము, ముసలిముండను. నేను తెలిసీ తెలియక యొకమాటయంటిని. ఇప్పటికోడండ్రు యింతటిఅగాత్యకోరులని నాకుఁదెలియదాయెను. అటు తెలసియుండినఁ గోడ లింటికివచ్చిన దినమే విషముతీసుకొని చచ్చుచుంటిని.

దుర్గి—స్వామీ: నేనీయింటిలో కాలుంచినదినమునుండి యీమారమ్మ నాయత్త నాపాలిటిమారమ్మయై నన్నుబాధించుచున్నది. ఎటుల నైన పైనపైన పిల్లలను కనుచుంటున్నది.

విశారదుఁడు—అమ్మా- మీయింటికోట్లాటతీర్పను నిన్నచటికి రప్పింప లేదు. ఈభటులునుడివినరీతి నీవుమొన్నటిరాత్రినుండి యుపవాస ము చేసినది నిజమేనా?

దుర్గి—సామీ. నిజము. నిజము. తప్పాయెను. ముందటుచేయను.

రుక్మా॥—ఏమమ్మా: నీవు నిన్నటిదినంబునఁ జేసిన యుపవాసఫలంబు నిచ్చెదవా? నీవుకోరినంతధనంబిచ్చెద.

దుర్గి—(వెనుకముందుజూచి) స్వామీ: నావద్ద నేఫలమునులేదే? నేనే మి యమ్ముదును?

రుక్మా॥—ఆఫలము నీకగపడనదికాదు.

దుర్గి—సామీ: నాకగపడనిఫలంబు నేనెటులమ్ముదును?

రుక్మా—అమ్మా: నీవిచ్చుటకు సమ్మతించినఁజాలు. చేతినుండి యెత్తియివ్వ నక్కరలేదు.

దుర్గి—సామీ: అటులనైన మనసార నేసమ్మతించినాను.

రుక్మా॥—(విశ్వావసుఁజూచి) మహానుభావా: ఈస్త్రీపుణ్యంబునుఁ గొని నన్నాశీర్వదింపనగును.

విశ్వావసు—(లేచి) మంచిది. (అనుచుదుర్గివద్దకుఁబోవును. దుర్గి భీతిల్లి దూరముపోవును)

దుర్గి—అయ్యా: నేఁజాకలిని. నాసరసకురాకు.

మారమ్మ – దుర్గీ- అటులనకు. అతఁడు దేవుఁడు.

దుర్గి—దేవుఁడుగానీ దయ్యముగానీ మొగవాఁడుకాఁడా? మగఁడుకాని మగవానివద్ద నే నెటునిలుతును! నీకుఁగల యీలవాటు నాకులేదు.

రుక్మా॥— అమ్మా- నీవానరించినపుణ్యంబీ మహానుభావునకిచ్చితినని నీరతనిచేతిలో విడువుము.

(భటులునీటిచెంబునిత్తురు)

దుర్గి—(చెంబందుకొని) “నాపుణ్యమునీకురాని” యని గంధర్వునిచేతిలో నీళ్లుపోయును.

రుక్మా॥—భటులారా- ఈచాకలికోరినంత ధనమిచ్చులాగున భాండాగారాధిపతికిఁదెలుపుము.

మారమ్మ—మనిసిమోయునంతనా? నాగాడిదరంగఁడు మోయునంతనా?

రుక్మా॥—ఎంతయయినను దీసుకొనిపొండి.

దుర్గి—(అత్తనుఁజూచి) ఆదివానామ్మ నీవేలమాటలాడెదవు? అందులో నీకొకకాసైన నేనివ్వను.

మారమ్మ... నేనేమి- నీవేమి- ఇద్దఱునొకటేకదా! ఏమోకోపమువచ్చినపుడొకమాట పెద్దదానననియంటే దానినిమనసులోఁ బెట్టుకొంటారా?

దుర్గి—అవును- నీవుమళ్ళివి- దుడ్డువచ్చునని మంచిమాటలాడెదవు.

(అనుచు నిష్క్రమింతురు)

విశ్వావసుఁడు—నృపాలా- ఈచాకలినిన్నటిదినంబునఁ జేసిన యుపవాసఫలంబు నాయందంకురించి నాభుజములకు ఱెక్కలుఁగట్టినట్టయినది ఇఁక నేఁబోయివచ్చెద.

రుక్మా॥—గంధర్వోత్తమా- వందనంబిడెద (నమస్కరించును)

విశ్వావసుఁడు—

చం॥ సకలకళాకలాపములు చారుతరంబుగ నీవు పొందుచున్
బ్రకటమహోజ్జ్వలుండవయి పార్థివుఁడవై ప్రబలారిసామజ
ప్రకరమృగేంద్రభీకరతఁ బ్రాభవమందుచుఁ బుణ్యలోకపా
లకుఁడవు శ్రీభవోన్నతి నిలాతలమెల్ల జయించి యేలుమా॥

(అనుచునాశీర్వదించి నిష్క్రమించును)

రుక్మాంగదుఁడు—(విశారదనిఁజూచి) విశారదా- ఇదియేమియవ్వ్రతము? సకలదైవోపాసన లాచరించినను మాపురియందుండు చాకలి చేసినంత పుణ్యము నేనొనర్పనైతినిఁగదా.

విశారద—సార్వభౌమా! నిన్న యేకాదశి కదా-ఆదినమున నుపవాసంబు చేసిన నపరిమితపుణ్యంబు గలుగునని నాకుఁ దోఁచెడు.

(నారదుని ప్రవేశము)

(అందఱు డిగ్గున లేచి సాష్టాంగదండప్రణామంబులాచరింతురు)

రుక్మాంగ ఉ॥ నీరజగర్భమౌక్తికమ! నీకు నమస్కృతి, జ్ఞానరత్నణో
దార! భవత్పదంబులకు దండము, మౌనిజనాభివంద్య! జో
హారు, కృపాసుధాంబునిధి! యంజలి, దేవమునీశ్వరా। నమ
స్కారము, నారదా। నయవిశారద। మెప్పిక్కతిఁ గావుమా నను॥

నార॥ మ॥ నృపకంఠీరవ! నీకు సేమమె? భవానీజానిసంసేవ ని
ష్కపటాంతఃకరణంబునన్ సలుపుదే? సంకర్షణారాధనా
నిపుణత్వంబున మించుదే? యవనినిన్ నీతిన్ బ్రపాలింతువే?
రిపుభూమీశధరాధరావళివిదారీ! భద్రమే సర్వమున్?

రుక్మాంగదుఁడు-మునివర్యా- భవదీయాశీర్వాద ఫలంబున మాకేమియుఁ గొఱంత లేదు. క్షేమమునమనినవారము, మహానుభావా- మీకింకరుండా కంసారిసేవానిరతుండై హరిని దురితసంహారిని

నరవిందసహస్రంబుల నర్చించుచుంటఁదమకుఁ దెలిసిన యుదంతము గదా. సారసాకరమునఁదప్పక సారససహస్రం బెల్లకాలంబున నుంట సర్వులెఱింగినవిషయము. అట్టికొలనులోఁ గమలములో కటి రెండు తగ్గుచుండెను. తత్కారణంబుఁ గనిపెట్టఁగావలివారి కాజ్ఞయొసంగితి. విశ్వావసుండను గంధర్వపతి రాత్రిసమయమున వచ్చి శతపత్రమ్ములలో నొకటి తీయుచుండ మత్సేవకులా ఘనుని విమానంబుఁగాల్చి యతనిఁ బట్టి తెచ్చిరి. ఆమహానుభావుని యుదంతంబువిని యతనిఁ బూజించి పంప యత్నించితి. విమానహీనుఁడై తాఁబోవ నలవికాదని నుడివెను. అందులకై నేను చింతించుచుండ నాగంధర్వపతి నిన్నటిదినంబునం దుపవాసంబుననున్న మానవుని పుణ్యంబుఁ దనకునివ్వఁబడెనేని దత్పుణ్యబలంబునఁ దా దివికిఁ బోనగునని పలికెను. అట్టిమానవుఁడు పురియందెవ్వఁడైన నున్నవాఁడాయని వెదకింప నొకచాకలిదొరికెను. ఆచాకలి తనయుపవాసఫలం బాగంధర్వపతికి నివేదింప నతఁడు తత్సహాయంబున దివి కేగెను ఇదియద్భుతావహమైనది. చాకలి పుణ్యంబు నాకు లేదాయెఁగదా యని చింతించెద. మునివర్యా- ఈమహిమయేమియుండును?

నారదులు — సార్వభౌమా: హరివాసరఫలంబిది. ఆహరిదినోపవాసంబు దేవానీకమనోవికాసంబు. భక్తజనశ్రేయసంబు. ఆ- హరివ్రతరహస్యంబు వరాహపురాణభూషణంబై భాసిల్లుచున్నయది.

రుక్మాంగ — నారదా- బ్రహ్మవిద్యావిశారదా- విమలవిజ్ఞానవిద్యాప్రమోదా- నివారితాఖిలభవఖేదా- మీదివ్యపాదంబులఁబట్టి వేఁడికొనియెద. ఈహరివాసరవ్రతంబు మున్నెవరిచే నాచరింపఁబడియెఁ? ఆవ్రతవిధానంబెద్ది?

నారదుఁడు — సార్వభౌమా- ఈవ్రతమహిమంబతివిచిత్రంబు. మున్ను సృష్టి సర్వంబు నకల్పాంత ప్రళయసాగరమగ్నమైన సమగ్ర [illegible]

గ్యేకాదశీదినంబున నుపవసించి యీవ్రతంబు సలిపినకారణంబునఁ
గదా శ్రీహరిచేనుద్ధరింపఁబడెను. పుష్య శుద్ధ మందియేకాదశీవ్ర
తంబనుష్ఠించికదా మున్నింద్రుండు గోల్పోయిన తనవైభవంబు
సముద్రమథనకారణంబున నార్జించెను. నృపాలా- వీరసేనుఁడను
మహారాజు సంవర్తసంయమీశ్వరకుమారుల నేవురఁ జంపిన విప్ర
వధపాతకంబు మాఘ శుద్ధ మునందివ్రతంబు సలిపికదా- తొలఁ
గించికొనెను. సార్వభౌమా- కింపురుషవర్షంబునఁ బారశవ్యక్షమా
పాలకుండు విరోధివర్గంబుచేత రాజ్యంబుఁ గోలుపోయి వసిష్ఠముని
బోధితుఁడై ఫాల్గుణ శుద్ధ మందివ్రతంబాచరించిగదా మత్తారాతి
రాజన్యకంధరముల సంగరసీమలో నఱికి శాంతస్వాంతుఁడై విల
సిల్లెను. చక్రవర్తీ- పూర్వకాలంబున హర్యశ్వమహారాజు పుత్రా
ర్థము నరణ్యమున ఘోరతపంబు సలుప శ్రీహరిసాక్షాత్కరించి చైత్ర
శుద్ధ మందీవ్రతంబు సలుపుమని బోధింప నాహర్యశ్వుండీ మహావ్ర
తంబు సలిపి యుగాశ్వుఁడను చక్రవర్తినిఁ గనియెను పూర్వంబున
నిషధేశుండు, పుత్రాపత్యవాంఛచే ఘోరతపముఁ జేయ యాజ్ఞవ
ల్క్య మహాయోగివచ్చి వైశాఖ శుద్ధ మందిహరివాసర వ్రతమాచ
రింపుమని బోధింప నతఁడీవ్రతంబు సలిపి నిర్దళితఖలుని బలవదరివీరవన
దవానలుని నలునిఁ గనియెనుగదా- మహీపాలా- దశరథభూవిభుఁ
డీవ్రతంబు జ్యేష్ఠ శుద్ధ మందాచరించి సజ్జనహితాధీనుల, దుష్టదానవభి
దా సంధానుల, సూనులఁ గాంచి ప్రమోదమందెను, సార్వభౌమా!
మున్ను వసుదేవుండు వంశవర్ధన సంతానంబు లేమి, పెక్కువ్రత
ములు సలుపుచు నుద్వేగితుండయి యాషాఢ శుద్ధ మందివ్రతంబు
సలిపి తాపసమానసోద్యానవనవర్తిష్ణుని, దానవజీవన ధననిరాకరి
ష్ణుని, రమాకుచమండల సంచరిష్ణుని, కృష్ణునిఁగని నిర్భరాహ్లాదపరవ
శుఁడయ్యెను. అవనిపాలా! శ్రావణ శుద్ధ మందీవ్రతంబాచరించి
నృగుమహీపతి రాజ్యరమావైభవంబునందె. రాజోత్తమా! కాశి

రాజు మున్ను తనరాజ్యంబుం గోల్పోయి గంధమాదనమున సంచరించుచు నగపతినిశ్వాసబోధితుండై భాద్రపద శుద్ధ మందీవ్రతంబు సలిపి పరమప్రమోదమున రాజ్యవిభవంబును ముక్తికన్యకాలలామపరిణయానందంబునుం గాంచెను. భూపాలా! భద్రాశ్వవర్షంబున భద్రాశ్వుండనురాజు తనపూర్వజన్మంబున శూద్రుండై తనయేలిక యాశ్వయుజశుద్ధ మందీవ్రతంబుసలుప దాసినాలోకించినఫలముచే ముక్తివరారోహను వరియించి పునర్జన్మంబున రాజ్యరమావధూటికిపతుండై కార్తిక శుద్ధ మందావ్రతంబుసలిపి నిరపాయసాయుజ్యపదంబందె. సార్వభౌమా! హరివాసరఫలంబిట్టిది. ఈవ్రతము రోగభవభయాపహర్త్రి పవిత్రము. రమాలలనాకళత్ర శోభనచారిత్రము త్రిజగత్పవిత్రము. దివ్యసుఖపాత్రము. ఇట్టివ్రతదీక్షుఁబూని ఫలాహారవృత్తిని దశమిరాత్రియుండి నిరాహారవృత్తిని నేకాదశిదినంబెల్ల నుపోషితుండై పుష్పతోయంబుల నారాయణునకు నర్ఘ్యంబిచ్చి పూజించి హరిభజనాతత్పరుండై ద్వాదశీదినంబున బ్రాహ్మణోత్తములకుఁ బాయసాదిబహువిధభోజనాదులఁ బారణఁ జేయించి తాభుజించి పగలెల్ల హరికథాశ్రవణానందమునుండు మనుజునకు ముక్తి కరతలామలకంబుగనుండును. రుక్మాంగదా! ఈహరివాసరవ్రతంబీవాచరించి శాశ్వతసుఖంబందుము. నేఁబోయివచ్చెద.

రుక్మాంగ॥ ఉ॥ చేసెదవందనంబు సరసీరుహగర్భకుమార! నే, నిరా
యాసముగాను శ్రీహరిపదాంబుజమందను మార్గమయ్యె శ్రీ
వాసునివాసరవ్రతము వాసిగఁజేయఁగనెన్నఁడేని, నే
వేసరఁ దద్వ్రతంబునుభువిన్ బ్రజలెల్లనుసల్పఁజూచెదన్.

నారదుఁడు—సార్వభౌమా! క్షేమముగనుండుము. నేఁబోయివచ్చెద.

(నిష్క్రమము).

రుక్మాంగదుఁడు — (విశారదునిఁజూచి) విశారదా! ఈహరివాసరవ్రత మహిమవింటివికదా! మనదేశమెల్లెడ నీవ్రతంబుసలుప యాజ్ఞబంపుము. ఎవరేనిఁదప్పిరేని వారికిఁగఠినదండనయని చాటింపుము.

విశారదుఁడు — మహాప్రభూ- చిత్తము.

(నిష్క్రమము).

ద్వితీయాంకము.

ప్రథమరంగము

యమదూతలు, చండ, ప్రచండ, ఉద్దండ.

“ వినువీధి ”

చండ — ఓరీ ప్రచండోద్దండులారా! నాకేమియుఁబని తోఁపకయున్నది ఏమిసేయుదును?

ప్రచండ — హాయిగ నిద్రబొమ్ము. మితిమీఱి తిండితినుము.

ఉద్దండ — ప్రచండా! ఏమిమాటలాడెదవు- ఎల్లకాలంబు పనిఁజేయునలవాటుఁగలవారికి నూరకుంట చేటుగదా- పనిచేయువారికి నిదుర పట్టునా?

చండ — నిజము- ఉద్దండా- నిజముపలికితివి? పనిలేక తిండిరుచించునా?

ప్రచండ — నాకుఁబనిలేనిది బాగుగనేయున్నది గాని, నిన్న యావిష్ణుదూత నాచెంపకుఁగొట్టినదెబ్బనొప్పిబలమయినది. నలుగురిలో నాకది యవమానకరముగనున్నది.

ఉద్దండ — అవమానమేల? ఆచెంపపెట్టు నీకొకనికిమాత్రమయియుండిన నదియవమానమని చెప్పనగు. యమకింకరులని పేరుపెట్టుకొనిన

వారికెల్లరకుఁ జెంపపెట్టులగుర్తులు జాతిపై వారికిఁతగనుండ నవ మానమెచటినుండివచ్చును?

చండ—మీకందఱికి దెబ్బలయినది. ఎప్పుడేగాని యమవిష్ణుదూతలు నన్నంటిరా?

ప్రచండ—నిజము- ఆడుదానిం బలెఁబిరికివై నారాయణ నామస్మరణ చేయుచు వారిపాదములమీద సిగ్గువీడిపడితివి. అట్టిపనిమానుండి యగునా?

చండ—ఆపనిమీచేతఁగాదు దెబ్బలుతినుపని నాచేతఁగాదు.

ఉద్దండ— మిత్రులారా. మాపట్టణమంతయుఁ బాడుపడినట్టున్నది. క్రొత్తజీవులు మనపురికి రాకపోయినను బోనిమ్ము మనముదెచ్చియుంచిన పాతవారుసైతము యమకింకరులను పడఁదన్ని విష్ణులోకంబునకువెళ్ళెవారు. మనచిత్రగుప్తులవారు పోయినవారెవరని విచారించుచున్నారుగాని క్రొత్తజీవుల పుస్తకమేయెత్తరు. మనదొర గారు సభకుసైతమురారు.

చండోదు—నిజము- నిజము ద్వారములయింట విడినట్టుగానుండు పాపి జీవులనేకులు జ్వలనజ్వాలలలోనుండి ధూమమార్గంబునఁ దప్పించి కొనిపోయిరి. దేవాలయాధికారులు, భార్యనువదలినవారు, అనృతముపలుకువారు, ఋణముదీర్పనివారు, గోవిప్రహంతలు, పరదారనిందకులు, రాజద్రోహులు, భాతృద్రోహులు, లంచములు దినువారు, న్యాయముదీర్పనివారు, నరకశతంబులఁబడి బాధపడుచుండిరి కదా. వారందఱెటులనో తప్పించుకొని వెళ్ళిపోయినారు.

ప్రచండ—ఇటులగుటకుఁ గారణమేమో తెలియదు.

ఉద్దండ— ఆకారణంబుతెలిసికొని రావలెననికదా మనరాజునేఁడు బ్రహ్మవద్దకు సత్యలోకంబునకు వెళ్లుచున్నాడు.

చండు—ఏమీ- మనరాజు సత్యలోకంబునకు వెళ్లుచున్నవాఁడా? అటు లయిన మనముంబోయి యాలోకంబుఁజూచివత్తము.

ప్రచండ—మనరాజు మముఁబోలువారిని సత్యలోకమునకుఁబిలిచికొని పోవునా? చాలు చాలు. మనయిండ్లకుంబోయి బాగుగఁదిని హాయిగఁ బండుకొందము రండు.

(నిష్క్రమణము).

ద్వితీయాంకము.



ద్వితీయరంగము- సత్యలోకము.

బ్రహ్మ, నారదుఁడు, యముఁడు మోహిని.

బ్రహ్మ— (నారదునిఁజూచి)- నారదా: అనేకకోటివత్సరంబులుగ మానవకోటిని సృష్టించుచున్నాను- ఆదిమసృష్టికిఁ బ్రకృతిపురుష తత్వంబులెటు మూలకారణంబులయ్యెనో యారీతి మానవసృష్టికి స్త్రీపురుషరూపంబులు కారణంబయ్యెను. అందు సౌందర్యపరిమితికి పురుషప్రపంచంబునఁ బంచాయుధుండుతగునని సంతసించితి. అటులనే స్త్రీసౌందర్యపరిమితి యింతయనిలక్ష్యముగనుంటకు రంభాద్యప్సరసలను రతిని సృజించితినిఁగాని సృష్టినైపుణియం దంతటి హెచ్చుపొగడికకు వారు తగినవారు కారు. స్త్రీసౌందర్యపరిణామంబింత యంతకంటెహెచ్చులేదని స్థాపించుటకై యొకరూపవతిని సృజింప యత్నించితిని. ఈవిషయంబున నీయభిప్రాయంబేమి?

నారదుఁడు—జనకా: ప్రళయకాలంబున సర్వప్రపంచతత్వంబులు తన యుదరమునందిడుకొని నారాయణాభిధానంబున వెలుఁగు నిత్యస్వ

రూపుని నాభికమలమున నిచ్ఛామాత్రమునఁబొడమి, సృష్టినిర్మాణమునకు రుద్రునిఁగని విజ్ఞానభద్రుఁడవైన నీవిరీతి నన్నుఁబ్రశ్నించుట యత్యద్భుతంబుగనున్నయది నీకుఁ దెలియని విషయంబు నాకుఁ దెలియునా? అయిననుమిమ్ముఁబోలు ప్రాజ్ఞులడిగినపుడు నేనూరకుంటతగను అట్టిస్త్రీరత్నంబును సృజించుటచే ప్రపంచంబునకుఁ జేటు వచ్చుఁగాని మేలురాదు. మున్ను సుందోపసుందులను దానవులు సోదరులయి, పిదప, మానినికిఁగాను వైరులయి ప్రాణంబులు త్యజించిరి. స్త్రీలయందు పురుషుల నాకర్షించు మోహపాశంబున్నది. అందములోకైకసుందరిని, లలితలావణ్య లక్షణయుతనుఁజూచినఁ బురుషులనేకులు తల్లభ్యమునకై ప్రాణంబులైనఁద్యజింతురు. కావున నంతటిసౌందర్యస్త్రీ సృష్టి తగదని నాకుఁదోఁచెడు

బ్రహ్మ—నారదా! నీపలికిన పలుకులర్థంబులు అయినను ధర్మరూపంబనియు నధర్మరూపంబనియు ధర్మాధర్మోభయరూపంబనియును మూడురూపములు మానవులయందు సృష్ట్యాదిని నేఁగల్పించినాడను. కేవలధర్మస్వరూపులను స్త్రీమాయ జయింపదు. వారుకైవల్య పదివినందిసుఖింతురు. ధర్మాధర్మస్వరూపులను స్త్రీమాయయొకవేళ జయించినను దుదకది క్షీణించును. అట్టివారికి స్వర్గాదిలోక సుఖంబు గలుగు. కేవలాధర్మ స్వరూపులను మాత్రము స్త్రీమాయ, పూర్ణముగజయించి వారిని కేవలపాపకర్మంబులకుఁ దించును, అట్టివారు నరకకూపములంబడి పొర్లుదురు. నైసర్గికసృష్టియందే యీగుణావగుణంబు లేర్పడినవి గాన నిపుడవి హెచ్చుతగ్గులగుటకుఁ గారణంబులు లేవు. మానవుఁడు విజ్ఞానంబుచే సుకర్మలొనరించుటకును, సుకర్మములొనరించి విజ్ఞానంబు నెచ్చుకొనుటకును వానికి బుద్ధిసాహాయ్యకారిగానుండును. ఆబుద్ధిని నుపయుక్తంబుఁ జేసికొనెనేనిఁ జెడఁడు.

(యమునిప్రవేశము).

యముఁడు। కం॥ అభివందనములు సలిపెద

త్రిభువనసంస్తుత్య, భారతీపతి, సచ్చి
ద్విభవాస్పద, విబుధాళీ
శుభకర, మీచరణములకు, శుద్ధచరిత్రా॥

దేవా: నిజభక్తలోకార్తిహరణంబులు, త్రిభువనభరణంబులు, భయఘోరాబ్ధితరణంబులు, జగదుపకరణంబులు, యోగీంద్రమానసాభరణంబులు- రక్తకమలారుణంబులు నగు మీచరణంబులకు నమస్కరించెద. (నమస్కరించి) (నారదునింజూచి) జ్ఞానవిశారదా, మునిలోకమానసామోదములు, నిరస్తభక్తఖేదములు, జితకలుషవిషాదంబులు, భవపాశచ్ఛేదములునగు త్వావకపాదములకు వందనంబొనర్చెద. (అనుచునతులొనరించును).

బ్రహ్మ॥ ఉ॥ భద్రమెనీకు దండధర, భద్రమెనీదగు రాజ్యలక్ష్మియుణ్,
భద్రమె నీయమాత్యులును, భద్రమె నీభటవర్గమెల్ల, ని
ర్నిద్రతదండనీతి యవినీతుల నుక్కులపాలుసేయుదే ?
క్షుద్రులు దైత్యులేను నిను సొంపఱజేయరుగా రణావనిణ్ ?

యముఁడు— సరసిరుహగర్భా! త్వాకకాశీర్వాదఫలంబున మాక్షేమంబునకే కొఱంతయును లేదు.

బ్రహ్మ— కృతాంతా: అటులైన నీవుదు రాజ్యంబువదలి యిచటికిరాఁ గతంబేమి?

యముఁడు— భారతీవల్లభా: రాజ్యంబునందుండి నేఁజేయఁదగినపనియేమియు లేదు. పనిలేక యూఱకకూర్చునియుండఁజాలక భవద్దర్శనంబునకై వచ్చితి.

బ్రహ్మ— ఏమీ! సమవర్తీ! ఎడతెగక రేలుంబవల్లుచేసినను పనిసమయుచుండలేదే? ఇపుడుపనిలేమికిఁగారణంబేమి?

యముఁడు— దేవా: కారణంబునాకును దెలియదు. మర్త్యలోకంబునుండి యొక జీవియైనను నాపురిఁజేరఁడు- పాతవారునైత యొకఁడును నిలువక విష్ణులోకంబునకువెళ్ళిరి. కావుననే నాకును జిత్రగుప్తులకును నాభటవర్గమునకు నేమియుఁబనిలేదు.

బ్రహ్మ—ఏమీ- ఏమీ- ఎట్లెట్లు: మర్త్యలోకంబుననుండి యొకపాపి జీవియైన నీపోలికిరాఁడాయెనా? (నారదునింజూచి) కుమారా ఇవ్వార్త యద్భుతావహముగదా? దీనికిఁగారణ మేముండును?

నారదు—జనకా: తమచేఁజలుకంబడిన యధర్మస్వరూపంబులును ధర్మాధర్మోభయస్వరూపంబులును ధర్మస్వరూపములుగా మాఱినవి.

బ్రహ్మ—అటుమాఱుటకుఁ గారణం బేమి?

నారదు—జనకా:

ఉ॥ భంగవిహీనసాత్త్వికులభంగుని మానినునోంబుజాత సా
రంగుని, పక్షిరాజకతురంగుని, ముక్తిరమానుసంగునిన్,
మంగళమూర్తినిన్, హరిని, మానసపీఠమునందునిల్పి రు
క్మాంగదుఁడన్ విభుండు వనమాలివ్రతంబును సల్పుచుండెడున్॥

తండ్రీ! హరివాసర వ్రతంబునకు భంగమురానియ్యక రుక్మాంగద చక్రవర్తియును తజ్జనులును సలుపుచుండు కారణంబున వారు తమ యధర్మస్వరూపంబులు జ్వాలాజ్వాలలంబడిన యింధనములమాడ్కి దహించి విజ్ఞానస్వరూపంబుఁబూని వైకుంఠ వాసులగుచున్నవారు-భూలోకంబున జనులాచరించు పుణ్యకర్మఫలంబున వారితండ్రితాతలు సైతమీదండధరునిన్ దండించి విష్ణులోకంబుఁ జేరుచురు.

బ్రహ్మ—నారదా: ఇట్టులైన భూజనులెల్లరు విష్ణుసాయుజ్యపదవినందుదురు. నాకు పునస్సృష్టియను కష్టతమంబగు పనిపడును. కావున నాస్రపౌత్త్రముని వ్రతంబునకు భంగంబుగల్పింప యత్నించెద (దండధరునింజూచి) దండధరా! నీలోకంబుజేరి సుఖంబుననుండుము. (నారదునింజూచి) నారదా- నీవును త్రిజగంబులు సంచరించి యచ్చటచ్చటజరుగు వినోదంబులు చూచిరమ్ము.

(నారద యములు నిష్క్రమింతురు).

మదీప్సితంబుఁ గొనసాగింపనేఁడు సమయంబు తటస్థించె. చక్కఁగ నాలోచించి త్రిలోకైక సుందరిని నొక మానినిని సృజించి తన్మూలంబున రుక్మాంగదుని వ్రతభంగంబుఁ గల్పించెద. నారులు గదా పురుష హృదయాంతర్గత ధైర్యధరాధర పవిధారలు. కాన నిపుడే యట్టి సుందరిని సృజించెద. (అనుచునించుక యున్మీలిత నేత్రుఁడై నిలిచి).

ఉ॥ సోగ మెఱుంగు తేజమున సోయగమందిన పూవుఁదీగయో
నాగ వెలుంగుచుణ్ బురుష నాగకులాంతకమై చెలంగుచుణ్
వా గమృతంబుఁ జిల్కుచును, వారిజపత్ర విశాలలోచనా!
వేగ మెరావె మోహిని, నవీనవిలాసవయో వినోదనీ॥

(మోహిని ప్రవేశము).

మోహిని—(బ్రహ్మదేవునకు నమస్కరించి)

ఉ॥ అంబురుహాసనా! సుమహిమాంబునిధాన, శ్రితాళిపాలనా,
యంబురుహాక్షసూన, చతురానన, దీనజనావనా, సృజిం
పం బనియేమి నన్నిటు ప్రపంచమునణ్? గృపఁ బల్కి కావుమా,
శంబరమొప్ప నల్పెదను సాహసమెల్లను వెచ్చఁ బెట్టుచుణ్॥

యతిజనసేవ్యమానా- పరమాత్మా! నన్ను సృజింపఁ బనియేమి? పని వినియెద తెలుపుము,

బ్రహ్మ— మోహినీ- సౌందర్యలావణ్యవాహినీ- ప్రస్యగ్రశతపత్ర గేహినీ- నీనుండి యొక మహత్కార్యంబు కాఁదగియున్నది. విదిశాపురంబు నేలు రుక్మాంగద చక్రవర్తి యతిధృతి నవలంబించి హరివాసరవ్రతంబు సలుపుచున్నవాఁడు. అతనిఁ గూడి తద్రాష్ట్రజనులు నైతమా వ్రతంబాచరించి విష్ణులోకంబునకుఁ బోవుచున్నారు. ఇట్టులగుటచే యమలోకంబు పాడుపడినది. మర్త్యాళి విష్ణులోకంబుఁ

జేరు కారణంబున వారికిఁ బునర్జన్మంబు లేకపోవును. దానిచేఁగాలాంతరమున భూలోకంబుసైతము పాడుపడి మరల నేసృష్టికిఁ బ్రారంభించు కాలంబువచ్చును. కావున నీవెటులయిన నాథరావరుని ధైర్యకవచంబుచించి హరివాసరవ్రతదీక్ష మఱచులాగొనరింపుము.

సీ॥ కలికి! నీ విడి కొప్పుకప్పు చీకటిఁగప్పి, యా నృపాలుని జ్ఞానమడఁగఁ ద్రొక్కు-
బాల! నీ నిడువాలు మీలుఁబోలెడుచూపు టంపరనృపుధైర్య మఱియఁజీల్చు
నాళీకవదన! మృణాళనాళకరాగ్ర పాశంబులనువానిఁ బట్టికట్టు
చక్రవాకస్తనీ! చక్రవర్తులకటిచక్రదాసుగనేలు చక్రవర్తిఁ

గీ॥ జిగురువాతెఱ మునిముసినగవు తేఱ
వ్రతము వొలఁగాఁగ నీమతి యతిశయింప
సరసిజానన! ముంపుమా సార్వభౌము
సరససౌందర్యలావణ్య సాగరమున॥

కామినీ- మత్తగజగామినీ- ఈపని యల్పమనియెన్నకు. వైళమ్మె భూలోకమ్మునకుఁజని యెటులనయిన నానృపాలునిఁ గని మటుమాయలచే వానిని నీమోహఁపు వలలోఁగొని నన్ను ముదబ్ధిలోఁ దేల్పుము.

మోహిని.— తండ్రీ! నీపనిఁగాని యొకమనుజుని నావశునిగఁజేసికొనుట నాకొకపెద్దపనియనసి నేఁదలఁపను. అయిన నిప్పని కలుషమూలంబని నేఁజింతించెద.

బ్రహ్మ.— మోహినీ ఇప్పని దైవసమ్మతమ్ము గావున నీకేపాపంబునురాదు. నమ్ముము.

మోహిని— జనకా. అటులయిన నేఁబోయివచ్చెద.

బ్రహ్మ— పూఁతురా. నీకుఁదోడ్పాటుగఁ జెలులను గొందఱిని నీవెంటఁ బిలిచికొనిపొమ్ము.

మోహిని—తండ్రీ- మంచిది పోయివచ్చెద వందనంబులొనర్చెద.
బ్రహ్మ—బిడ్డా- నీకు శుభమగుగాత.

(మోహిని నిష్క్రమము).

ఈమోహిని నేఁదలఁచినంతపనిఁ జేయును. అయినను దానికిసాహాయ్యముగ మారుని, మలయమారుతుని, శీతకరునిఁ బంపవలెను. పంపెద.

(నిష్క్రమము)

ద్వితీయాఙ్కము.

తృతీయరంగము.

శ్రీహరికథ

శ్లోకం॥ శుక్లాంబరధరంవిష్ణుం- శశివర్ణం చతుర్భుజం.
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వ విఘ్నోపశాంతయే॥
అగజాననపద్మార్కం గజాననమహర్నిశం॥
అనేకదంతంభక్తానా మేకదంతముపాస్మహే॥

వ॥ జలరూపాయ, చరాచరాత్మకజగత్సంస్థాయ, లక్ష్మీమహీలలనేశాయ, కరాళకాళియఫణాలాస్యాయ, దేవోత్తమాయ, లయోత్పత్తివివర్జితాయ, సుజనాయత్తాంతరంగాయ, కేవలకారుణ్య కటాక్ష వీక్షణపరీవాహాయ, తుభ్యంనమః॥,

(వరాహపురాణములోనిది)

జ్ఞానానందస్వరూపుఁడును ననంతకల్యాణగుణపరిపూర్ణుఁడును నగు నారాయణుండు భుజగేంద్రుశయ్యపైఁ బవళించి తనపూర్వావతార చరితలందలంచుచు యోగనిద్రానుభవకేళినుండ నతనినాభిరంధ్రాంత రంబునుండి యొకకమలంబుద్భవించె. ఆపద్మమున జగత్సృష్టికారణుం డగు బ్రహ్మజనించె. అతనికర్ణరంధ్రములనుండి దశదిశలు కన్యాకారంబులుదాల్చిపుట్టిరి. దశదిశాకన్యకలు దశమీదినంబుననుద్భవించిరి కావున నాదశమీదినంబు పుణ్యదినంబై ప్రసిద్ధికెక్కెను. ఆకమలోద్భవుఁడు యోగనిద్రాపరతనున్న నారాయణునిఁజూచి యీరీతివేఁడికొనెనఁట.

క॥ వారిధిశయాన. లెమ్మా
నీరజదళనయన నీవు నిద్దురజెందన్
దారియుఁదోఁపదు సృష్టికి
నారాయణ నాదు వందనమ్ములుగొనుమా॥

ఈరీతి భారతీపతినుతింప దుర్వారకలుషజిష్ణుండైన విష్ణువు మేల్కొని యజునిఁగాంచివత్సా! నను మేల్కొనఁజేసిన కారణంబేమనియడుగ విధాత పలికినవిధం బెట్టిదియనిన,

ఉ॥ పాహి మునోనికాయ, నిరపాయ శుభోదయ, విష్ణుపద్ధరా,
పాహి మునీంద్రగేయ, యహిరాంచితశయ్య, యజేయకాయ, యో
శ్రీహరి! సర్వలోకములు చెల్వువహించెను నీదుబోధయుక్
గేహముగాఁగ, బాహ్యమిది కేవలశూన్యతఁ దోఁచునిత్తరిన్॥

శ్రీమన్నారాయణా! నీవుజాగరూకతఁదాల్చి యనేకావతారంబులనీ లోకంబునుద్ధరింపుమని బ్రహ్మ వేఁడఁదనయయునివినయాలాపంబులకు మెచ్చి యఖిలలోకైకవర్ధిష్ణుఁడు విష్ణువై జనించెను. ఆమహావిష్ణువు జన్మదినంబు ద్వాదశికావున యా దినంబు పుణ్యైకదినంబై ప్రసిద్ధికెక్కెను అజుఁడునిజవాక్యనైపుణిచే శ్రీమన్నారాయణునినుతించుచుండ నతనిశ

రాంతర్గత ప్రాణవాయువు నిర్గమించి బాహ్యప్రపంచంబెల్ల భీకరాకారత వ్యాపింప విఘాతగాంచి యోప్రభంజనా! నీవు విత్తాధికారివై సకల శుభములకాలవాలమై వాయువ్యాధికారిగ నుండుమని వరమిచ్చెను. ఆదినం బేకాదశికావున నది సకలశుభావహదినమయ్యెను. ఈత్రి దినంబులు నారాయణావతారోదయ శుభదినంబులుగావున నాదినంబులందు సకలవిషయములను మఱచి శ్రీమన్నారాయణారాధనాపరులై యుండవలెను. అట్టియారాధనకుఁ జిత్తశుద్ధి యావశ్యకంబు. చిత్తశుద్ధికి శారీరశుద్ధి ముఖ్యకారణంబుకావున మానవుఁడు స్నానాహారవిహారాదుల జాగరూకతఁగలిగి శారీరశుద్ధినార్జింపవలెను. తచ్ఛుద్ధికి నుపవాసంబు ముఖ్యసాధనంబు. ఏలయన మనము దినదినముఁగొనెడి యాహారంబు విధ్యుక్తపరిమితికిఁ మించియుండుకారణంబున జఠరాగ్నిచేఁ బచనంబుఁగాక స్వల్పమాత్ర మనారోగ్యపదార్థంబు దిన దినంబు నిలిచియుండును. ఆ యశుద్ధపదార్థం బుపవాసమ్మునఁగాల్పకున్న యనారోగ్యము హెచ్చయి జ్వరాదిబాధలకు దేహముగుఱియగును. కావున ప్రాజ్ఞులా హరివాసరములం దుపవసించినచో నైహికపారమార్థిక సుఖంబులు మానవులకుఁగలుగుననిచెంచిరి. ఇట్టి హరివాసరవ్రతంబు సలిపిననరుల నేకులు చిరకాలంబు ప్రాపంచకసుఖంబులనుభవించి మోక్షంబునందిరనుటకుఁ బౌరాణికదృష్టాంతంబు లనేకంబులున్నవి, అందునొక కథ యీరాత్రికాలక్షేపంబునకై యేర్పఱిచితిని.

పాట.

(గేయము) యశోవిశాలుఁడు- విశాలపురపతి। విశేషధార్మికుఁడు।
ప్రశస్తగుణగణ పరీతహృదయుఁడు ప్రాజ్ఞుఁడుధరలోన॥౧॥
బృహదశ్వుండని పేరుపొందిన సహనాధీశుండు।
అహరహమ్మాహరి సేవమఱవని విహితాచారుండు॥౨॥

కాంతామతియను కాంతఁగూడుచు సంతసంబుగాంచి।
కంతుజనకుని సేవనుండె ని। రంతరంబునందు॥3॥
భాసురమునిజన పాలకుఁడగు దూ। ర్వాసుండొకదినము।
వాసిగధరణీపాలునిసరసకు వచ్చెనురభసముగ॥4॥

ఈరీతి బృహదశ్వుఁడు తనకాంతయగు కాంతామతి సహితుఁడై కంతు జనకునికొలుపున స్వాంతమిడి నిరంతరము సంతసించుచుండెను. ఒకా నొకదినమున దూర్వాసుండను భూలోకసంచారంబు సేయుచు సమస్త రాజులనుఁ బరీక్షింపయత్నించినవాఁడై సర్వసర్వంసహాధీశుల సరస కుంజని వారిసపర్యలనందియు వారియందు వెధవాధికులనునుగర్వం బుఁగాంచెను. ఎట్టివారికిని నీగర్వంబు సహజముగనుండుననుట కొ కయుపకథయున్నది.

సీ॥ సతులలో సౌందర్యవతిని నేననిసత్య। భామగర్వించెను భావమునను
అక్షీణ పటుబలాఢ్యత్వుఁడ నేనని। పక్షిరాజహమించె భావమునను
విష్ణుభక్తిని గానవిద్యను హెచ్చని। గర్వించెఁజెలరేగి కలహమౌని
స్వరశాస్త్రమందున సరిలేదుతనకని తుంబురుడంహమదించె సంబరమున॥

గీ॥ వారివారాయతాక్షుఁడు వారిగర్వ
భంగమొనరింప మదినెన్ని భవ్యమనుచు
నంతనారదతుంబురు లధికకలహ
మూనివచ్చిరి హరిసన్నిధానమునకు॥

ఆకాలంబున సత్యభామ తానతిసౌందర్యవతియనియును గావుననే తన పతి సదాకాలంబు తన్నెడఁబాయకుండుననియును తానే సేపట్ప్రతయని యును మనమునభావించి మారజనకునితో ముచ్చటలాడుచుండెను. గరు త్మంతుఁడెదుటనిలచి ముజ్జగంబుల బొజ్జలోమోయువెన్నునిఁదా నెన్ను

పై నిడుకొని యీరేడులోకంబులు సలీలగా సంచరించు తనసామర్థ్యం బునకు సంతసించుచుండెను. అట్టితఱి నారదతుంబురులువచ్చి శ్రీహరికి నమస్కరించి మహానుభావా! దేవదేవా! గానవిద్యలో మాయిరువురికిని కలహంబు తటస్థించినది. గానలోలుఁడవగు నినుఁదప్ప మఱియెవరును మా పాండిత్యతారతమ్యంబుఁ దెలుపఁజాలరు. కావున మముఁబరీక్షించి యెవరు హెచ్చుపాండిత్యముగలవారని నిర్ధరింపుమా యనివేఁడఁ బర మాత్ముఁడిదియ వీరండఱి గర్వాపహరణమునకు సమయమని మదినెన్ని నారదతుంబురులఁజూచి తాపసోత్తములారా! మీవివాదంబుఁ దీర్పనే శక్తుఁడనుగాను. గంధమాదనపర్వతంబు నందాంజనేయు లున్నవారు. వారుగాని మఱియెవరు మీమీగానవిద్యానిపుణతఁగనఁజాలరని సెలు విచ్చెను. నారదతుంబురులదివిని దేవా! మమ్మీరీతి హేళనసేయనేల? కేవలవానరుఁడెటు మావిద్యగ్రహింపఁగలఁడని బదులిడ శ్రీహరి పలికిన విధంబెట్టియన, తాపసోత్తములారా! మీరటుసందియింపకుఁడు. వానరుఁ డైనను గానవిద్యా నిపుణుఁడనిపలుక నారదతుంబురులువిని దేవా! అతఁడిచటికి వచ్చువిధఁబెట్టియనిన జగన్నాటకసూత్రధారియగు శ్రీహరి గరుత్మంతునిఁజూచి సుపర్ణా: నీవువైళమ్మునఁజని యాంజనేయునిఁ బిలిచికొనిరమ్మని యానతిచ్చెను. గరుత్మంతుఁడదివిని మహాప్రభూ: ఇపుడేపట్టి తెచ్చెద.

కం॥ వచ్చెదనిపుడే కపివరుఁ
దెచ్చెద నిమిషంబులోనఁ దేఁకువహెచ్చన్
సచ్చరితా! పనివినియెద
నచ్చుగనని గరుఁడుఁడరిగె నటపిస్థలికిన్॥

అటుపక్షిరాజు గంధమాదనంబుచేరి యచటఁదనసాలమే కోటగఁగట్టి కొని బాహ్యేంద్రియములఁ బాఱఁదోలి యంతరేంద్రియముల నిర్బం ధించి

గీ॥ రామ రఘురామ శ్రీరామ రామ రామ
జానకీరామ జయరామ సద్గుణాభి
రామ రాఘువ దశరథరామ యనెడు
పరమపురుషునిఁ బొడఁగనెఁబక్షిరాజు॥

అటు గాంచి, యమ్మహానుభావుని మహిమాతిశయంబుఁ గనఁగలేక కేవల కపిమాత్రుఁడని తలంచి, ఓరీ వానరా! ఓరీ తరుచరా! లెమ్ము. శ్రీహరి నిన్నుఁబిలుచుచున్నవాఁడు. వేగమ్మెరమ్మని గర్వించి పలికెనుగాని, యా దివ్యపురుషుఁడు రామనామస్మరణానందలీనుఁడై వేఱొకప్రపంచంబు గనక, వినక, మౌనముపడిన చెట్టుఁబలెనుండెను. అపుడా సుపర్ణేశుండు ఓరా! యీకపిగర్వము! పిలిచిననుఁజూడక నోరెత్తియఁజదినను గనక శ్రీహరియానతి సరకుసేయక యున్నవాఁడు. వీనికిఁదగిన శాస్తి చేయక తప్పదని మదినెంచి వజ్రధారనుంబోలు గోళ్ళతోను, ముక్కుతోను, నా రామభక్తుని వాలంబుగీఱి పొడచుచునుండ నమ్మహాత్ముఁడట్టైవాలంబెత్తి యొకదెబ్బఁదీయఁ బక్షిరాజు గొట్టుకొనిపోయి శ్రీహరి చరణంబులపైఁ బడి మహానుభావా! నాప్రాణంబులుదక్కెను. నాగర్వభంగమాయెను. ఆమహాత్ముండు కేవలవానరుఁడుగాడు. మీరే యవతారమెత్తి యాకపి రూపంబుఁ దాల్చితిరని నేనమ్మెద. కాదేని వాలము నించుక విదలించిన తోడన నాప్రాణంబిటు తల్లడిల్లినేఁబడనేల యనిపలుక శ్రీహరి గరుత్మంతుని యీయడించి సుపర్ణా! నీవాకపివరుని నేమని పిలిచితివి యని యడుగ మీయానతి రమ్మని పిలిచితినని గరుడుఁడు మారుపలికెనఁట. అపుడు నారాయణుండు వైనతేయా! ఈతూరి మరలఁబోయి శ్రీరాములు నిన్నుఁబిలిచిరానిరమ్మనిరని పలికినచో నిను మన్నించి యాంజనేయుండు వచ్చును త్వరలో బిలుచుకొనిరమ్మని పంప ఖగేశ్వరుఁడు డోలాయమాన చిత్తుఁడై భయగ్రస్తమానసవృత్తి నవలంబించి యెట్టకేలకు ధైర్యంబవలంబించి యంజనానందనుఁజేరి మహాత్మా! శ్రీరాములవారు మిమ్ముఁబిలిచి

రమ్మనిరి వత్తురాయని వినయాలాపములు వచింప హనుమంతమూర్తి శ్రీరామశబ్దము వీనులఁబడఁగనె లేచి గరుత్మంతునిఁగని క్షమింపు మిపుడే వచ్చెదనని గరుత్మంతుని వెన్నంటిరా నారంభించెనఁట. ఇచట శ్రీకృష్ణుండు తనసతియగు సత్యభామనుంగని నాముద్దులమోహనాంగీ! సత్యభామా: శ్రీరాములదర్శనంబునకై యాంజనేయులువచ్చును. ఆ మహానుభావుండు వచ్చునంతలో నేను శ్రీరామావతారంబెత్తెద, నీవు వైళమ్మె సీతవుగమ్ము, అటుచేయనిచో నాంజనేయుండు కోపమున మము నేమిచేయునో తెలియదు. కావున త్వరలో జానకవిగమ్మనిపలుక సత్యభామకు నేమియుఁదోఁపక నాథా!

కం॥ మున్నెన్నఁడేని సీతను
కన్నారఁగఁజూచి యెఱుఁగఁ, గాననిచానన్
జేన్నారసెటుల మదిఁగని
పన్నుదువేషంబు సాధ్యపడ దిదినాథా॥

నాథా! యీపని నా కసాధ్యంబనెను. అపుడు శ్రీహరి యచ్చెరువుపడిన వానింబలెనటించి భామా! నీవు మహాపతివ్రతవు! ఎట్టిరూపంబైనఁదాల్పనేర్తువనితలంచితి, అయిన నేమాయె. రుక్మిణిని విచారించెదనని రుక్మిణింబిలిచి సతీ! నీవు సీతవుగమ్ము నేను రాముఁడనయ్యెదననినంతనె పతివ్రతాశిరోమణియైన రుక్మిణి వెంటనె తనజడవిప్పి వారకొప్పుఁబెట్టి పయ్యెదఁ జక్కఁగఁదిద్దికొని సీతయైనిలిచెను. సత్యభామ దానినిఁగని ముఖమువంచికొని నిలిచెను, అనంతరంబు వైనతేయుండాంజనేయసహితుఁడై రా హనుమంతుఁడు శ్రీరాములనుఁజూచి యానందబాష్పపూరితలోచనుండై

ఉ॥ ధన్యుఁడనైతి నేనిపుడు దాశరథీ; కరుణారసాంబుధీ!
ధన్యుఁడనైతి నేను శ్రుతిమార్గ విచారవిహారతత్పరా!

యన్యముఁగోర. నీశుభపదాంబుజ సంస్మరణంబు దప్పఁగా
దైన్యముమీఱ వేఁడుదును దాసుఁడ రాఘవరామ! మ్రొక్కెదన్

ఈరీతినత్యార్తియై భక్తిరసాంబుధి నోలలాడుచు వేఁడు నిజభక్తుని పవమానసుతునిఁగని శ్రీహరి సంతసించి వత్సా! బహుకాలంబునకు నినుఁ గంటిని. ననుమఱవకయున్నవాఁడవని సంతసించితి. నాభక్తులలో నగ్రేసరుఁడవునీవు. బాలకా! నిన్నిపుడురప్పించిన కారణంబేమనిన నీతాపసోత్తములు నారదతుంబురులు గానవిద్యాప్రవీణులై పరస్పరజయాకాంక్షులై యిచటికివచ్చినారు. వారిగానవిద్యను బరీక్షింప నీవే తగుదువని నినుఁబిలిపించితిని, కావున వీరికిఁ గానవిద్యాప్రవీణత కలదో లేదో పరీక్షింపుమనిన వానరమూర్తి సంతసించి నారదతుంబురులచేత నుండు తాళములు తాఁగొని యీరీతినొకపాటను బాడెనఁట.

పాట. (చివరను వ్రాయఁబడినది)

ఆరీతిగా నాలాపంబుసేయుచుండ నందున్న యొకరాయి కరిగి నీరైయుండ నానీటిలో నారదతుంబురుల తాళములు పడవైచి నిలిచెను. ఆనీరు మరల ఘనీభవించి తాళములు లోఁజిక్కినదిచూచి అంజనానందనుండు యోనారదతుంబురులారా! మీమీగానప్రవీణతఁజూపి మీమీ తాళములు తీసుకొనుఁడని పలుక నారదతుంబురులెంత పాడినను పాషాణంబు నీరుగాదయ్యెను. అపుడంజనానందనుండు మీయుభయులకు గానప్రవీణత లేదని వారిగర్వభంగంబుఁగావించి సీతారాములకునమస్కరించి వారి యాశీర్వాదంబులుగొని వారియాజ్ఞనంది తనదారి తానుపోయెను. ఎంతటి మతిమంతులకైన నించుక గర్వముండకమానదు. కావున దూర్వాసుండెచటనైన గర్వరహితచక్రవర్తి కలఁడాయని యరయుచు నెందునుఁగానక తుదకు బృహదశ్వమహీపాలుని సరసకురా బృహదశ్వుండు సతీసమేతుఁడైవచ్చి నమ్మునికినర్ఘ్యపాద్యంబులిచ్చి నమస్కరించి పీఠమునఁ గూర్చుండఁబెట్టి

ఉ॥ భూతదయానుశీలనత; భూరితపోధన, దీనబాంధవా;
నాతరమే మిముం బొగడ? నాజననంబు పవిత్రమయ్యె; మీ
పూతపదామరాగ పరిభూషిత మద్గృహమయ్యెఁ గావునన్
నీతివిశారదా! వరమునీ! యభివందన మాచరించెదన్॥

ఈరీతిఁ బొగడు సతీపతులనుఁ జూచి సంతసించి వారయంతరంగంబు నిష్కపట సుగుణస్థానంబని తలఁచి యిట్టి నిగర్వశిరోమణులగు దంపతులు త్రిలోకంబున నుండరాయని యచ్చెరువందుచు ఱిచ్చవడి నిలువ, భద్రాశ్వుండదిగని మహానుభావా: హర్షమునకుఁ గారణంబేమని యడుగ దుర్వాసుండు కరుణించి మహీపాలా! ఈ నీకులసతి పూర్వజన్మమున శూద్రాన్వయమున జనించి యొకవైశ్యునింటి దాసియై యుండెను. దానికి విటుఁడవై నీవు తిరుగుచుంటివి. ఆవైశ్యశిఖామణి యాశ్వయుజ శుద్ధద్వాదశీదినంబునఁ బద్మనాభవ్రతంబు సలుపుచు విష్ణుదేవాలయంబున దీపమాలికలుంచి మీయిరువురినిఁ గావలిపెట్టెను. మీరతి ప్రయత్నంబున నాదీపమాలికలఁ గాంచిన పుణ్యంబున మీకీజన్మంబున నింతటి భోగంబు సిద్ధించె. హరిభక్తినేమఱక యుండువారు మీరు కావున గర్వమను వస్తువు మిమ్ము సమీపింపవెఱచుచున్నది. యిదియంతయు నేకాదశీ వ్రతఫలంబని హర్షించితి నని వాక్రుచ్చి ముని యథేచ్ఛం బోయెను. ఈమహిని మాధవవ్రతము మానక సేయువానికి మహైశ్వర్యంబులు గలుగును. కావున మానవులారా- మీరీవ్రతము మానక సేయుఁడు.

మంగళము.

పాట (చివరనువ్రాయఁబడినది).



తృతీయాఙ్కము.

ప్రథమరంగము.

వీధి.

విదిశాపురము, యువజనులు, రాగేశ్వరుఁడు, భోగేశ్వరుఁడు
జోగీశ్వరుఁడు.

రాగేశ్వరుఁడు — హా- హా- ఎంతమనోహరమౌ గానము! నేనిన్నివర్షంబులు ప్రపంచంబునందుండు గాయకులవద్ద కష్టపడి నేర్చిన విద్యయంతయు నామానినీమణి మహనీయగాననైపుణిలో గోట్యంశమైన రాదని నేనెన్నెద.

సీ॥ కలకంఠకుల కుహూకాకలనాద మలయించు కంఠనినాద వైఖరియు ఘనత
ముదిత, రత్నవిపంచి మోగించి పాడెనా పంచమస్వరజాతి పాట ఘనత
కాలమానంబులఁ దాళరీతులఁ గూర్చి పల్లవజాతుల నల్లు ఘనత
ఆరోహణావరోహణముల తుదిమూర్ఛనలసొంపు హెచ్చించి సోలయు ఘనత

గీ॥ స్వరములను చేర్చి శ్రుతులలో బెరయఁ జేర్చి
సురుచిరాలాపరాగ సంశుద్ధిఁ గాంచి
గానమొనరించుచున్న యాచాన, దివ్య
మానినీమణి యని యెంతు మానసమున॥

ఈగానంబు గానప్రియుఁడైన నారాజువినిన నాచాననువదలి యొకయడుగైనఁ జనఁజాలఁడు, నేఁబోయి, యీతరుణివార్త తెలిపెద. (నిష్క్రమము)

భోగేశ్వరుఁడు. ప్రవేశము.

భోగేశ్వర — ఔరా- ఆనారి యెంతటిరూపరి. ఆది కిన్నరకన్యయో విద్యాధరనారియో, యురగతరుణియో, సిద్ధసతియో, సాధ్యమద

వతియో, గంధర్వకామినియో, సురతరుణియో, గాని మానవ భామినికాదని నాకుఁదోఁచెడు. ఆమరుని యాముఁయేనుగుగున్న తిన్నని నడలు, ఆనవలామిన్న మిన్నుగలతొడలు, ఆ ప్రాభోన్న మిన్ననగు కౌను, ఆయన్నుమిన్న పొన్నునగు మేను, ఆసలుకులు, ఆబెళుకులు, ఆతళుకులు, చూచువారికి మరునిములుకులై సోకును గదా: హా! హా! ఎంతటిది యీ యంగసౌందర్యము!

సీ॥ నిరుపమానవిలాస, నీహారకరహాస, యసదృశచాంపేయ కుసుమనాస,
బింబఫలాధర, పీనపయోధర, కంబుకంధర, కాలకంధచికుర,
రాజితరాజమరాళయానచితయాన, రాజీవలోచన, రాజవదన,
అంచితకాంచన చంచలాసమదేహ, నవకోమల మృణాళనాళబాహ,

గీ॥ స్వర్ణశుభవర్ణరుచిర శ్రీవర్ణకర్ణ,
ఫుల్లకమలారుణాభ విస్ఫురణ చరణ
విపులసికతాతల నితంబబింబవిభవ,
అఖిలలోకైక మోహిని యావనాంగి॥

ఆజగన్మోహిని- రాజభోగ్యవస్తువుగాని తదితరముగాదు. ఇవ్వార్త నారాజునకుఁ దెలిపెద. (నిష్క్రమించును).

యోగీశ్వరుఁడు—అయ్యో; పుత్రమిత్ర కళత్రక్షేత్రాదుల సంయోగము స్వప్నయోగంబనియెంచి, వైరాగ్యంబుఁగాంచి, యాలిని, సంపదాలినిఁ, ద్యజించి భవభయరోగ విపజ్జలార్ణవ వినిర్మగ్న మర్త్యాళికి నావయగు పరమేశ్వరునిఁ బూజించి, ముక్తినార్జించి, ధన్యుఁడనగుదునని యెంచితి. అరణ్యంబుననివసించితి. భీమేశ్వరునిఁ బూజింతి. అయ్యో! సమాధిఁజేరినను శనివదలదనునటుల యటవినిస్సైతము కుటిలాలక యెవతెయోవచ్చి చేరినది. నామానసంబెల్ల సమాధియోగంబునఁజేర్చి యప్రమత్తయోగంబున నుంటకు నెంత యత్నించినను నావధూటిచేష్టలు వహ్నివద్దనుండు వెన్నముంబోలె

ననుఁ గరఁగించుచున్నయవి. ఆహా. ఈలోకంబునఁ జపలావలోకనల మోహపాశంబులుగదా యెంతటి పుణ్యపురుషుల నైనను బంధించి పుణ్యలోకంబునకు వెలిచేయును?

సీ॥ నిరవద్యులై యుండు నీతికోవిదులను నిరయంబునను ద్రోయనేర్చుఁ దరుణి
నిరతసత్కర్ములఁ బరిపూతులగువారిఁ దొరసి దుష్పథములఁ జెఱచుఁ జెలువ
నియతాత్ములైనట్టి నిగమాంతవేదుల ధీరత్వమగలింపఁ జాలియు నాతి
నిత్యచిన్నిర్మ్మాణ నియతాంతరంగుల మాయలోఁ బొరలింపఁజేయుఁ జెలియ॥

గీ॥ బ్రహ్మభావంబుఁ బడిసిన ప్రాజ్ఞజనుల
భోగరాగాళిఁ ద్రోయును ఘురిని మగువ
కానఁ గాంతాళి విడనాడి కాననముల
మౌనవృత్తిని మనుచుండు మానవాళి॥

ఇటు మునివృత్తి నవలంబించి కానలోఁ గాలకంఠుని భజించుటకు నంతరాయంబుగ నొకకాంత యీకాంతారమువచ్చి చేరినది. భూకాంతునకీ యుదంతంబుఁ దెలిపి యీమానినీభూతంబును గాననంబునుండి తొలఁగించెద.

నిష్క్రమము.

తృతీయాఙ్కము

ద్వితీయరంగము.

రాజగృహము.

రుక్మాంగదుఁడు. సంధ్యావళి.

సంధ్యావళి—నాథా. ఈప్రాతఃకాలంబునఁ దమరు ప్రయాణమై వింధ్యాటవికిఁ బోవుదురని వింటిని. కారణంబేమి?

రుక్మాంగదుఁడు—ప్రియా! నాప్రయాణంబు నీకెవరు దెలిపిరి?

సంధ్యావళి—ఇటులనే కర్ణాకర్ణిగ వింటిని.

రుక్మాంగదుఁడు—సఖీ! ప్రయాణోదంతంబుఁ దెలిపినవారు తత్కారణంబుఁ దెలుపరైరా? నీవు వినవైతివియా?

సంధ్యావళి—నాథా: నేనితరులచే నెంతవినియుండినను మీనోట వినను కుతూహలపడుచున్నదానను.

రుక్మాంగదుఁడు—సారసాక్షీ! రాజులపుడపుడు తమరాజ్యమెల్ల సంచరించి చిత్రవిచిత్రంబులు గనుట ధర్మముగాదా?

సంధ్యావళి—నాథా! చిత్రవిచిత్రంబులు రాజులుండు పట్టణంబులలోనుండును. అరణ్యంబులలో నేమియుండును!

రుక్మాంగదుఁడు—సారసాననా! వింధ్యారణ్య పరిసరప్రాంత్యంబుల ఋషికులావతంసులనేకులు తపంబాచరించుచుందురు. వారి భద్రం బరయుట రాజులకు భద్రంబుంకాన నదియొక పనిగనెంచి ప్రయాణమైతిని.

సంధ్యావళి—నాథా: అదిముఖ్యోద్దేశంబుగనుండదు, నిజము మఱుగుపఱచిన నమ్మువారెవరు!

గీ॥ నిజము మఱుఁగుపఱచి నీవెన్ని పలికిన
నమ్ముదాననే మనమ్మునందు?
నీటిలోన నూనె తేటతెల్లముఁగాఁగఁ
దేలునటుల నిజము తేలుచుండు॥

నాథా! నిజము పలుకుము. సందేహవచనంబులు వలదు.

రుక్మాంగదుఁడు—నాళీకాననా: అదియేమి ప్రాపంచికచిత్రమోగాని యెంతటివయసుచెల్లిన పురుషులనుగాని జారులని వారిపత్నులు

సందియించుచుందురు. ఎట్టిసతీమణికిఁగాని యీరీతిఁ బురుషుల బుద్ధిభావంబు సందియించుట సహజముగనున్నది. కావునఁ బురుషులును దత్సందేహనివారకముగ మాటలాడుచుందురు. నాప్రయాణంబునకు నిజమగుకారణంబుఁ దెలిపెద.

చ॥ అతివరో! వింధ్యవాటిఁ దనరారు గిరీశుని దేవళమ్మునన్
రతిసతియో, భుజంగకులకామయొ, నాఁజెలువొందునారి, సం
తతము సతీపతిస్మరణతత్పరయై, యతిచిత్రగానసం
గతి భువనైకమోహినిగఁ గ్రాలుచునున్నది, చూడఁబోయెదన్॥

ప్రాణసతీ- ఆచాన యనూనగాన నైపుణ్యం బిజ్జగాన నెందునుఁగానన ని మనయాస్థానగాయకశిఖామణి రంగేశ్వరుఁడు సైతము పలికెను. ఆసతీమణి దేశకోశంబులు కులనామంబు లెవరికిని దెలియవఁట. దివ్యస్త్రీయని జనులాడెదరు.

సుధ్యావళి— మనోహరా! ఆపాట్రతి పొగడికనామనంబుఁ బొగలించుచున్నది.

చం॥ ఘనమగు మీయభీష్టమునుగంటిని; వింటిని వార్తలన్నియున్,
వనితను నేను మర్పలుకవచ్చునె మోహమునునిల్చి, మీమనం
బునకు విరుద్ధరీతి? నటు బోలదటంచని మానమూన, నా
మనమునకున్ విరుద్ధమను, మాన్యచరిత్ర! మదిన్ దలంకెదన్॥

నాథా- ఆదివ్యస్త్రీ చరిత్రవిని విస్మయాధీనమానసనై భీతిల్లుచున్నాను.

రుక్మాంగ— చం॥ సువతిరో యీగుణంబులు వసుంధరసుందరులందు సాజమే
గద; పటుధీరచిత్తులను గాంతలచేష్ట కలంపఁజేయ్వనే?
వనలుమభీతి ప్రాణసతి; వారిజనేత్ర యనూనగానసం
పదవినివచ్చెదన్ వెన్వెఁ పసువుగా నెలువిమ్ము ప్రాణమా॥

సారసాక్షీ:నీకెట్టిసందియంబునువలదు. రాతికి గిలిగింత కలుగనేర్చు నే? ధీరస్వాంతుని నారి కలంపనేర్చునే? ఎలయీసందియంబుగ్రావెళ్లం బెవచ్చెద. సెలువిమ్ము.

సంధ్యావళి — నాథా! చనువిచ్చి మచ్చికతో మాటలాడుచున్నవారు కావున నేను బదులిడ సాహసించెద. నేను స్త్రీని. అయినను స్త్రీజాతి దుర్గుణంబులు గణింపకతప్పదు. సృష్టికి ప్రథమంబుననే మాయ ప్రకృతియను నామంబునఁ బ్రఖ్యాతికెక్కెను. ఆప్రకృతియే స్త్రీరూపము. మాయాప్రకృతికి లోఁబడని పురుషుఁడు పుడమిని లేడు. ఎంతటిధీరస్వాంతుఁడైనను నారిసిమించినవాఁడు కాఁడు మారుని జయించినవాఁడు కాఁడు. విశ్వామిత్రుఁడు ధీరస్వాంతుఁడు కాఁడా? పరాశరుఁడు బ్రహ్మవేత్త కాఁడా? వారివీరినినననేల సర్వప్రపంచ కారణభూతుడగు పంచాననుఁడు దురితేభపంచాననుఁడు పంచశరుని వంచనలకు లోఁబడఁడా?

సీ॥ పున్నాగచిత్తాగ్రములను ఛేదింపఁగ గండ్రగొడ్డలిగాదె, కలికిపలుకు?
ఆగమతత్త్వవిద్యాచంద్రికనుగప్పు కాలమేఘము గాదె కాంతకొప్పు?
ప్రాగ్జన్మకృత పుణ్యపశ్యతో హారముల్రై పరిణమింపుచుగాదె లగ్నికనులు?
నిశ్చలహృదయాంబునిధినిఁగపల్చెడు మాయతాళ్లుగాదె మగువతెగువ?

గీ॥ భవ్యతాపసజన ధైర్యపర్వతముఁ
పాలి పవిధార లతివలభావహావ
విభ్రమవిలాస వీక్షణవిభవగతులు,
కానఁబయసమ్ము వచలుమా కాంత! యిపుడు॥

ప్రాణకాంతా: ఆస్త్రీ దివ్యవనిత యనుటయేచాలును నాధైర్యమ్ము నగలించుటకు. ఆస్త్రీ గానవిద్యానైపుణియే చాలును మిమ్ములోఁగొనుటకు. దివ్యస్త్రీభూలోకంబున నవతరించుటకు మహంత్కార

ణం బుండక తప్పదు. ఆకారణ మగోచరంబు కావున నట్టిదేవతా రహస్యములఁ దెలియసమకట్టుట సాహసము.

రుక్మాంగ—నాతీ! పురుషులు దృఢమానసులు. వారిసంకల్ప విరుద్ధముగ స్త్రీలుపలుకుచుంట ధర్మంబుగాదు.

సంధ్యావళి—నాథా! క్షేమముగఁ బోయిరండు. నాపైదయయుండ నిండు.

రుక్మాంగద—నాతీ! నాపలుకులకు మనసు నొచ్చెనా యేమి? నిన్ను నో నాడ నేనాడిన మాటకాదు. నీవుపతివ్రతాశిరోమణివి. సర్వధర్మంబులు గరతలామలకంబుగఁ గఱచినదానవు! ప్రాణప్రియా! మనబాలుఁడు ధర్మాంగదుఁడు నీకై కాచియుండును పొమ్ము. నేను నాలస్యంబుచేయక త్వరలో మరలివచ్చెద.

నిష్క్రమము.



తృతీయాఙ్కము.

తృతీయరంగము.

వింధ్యాటవి - భీమేశ్వర దేవాలయము.

మోహిని - రుక్మాంగదుఁడు,

మోహిని.—ఆహా! నేను నా తండ్రియగు నంబుజగర్భుని యానతిరీతి నీవింధ్యాటవిఁ జేరితి. ఇష్టకామేశ్వరుని భజించుచున్నదానను. అయినను నాయభీప్సితంబీడేరదాయె. ఆరుక్మాంగద సార్వభౌముఁడు రాఁడాయెను. యువతి యౌవనలావణ్య సంపూర్ణవాహిని నీఁదునపుడు పురుషసంయోగంబను తెప్పలేనిచో క్షేమముగ దరిఁజేరఁగలదా? ఈలోచనయుగళపర్వముగ నారాజసుపర్వేశుని నేనెపుడు గన్నులారఁగని, మనసారఁ గౌఁగలించి సుఖింతునోగదా? ఆసార్వభౌమునిఁ జేరని నాశరీర మతిభారము.

ఉ॥ తమ్ములు పుండరీకములు, దండలు మాలలు, శీతవాతపో
తమ్ములురుప్రభంజన విధమ్ములు, శాతశిలీముఖమ్ములా
తుమ్మెదచాలు, చందురుఁడు దోసపుగామరియౌ, తాళనక్కటా?
నెమ్ములుపోశిఖుల్, భువిని నేతలసంగతిలేనినాతికిన్.

అయ్యో! ప్రపంచంబున సతీపతులుగదా సార్థకనామధేయులు. వాగర్థంబులరీతిఁ, జంద్రచంద్రికలంబలె, శరీరప్రాణంబులభంగి, రసభావసామ్యంబున, బుష్పామోదంబురీతి, నభేదానుకూలానుగతులైయున్నఁగదా దాంపత్యసుఖమ్ముగలుగును. ఆమాఱట మారుఁడు నాకెపుడు దొరకునో? నన్నెపుడువరించునో? నన్నెపుడు భార్యగా భావించునో తెలియకున్నది. నేనిచట నూరకయుండిన నన్నాసార్వభౌముం

జేటు మూఁచును? ఈ యిష్టకామేశ్వరు నీదినంబున మనసారఁ బూజించి నుతించి విదిశాపురిప్రాత్యంబు జేరెద.

(కామేశ్వరలింగము సరసంజని. నమస్కరించి.)

శా॥ కంకేకాల, కృతాంతగర్వమథనా, గర్వారినిర్వాపకా,
కుంభీభూత సమస్తదైత్యవిభవా, కోటీరజైవాతృకా,
కంతీహస్తసఖా, హిమాద్రిజసుఖా! గంధేభచర్మాంశుకా,
కంతాహార భుజంగపాలక, హరా, కాత్యాయనీనాయకా.

ఈశానా! రజితాచలస్థానా! గజచర్మవసనా! శ్రితార్తివిఖండనా! నిశాటవిపాటనా! పార్వతీహృదయేశా! భవవినాశా! ఈశా, నీపాదారవిందంబులకు వందనంబు లర్పించెద. నాయభీష్టంబు నెరవేర్పనినుఁ దప్ప నాకు వేఱుశరణంబు లేదు. ప్రణతవత్సలా! ఆ భూపాలునిఁ జూపి ననురక్షింపుము. సురసంయమిపాలా! ఈయిల నేనుండువరకు ననుఁ బాలింపుము.

రా గ మా లి క.

సీ. కేదారవాస! నాకేదారి, జ్యాదారుఁ డీదారి రాఁ డాయె నేమికతము?
మోహనాంతక! ముగ్ధ మోహనాంగునిఁ జూపి మోహినీహృద్వ్యధి మునుముఁ గూర్పు
కల్యాణనీరధి! కల్యాణములను సాకల్యంబు గానిచ్చి కరుణఁగనుము,
ఆరభీతిప్రతీకార్య, శుభంకర, యారాజు రాకను దారిఁ జూపు.

గీ. తోడి నీవయి భూపభుఁ దోడి తెమ్ము,
కన్నెనను బ్రోవరాఁడు నీకన్న నేఁడు?
సహనఁగానను నిస్తులసహనగహన,
భైరవస్తుత్య, భైరవీప్రాణనాథ,
సురటీరసరూప సుమనసశ్శుభనివేశ.

(నతులొనరించి వీణవాయించుచుండును.)

(రుక్మాంగదుని ప్రవేశము.)

రుక్మాంగదుఁడు:-(దూరముననిలిచి గానంబువిని మోహినిని వీక్షించి.)

మ. అల శక్తిత్రయపర్ణభావగరిమం బాశించి, ప్రాగ్జన్మపూ
జల ప్రాబల్యముచే సఖీమణి శిరోజాతంబు నైల్యంబయెన్,
ఫలియించెన్ మృదులాధరంబరుణమై, బాగొప్పె లోకేక్షణం
బులు ధావళ్యధళంధళారుచుల సొంపున్ బెంపుఁజూపట్టుచున్.

(విస్మయంబు నభినయించి) ఆహా! ఈ కళావతి యా కళానిధి షోడశకళలనుమించిన నవీననిర్మల నిశ్చంచలకళయో? ఈతరుణి యాపంచశరుని శరపంచకమునుమించి ప్రాంచితరుచుల భాసించు నూతనశరమో? మరుఁడు కరసానబట్టి మెఱుపుహెచ్చించిన వరపుత్రికయో? శృంగారవిలాసలావణ్యరససారమున నచ్చొత్తించిన బంగరుప్రతిమయో? పసిఁడినీటితేటలఁ బలుమాఱుఁబులుగడిగిన మోహనాస్త్రమో? తెలియకున్నది. (ఇంచుకయాలోచించి.)

ఈకళాపికలాపకుంతలను సృజించిన యజుని నైపుణ్యకలాపం బెంతని నేనెంతు, ఈనాగయాన, నాగాంగనయో, సురభామినియో, విద్యాధరవరవర్ణినియో, రతీసతియో, సతియో, సరస్వతియో, యరుంధతియో, సందేహముగనున్నది.

గీ. తుంటవింటిచేగ, తుహినాంశునుసోగ
మెఱుఁగుదీగ మహిమ మెఱయునాఁగ
వెలయు నాగయాన, విలసిత చాంద్రమ
సాననంబుఁజూడ నద్భుతంబు.

ఈ మానినీమణి శరీరావయవసౌందర్యపరిమితి యంతయింతయనివర్ణింపనాతరమా? ఈ త్రిజగన్మోహిని సౌందర్యవదనంబు కమలాలయకళాసదనంబు. ఈ మదనమోహనమంత్రాధిదేవత క్రేఁగంటిచూపు

తుంటవిల్తునితీపాపతూపు. ఈ మానితమదనమత్తతురంగ కను బొమలు వనజసాయకుని ధనుర్విభవములు ఈ మోచాఫల మధురాధర కెమ్మోవి చారుసుధారసస్రావి. ఈకందర్పవిజయైకఖడ్గలతకంఠము, మధురవోత్కంఠమగు కలకంఠకంఠము. ఈ శృంగారరసాధిదేవత కేశజాలంబు, పురుషమృగబంధనైక నీలపాశజాలంబు.

సీ. అల మయూరమరాళ కలభరాజములకు యానవైఖరిఁ జూపుఁజానడుపు,
శాతకుంభాంబుజ చారుకోరకచక్ర జాతిని నిరసించుఁ జన్నుఁదోయి,
మీనకేతన శరమీనసౌదామినీ చరితముమీఱు లోచనము సౌరు,
షట్పదశైవాల శక్రనీలోపల శ్రీలను మించెడు చికురరుచులు,

గీ. చంద్రశకలపత్రముల నోముఁచాన మోము,
పక్వబింబతిరస్కారపటువి పెదవి,
కనకతిలసుమసమమగుఁగలికినాస
యింతిసౌందర్య మెంత నుతింతుమదిని.

ఈ సంపూర్ణపూర్ణిమాచంద్రవదనను, ఈ యాకర్ణాంతవిశాలలోచనను, ఈ డిండీర మందహాసను, ఈతరంగావళీ విలాసను, ఈ ముక్తాఫలాభిరామను మనసిజరాజరాజ్యరమను,రమణీలలామను భామను నేవదలియొకయడుగైన నిడఁజాల. కావున నే నిచట నేనిలచి యాచాన గానరసాంబునిధిలో నావీనుల నోలలాడించెద, (అనుచు మఱుఁగున నిలుచును) .

(నాటకురంజి - ఏకతాళము.)

పాట. శరణుఁగావుమా - శరణుపార్వతీశ ।
నిరతము - నినుమది మఱవను - కనుమ । పల్లవి॥
తాతయాజ్ఞసెలప - భూతలంబుజేరి ।
భూతలాధినేత - నీతిలానఁగాన ౧॥
రాజరాజవిహిత - రాజజూట హారి ।
రాజసేవ్యమానా - రాజుఁజూపి బ్రోవు ౨॥

రుక్మాంగ:—ఈ పద్మజాత్యామోదావహ, ఈమంజులాస్య మనోజ్ఞ, యా శశికళాధరునిఁగూర్చి కిన్నరకామినీ మధురగానాలాపము ను మించెడు కలకంఠకుహూకార కలరవంబున గానాలాపము చేయు నైపుణి విశ్వమోహనకరంబుగనున్నది.

చ. సురుచిర వృత్తభావపరిశోభిత మీరమణీకుచద్వయం
బరుదగు శోభకాంతిరుచిరాంచిత మీ రదనాంశుకంబు, బం
ధుర శుభవర్ణ భాగ్యపద ధూర్వహముల్ చెలి పాదపద్మముల్
వరరుచిసారలాలితము వాగ్విభవంబు సుధానుసేవ్యమై.

అదియేమిరో యావనితనుఁ జూచినతఱినుండి నాకనుఁగవ కనిమిషత్వంబు సిద్ధించెను. నాశరీరమెల్లఁ బులకాంకురమిషంబున ముద్భిజంబు లంకురించెను. తత్ప్రేషణకై శ్రమబిందువ్యాజంబున నానందజలంబు స్రవించెను. నాపాలిభాగ్యదేవత, నాపూర్వజన్మసుకృతఫలపాకము, నానోములపంట సరసకుఁబోయి యామదమత్తమరాళగామినిఁ గూడి, యాపికోదంచితస్వరనుఁ బల్కరించి, యా సారసవచన, సరసవచన రచనామృత సాగరవీచులలోఁదేలెద (అనుచువెళ్ళి మోహినిసరసఁజేరును). మానినీ! ఈవిజనప్రదేశమున నొంటరిగనుండు నీవెవతవు?

మోహిని;—అయ్యా! నీ వెవఁడవు? వనాంతరంబుల నింతు లేకాంతంబున సంచరించుతఱి వారిఁజేరి పల్కరించుట సముచితమా?

రుక్మాంగ;—నారీమణీ! జలధివలయితధారిణీవలయంబు నేలు రుక్మాంగద భూపాలుఁడగు నేను మేదినీజనావనానుభావుఁడనై మదవదభిమాతిభయద సత్వంబున సంచరించుచు నీ యిష్టకామేశుని భజింప నిచ్చటికివచ్చి మార్గంబున నోయుదురాజబింబాననా! నినుఁజూచితి; ఓ శతపత్రనేత్రా! నీకులగోత్రంబులు నేఁదెలియ నిచ్ఛయించితి, అర్హమగునేని నీవచనరచన సుధారసమ్ము నావీనులు గ్రోలనిమ్ము.

మోహిని:—సార్వభౌమా! భూపాలురు దైవసములుగావున వారికిఁ దెలుపని యుదంతం బేమియుండును? భువనావనా! నేను బ్రహ్మమాన సపుత్రిని, మోహినియను నామంబున నన్నుఁ బిలిచెదరు; కన్యను, స్వేచ్ఛావిహారపరనై యీ వింధ్యాటవిఁ జేరితి. భూపాలా! నేఁబోయి వచ్చెద.

రుక్మాంగ:—లతాంగీ! ఈ లతాకుంజపుంజముల విభవముఁ గంటివియా? ఈ లలితపరిమళమిళిత లతావితానంబుల సిరిఁ గన్నులారఁ గాంచితివియా? తరుణీమణీ! ఈవక్కానుజూచితివియా నిరంతరోత్తుంగాద్రిపతిత నిర్ఝరశీకరాభిపోషిత తరుషండంబుల శృంగారమహిమంబు? తదంతర విహారమాణ సమదసారంగ సంచయంబు? మంజువాణీ! ఈమంజుల మంజరీగుంజ దళిపుంజరంజితనికుంజాంతర రమమాణ చమరీమృగనికర ఖేలావినోదంబు మానసామోదమ్ముగనున్నది చూడుము.

మోహిని:—మానవనాథా! ఆవినోదమ్ములు భోగపరులకు మానసామోదములు. ననుఁబోలెడి యేకాంగులకు చిత్తఖేదమ్ములు. కావున నేనవి చూడ నేమిప్రయోజనము? సార్వభౌమా! నేఁబోవలెను. పోయెద

రుక్మాంగదు:—రుచిరాస్యసరోరుహా; నీవీరీతిమాటలాడి నిష్కరుణచే నను వీడిపోయినచో నిచట నాగతి యేమి?

మోహిని;—సార్వభౌమా! నీభటసన్నిధిఁ జేరి నీదారిని నీవు సురక్షితముగఁబొమ్ము. అంతరాయ మేమియు లేదుకదా?

రుక్మాంగ:—కుసుమకోమలాంగీ! కుసుమాంబకుఁ డంతరాయముగ నిలిచినాడు.

సీ. చలిగాలి సోఁకున జలిగొను నీ నీలాలకములు నాహృదయమునుం గలఁపఁజూచి
క్రొక్కారు క్రొమ్మెఱుంగులఁ గ్రోలఁగాఁజూచు కలికి నీకన్గవ కలఁపఁజూచి,,
ధరణీధరుల గొప్పతన మింత సాముందరను నీకుచోన్నతి నదురఁజూచి,
కుంభరాచక్ర విభవంబు సాదరుకనిరూఢు కటిచక్రము దురఁజూచి,

గీ. మత్తకోకిల కామినీమధురనినద
సామ్యమగు గానరసపూరసారసమున,
మునిఁగి తేలుచు దరిదాపుఁగనక నిలిచె
మానసం బేమిసేయుదు మందయాన!

మోహినీ! విషమాంబక నూతనగేహినీ! నవలావణ్యవాహినీ! నీ ధవనైక మోహనాకృతిఁగని, యీజగానర్ఘగానని నీగానమువిని నిన్ను వదలి పోఁజూచు నిర్భాగ్యుఁడెవఁడైన నీభువినిఁ గలఁడా? కలికీ! నీకలికిపలుకులు సుధారసధారలు చిలుకుచుండ వానిని నెల్లకాలంబుఁ గ్రోలుచుండక, ములుకులైనాటు పరుల పలుకులు విను వెకలు లీయిల లోనుందురా? మేచకకచా! కౌతుకసూచక వాచకామృత వీచికల ననుఁ దేలింపుముగాని దురంతదుర్భర వియోగ దుఃఖాంబుధిలో ముంపకుము.

మోహిని:—సార్వభౌమా: ఇవియేటిమాటలు? మార్గములోఁగనిన మానినీమణులయెడ నిట్టి మాటలాడుట యిమ్మహిలో రాజ్యమదాంధులమార్గము కాఁబోలు. చాలుఁజాలు, దారివదలుము. నేఁబోయెద.

రుక్మాంగ;-అంబుజలోచనా; నిన్ను నేవదలుట, యీ యంభోనిధి మేఖలా కలిత భూతలమెల్ల శరీరముతో వదలుటకాదే? చంచలచంచలాభదేహా! పంచశరశరప్రపంచంబు నానిలువెల్ల వ్యాపించి దహించుచుండ, నను నీవీరీతి వంచించుట నన్నీ ప్రపంచంబునుండి వెలిజేయుటకదా? శక్రనీలోపల వినీలచికురా! నీ గురుతర దుర్ఘకురుతిమిరంబులో నేఁజిక్కి ముందు దారిఁగానరాక చీకాకు పడుచున్నాఁడను. చంద్రికాసమహాసా! నీ చిఱునవ్వను వెన్నెలను బ్రసరింపఁజేసి నాబ్రదుకు తెఱువుఁజూపుము. పరమాణువిభవమధ్యా! పరోపకారమునకై ధరించిన శరీరముగదా శరీరము? కలవాణీ! ఈ యుక్తిజాలముల

యలివులు చిలువల కాటురీతి నన్నుఁగలంచెడు నీచంపకామోద పరిపూరిత శరీరంబున నన్నుఁ గప్పి నాబాధ మాన్పుము. కోకిలాలాపా! ఈ కోకిలల ప్రలాపము, ఈ శుకముల సల్లాపము, ఈకలాపులవిపులాధత్య నటనాకలాపము, నాసంతాపమును హెచ్చింపుచున్నయవి. నన్నుఁ జేపట్టి మదనరాజ్యంబునకుఁ బట్టంబుఁగట్టుము.

మోహిని:—ఓరా! ఎంతటి దిట్టతనమిది? కట్టా!

ఉ. దిట్టతనంబుమీఱఁగను దియ్యనిమాటల నేర్పుఁజూపుచున్
గట్టిడి శంబరారి పటుగాథలుపల్కుచుఁ జంచలాత్ములన్,
గుట్టుఁగదల్చి రట్టులోనఁగూర్చుచు వంచనలెంచి, వారినిన్
జెట్టుకు గుట్టకున్ వదలు చిట్టకపున్ జెడుగుల్ నృపాలకుల్.

సార్వభౌమా! ఇట్టిమాటలచే నాగుట్టుఁగూల్పనమకట్టితివి కాఁబోలు? కపటశీలు రనేకులుభువిఁగలరు, వారిమాయా వాగురులకున్ లోఁబడ వలదని నాతండ్రిహితముపదేశించెను, ఆయర్థమునేడు సార్థకమయ్యె. కామినీకాముకులు కామ్యకాంక్షులగుదురు గాని ధర్మోచితాలోచనాపరులగుదురా? కాముకులకును లోలుపులకును గల్లలే నిజములనుటతప్పగునా? మగవారికృత్యములు సందుసుడిమాయలను లోకోక్తి లేదా? అందున రాజ్యమదాంధుల మాటలు బూటకముల మాటలుగదా; వలదు. ఇట్టిమాటలాడకు.

రుక్మాంగ:—కుటిలాలకా! ఇటుకటూక్తులు బలుకనగునా?

సీ. చర్చింప, ధర్మశాస్త్రప్రచారముగల యతనీకు లనృతంబులాడఁగలరె?,
పరికింప, ధారణీపాలు రవాక్యముల్ ప్రోచువారనుటలుపొంకులగునె?,
భావింప, సత్యార్థ పారగులగువారు దారల దిగ్రుంగఁ గోరఁగలరె?,
తర్కింప, రవికులోత్తంసు లెందైనను తలఁచిరే తరుణులఁదటమటింప?,

గీ. సత్యవచనమ్ము, సూర్యవంశజులసొమ్ము
తథ్యవచనమ్ము, రవికులోద్భవులధనము,
మానినీమణి! నమ్ము నామాటనిజము
దారఁగను నన్ను నేలు గాంధర్వవిధిని.

మోహనాంగి:—రవికులోద్భవసార్వభౌము లనృతంబులాడ రోయుదురు, ఇది ముమ్మాటికి నిజము, నీవు నాదారవై మించితివేని సాంగమై వచ్చిన నా పాలిభాగధేయంబు నీవనియెంచి సదాకాలంబు నిన్ను మన్నించుచుండెద.

మోహిని:—మానవనాథా! నీమాటలునిజమని నేనమ్మునదెటుల!

రుక్మాంగ:—చకోరలోచనా! సత్యవాగ్ధురీణుల వాక్యమే ప్రమాణము. అయినను నావిషయంబీ వెఱుంగవు కావున నేఁజేయు ప్రమాణంబు వినుము.

ఉ. శూలినివాలుఁ, గేలున సమస్తము సేసెడువాలు, మునదే
తాకులఁదోలఁజాలు గజదానవుతోలును, బాపమాల్యముల్,
ఫాలతలానరాజిలు విభావసుఁడాలునుఁగల్గు శూలిపైఁ
గేలునునుంచిపల్కెద సఖీమణి! నిన్నుఁడఁబాయనెప్పుడున్.

(అనుచు శూలిపైఁగేలుంచి ప్రమాణముచేయును.)

రంగత్కనకశుభాంగీ! ఇపుడయిన నామాటనిజమని తలంచి దయయుంచి గాంధర్వవివాహవిధిని ననుఁగామించి ముదబ్ధిలోముంపుము.

మోహిని:—సార్వభౌమా! సాహసించి సర్వజ్ఞుఁడగు శంకరునిపైఁగేలిడి శపథంబు సలిపిన నీమాటలందు సత్యంబుండదని నే సందియించుచున్నాను. ఇంతటి యైహికసుఖమునకై యంతటి పరమాత్మునిపైఁ గేలిడి ప్రమాణంబు సలుపనగునా?

రుక్మాంగ:—మానినీ! నీమాటలు నిజము. అటుసలుపనిచో నీవు నన్ను నమ్మవని ఘోరప్రమాణంబుఁ జేసితి. మరునారీ! ఇచట మసలనేల రమ్ము.

మోహిని;—సార్వభౌమా ! ఎచటికిఁబోవలెను.

రుక్మాంగ;—సామ్రాజ్యలక్ష్మీ ! నారాజధానియగు విదిశాపురికి.

మోహిని:—నృపాలా ! అచటయేమియున్నది.

రుక్మాంగ:—ఘననితంబబింబా! అచట రాజ్యమున్నది. రాజ్యసంపదయున్నది. హరులున్నవి. కరులున్నవి, సిరులున్నవి.

మోహిని:—నరనాథా! నీవు తలఁచినచో, యా హరులు, కరులు, సిరు లిచటికి రావా ?

రుక్మాంగ;—రాజబింబాననా ! రాజకీయవిచారంబు విశేషంబుగ రాజులకుండునుగదా ? దానినిసరకుసేయనేని రాజ్య మరాజకంబగును.

మోహిని;—కుటిలాత్మా ! ఏమీ తెలియని నన్నుఁబిలుచుకొనిపోయి నగరులోవదలి రాజకీయ విచారంబున నీవు కాలంబుఁగడపవా? ఇదేనా "నిన్నెప్పుడెడఁబాయ" నని మృడునిపైఁగేలిడి నుడివిన ప్రమాణవచనము? మంచిప్రమాణమిది.

రుక్మాంగ:—బోటీ! మాటమాటకుఁ దప్పులెన్నకు. సదాకాలంబు నీసరసనుండెదనని సదాశివునిపైఁగేలిడి శపథంబొనరించినది సత్యము. ముమ్మాటికిని సత్యము.

మోహిని;—అటులయిన రాజ్య మరాజకమగునే? ఏమిసేయుదువు ?

రుక్మాంగ;—తన్వంగీ! రాజ్యభారంబు నాముద్దుతనయుఁడగు ధర్మాంగదునిపైనిడి నేనెల్లకాలంబు నీసరసనుండెద.

మోహిని:—(ఆశ్చర్యమభినయించి దూరముజని) కుటిలాశయా ! నీకు కుమారుఁడుగలఁడా ? భార్యయున్నదియా !

రుక్మాంగ:—(భీతినభినయించి) పారసలోచనా! నాకొకసుతుఁడుగలఁడు నూరుగురు భార్యలుగలరు. అందున నాపట్టపురాణి సంధ్యావళి.

మోహిని:—ఏమీ! ఏమీ! ఒకరికావుగాదు నూరుగురు భార్యలున్నవారా? ఒకటి రెండుమోసములుగావు దినదినము నూరుగురిని మోసగింతువా? మంచిటక్కరివి. నాగరికత నీయందు ముదిరినది. నూరుగురిని వంచించి కఠినప్రమాణంబు లాచరించి వారినిఁ దెచ్చికొంటివికాఁబోలు? నినునమ్మినవారికి నూఁదోఁపల మన్నెగతికాఁబోలు.

రుక్మాంగ:—నారీమణీ! నన్నాఱడిచేసి దూఱకు, రాజులు తేజోవిరాజులు కావున భూరమణులు తమసుతలను కానుకగ వారికినిచ్చెదరు. అట్టి రాజబింబాననలను రాజులు తమయిష్టానుసార మనుభవింతురు

మోహిని:—అటులైన నేను నూటయొకటవ భార్యనగుదును, నూరుదినములకొకతూరి నాకు నీముఖదర్శనము, వీడ్కోలులేనిచెఱ బాగుగనున్నది.

రుక్మాంగ:—భామామణీ! ఆభయమునీకువలదు. భార్యలనెల్లను త్యజించి రాజ్యమువర్జించి రాజకీయవ్యవహారములుమాని నీసేవకావృత్తినిఁ బూని నీకనుసన్న మెలఁగెద. ఇందులకుఁ దప్పితినేని నాచేయు కఠిన శపథంబు వినుము.

ఉ. భూసురుఁజంపువానిగతి, పోరునఁబాఱినవానిదుర్గతిన్
వాసిగవిద్య నేర్పుగురుభార్యను గూడినవాని దుర్గతిన్,
భాసురహేమచోరుగతిఁ, బాయకకల్లును వానిదుర్గతిన్,
బాసనుఁ దప్పితేని విను భామిని! నాకగు నన్నియుక్కటా

శీతాంశుబింబాననా! ఈకఠినశపథంబు నిజము. ముమ్మాటికిని నిజము. లీలాలోలకా! నాకు నీలోకముదప్ప పరలోకముఁకలదని నమ్మ

ను. నిన్నుఁ బాసి యొకనిమిషమైననుండను. నీమాటఁ జవదాఁటను, నీల నిభాలకజాలా; నాభామినీస్తోమమునెల్ల నీవశపఱచెద. నారాష్ట్రము లోని జనులును నాపుత్రుఁడును నీవశులై యుండులాగొనర్చెద. నీల గ్రీవసమానయానా! నారాజ్యవైభవమెల్ల నీయధీనపఱచెద. వేయేల, సదాకాలంబు నీవేగతియని నీదాసునిగ వర్తించెద! నీరజాక్షి! ఈశప థంబునకుఁ దప్పనని త్రికరణశుద్ధిగ శంకరగ్నిమిత్రుల దిక్పాలకులసాక్షి గ వాగ్దానమొనరించితి, ఇఁకనను నీవానిఁగాని రతులఁదేలింపు ము. శరీరతాపంబాపుము! ప్రాణంబునిలుపుము. ప్రాణరక్షణపుణ్యం బుఁ గొనుము.

మోహిని:—మోహనాంగా! ఏమీ యెఱుఁగని ముగదను నేను. మా నవుచ్చకు. నినునమ్మెదను. నీవిపుడొనరించిన బాసలన్నియును నీ హృ దయమున శిలాక్షరములరీతి నుంచికొని యుండుము. మఱవకుము.

రుక్మాంగ;---మోహినీ! నీ కేరీతి యొత్తి యొత్తి పలుకవలెనా ? వల దు. రమ్ము శుభకాలమ్మిది.

(అనుచుఁ జేలుపట్టి పిలుచుకొనిపోవును)

(నిష్క్రమణము.)



చతుర్థాంకము.

ప్రథమరంగము — మోహినీమందిరము.

* మో హి ని. *

సీ॥ హరి హరాజ సురేశ హవివరుణాదులు, లోలలోచనలకు లొగ్గిమనరె?
కమనీయగుణ గణాకరులైన నరు లిల నలరువిల్తుని మ్రోల నిలువఁగలరె?
సరసిజాననలకు సర్వజ్ఞుఁడైన వశంకరుండగుఁగాదె? సకలవిధుల
యోగీంద్రుఁడైనను నాగయానల పద యోగంబుదొరకిన యోగ్యమనఁడె॥

గీ॥ మరుశర పరంపరకుఁజిక్కి నరులు దొరలు
తరుణలనుఁజూచి మరులూరి ధరణి వారి
చరణముల మ్రోలదొరలి కింకరులు నగుచు
మరియుమందురు నారులే గురువులనుచు॥

మరుఁడు యువజనభీకరుఁడై యీధరణి నరులను తరుణుల మైసిరుల యుచ్చులలోఁదవిలించి వారిచరణసేవఁ జేయింపఁడా? ముగ్ధల ముఖవిలాసము యువజనుల చిత్తదగ్ధముగాదా! మానినుల మధురభాషణము మానవుల హృదయతోషణముగదా? కలకంఠకంఠుల కలికి చూపులు వయోవంతులకు ములుకు తూపులుగదా! పాటలగంధులపాటలు నీటుగాండ్రమర్మములకుఁ బోటులుగదా? మత్తేభయానల మందహాసము చిత్తజాకారులెత్తుటకుఁ గోరుగాసముగదా? నాగయానల పాదవిన్యాసంబు యోగుల యోగసన్యాసంబుగదా? అలరుఁబోణులు కిలకించితరసంబుఁజిలికించి యపాంగావలోకంబునఁ దిలకించి చూచినచో వయోవంతుల మేను పులకింపక యుంటకు వారిదేహము

ఖు లోహాపురాళ్లా? ఈరుక్మాంగదుఁడు నిష్ఠాపరుఁడై జపతప హోమాదులచేఁ దపించుచుండుననికదా కింవదంతి. ఇపుడెటు లున్నవాఁడు? నాచరణదాసుఁడై, నేగీచినగీటుదాఁటక, నాగృహంబొక క్షణమైనవదలక, కట్టుఁగదలక, నాపడకవిడువక, యితరసతులను సరకుసేయక, తనసుతునినైన బల్కరింపక, హరిస్మరణసేయక, మారస్మరణమఱవక, మోహినీ ప్రపంచమే ప్రపంచంబని మోహాంబునిధిలోమగ్నుఁడయి మైమఱచినాడు, ఇదిగదా మోహినీ సామర్థ్యంబు! ఏమీ (ఆలోచించి) ఇదిదశమిరాత్రిగదా? ఈరాత్రి మండికదా యేకాదశీవ్రతమారంభమగును? ఎటులనయిన నీరాత్రియు ఉపహర్నిశంబులు సార్వభౌముని సాన్నిధ్యంబువదలక సారసాంబకుని సంగరంబున శరీరముమఱచు లాగొనరించినచో సార సాక్షువాసర వ్రతభంగంబుసిద్ధించు, నామనోభీష్టంబుఫలించు. అటు చేయవలెను. ఈదినము దశమియని రుక్మాంగదునకుఁ దెలియదు. తెలియకనే యుండనిమ్ము.

కం॥ అతిహిత మిదిసుత యనుచుఁ
మతిమంతుఁడు నాదుతండ్రి మనుతనుబలికెన్
క్షితిపతిసిద్ధము జెఱపఁగ
గుతుకంబున సాహసించి కూర్చెద క్రతమున్॥

అటుచేయకున్న నేనొకమానినియగుదునా? అందున మోహిని యనునామంబునాకుఁజెల్లునా? వైళమ్మె పోయి నాకైగాదియున్న భూకాంతునిఁగూడెద.

(నిష్క్రమము).

చతుర్థాఙ్కము.

ద్వితీయరంగము.—రాజమందిరము.

సంధ్యావళి.

ఉ॥ పన్నగశాయి భవ్యతరవాసరమిద్ది యటంచు నైనఁ దా
నెన్నక మోహనాంగుఁడల పన్నగవేణికిఁ జిక్కెనయ్యొ! యా
పన్నశరణ్య! వేఁడెదను, ప్రాణపతిన్ క్షమియించి కావుమా,
సన్నుతిఁజేసెదన్, హృదయసారస మందున నిన్ను నిల్పుచున్॥

ఆపద్బాంధవా! అనాథరక్షకా! ఆపదుద్ధారకా! దీనమనోరథదాయకా! భుజంగమతల్పకా! యతిమానసహంసకా! భక్తకల్పకా! మన్నాయకుఁడు మోహినీమోహపాశబద్ధుఁడై లోకైకనాయకుఁడగు నీవ్రతంబు మఱచినాడు. ఆర్తిపోషణా! పాపశోషణా! దయాగుణభూషణా! నీభక్తురాలి మొఱనాలకించి నాహృదయేశుని గతదోషునిఁ జేయు భారంబు నీయది.
హా. హా. ప్రాణేశా: నన్నుమఱచినందులకు నేఁజింతింపను. నాకోనూర్వురుసతులను నిరాకరించినందులకుఁజింతింపను. సుతునిఁ బలుకరింపకయుంటకుఁ జింతిపను. రాజ్యమునరకుసేయకయుంటకుఁ జింతింపను. ఆరాజీవలోచనతోఁగూడి యహరహముముచ్చటఁగనుంటకుఁ జింతింపను. అయ్యో! ఆ శిష్టవర్ధనుని, దుష్టమర్దనుని, జనార్దనుని వ్రతదీక్షమఱచితివేయను చింత నాచిత్తంబున హత్తినది. నాథా!

సీ॥ మురవులయ్యెనె నీకు ముదితభాషణములుమఱచితే మురహరస్మరణ నేఁడు?
గురువులయ్యెనె నీకుఁ గోమలికులుకులు, వదలితే హరిదినవ్రతము నేఁడు?
హరువులయ్యెనె నీకు హరిమధ్యచేష్టలు కనవె హరివ్రతదినము నేఁడు?
ఇరవులయ్యెనె నీకు నిభయానచేతలు, తెలియవే శ్రీహరిదినము నేఁడు?

గీ॥ బరువులయ్యెనా శ్రీనాథు భజనలయ్యె?
యిరువులయ్యెనా హరిపూజ లుర్విరమణ?
తరువులయ్యెనా నాకు నీదర్శనములు?
పరువుపోవున యచ్యుతుపర్వమిటుల?

అకటా! ఏమి సేయుదును? ఆమోహినీ మందిరంబుఁ బ్రవేశించి నా భర్తనుఁ జూచి హరివాసరదినంబిదియని హెచ్చరించివత్తునా? (ఆలోచించి) పాడిగాదిది. సపత్నీమందిరంబున ధూర్తత్వమునఁ బ్రవేశించి ముచ్చటగనున్న భర్తనెదరించివచ్చిన పచ్చిగయ్యాళి యిదియని జనులురచ్చసేయుదురు? అదితగదు. నాహృదయంబున మంచితలంపుఁగలదని యెవరెఱుఁగుదురు! లోకులతో నాకుఁ బని యేమియని యనుకొనినను మఱియొకగొప్ప దోషంబునాకుఁ బ్రాప్తించు. భర్తచిత్తవృత్తికి విరుద్ధముగ నటించినదాననగుదు. అందునుండి పాతివ్రత్యంబునకు భంగంబుఁగలుగు. ఆపనినేనొనరింపనోపఁ వలదనిన వసుమతీశుం డావనిత వశంవదుండై వసుదేవసుతుని వాసరవ్రతంబు మైమఱచి మఱచునుగదా? ఇందులకు సదుపాయంబేమిగలదు? (ఆలోచించి) సరి. తగును. హరివాసరవ్రతదినమిదియని నగరెల్లను నేఁడుచాటింపవలెనుగదా? చాటించువారినిఁ బిలిపించి మోహినీమందిరంబుసరస భేరీధ్వనులు వాయించి హెచ్చుకంఠమునఁ బ్రకటనఁజాటింపుమని యాజ్ఞయొసఁగెద. ఇది హితమార్గము. దీనియందుదోషముండినను నది పుణ్యఫలంబులో లీనమగును. చంద్రునియందుఁ గళంకమురీతి శోభిల్లును. ఇఁకనాలస్యంబు సేయుటతగదు పోయెద.

(నిష్క్రమము).

చతుర్థాంకము.

తృతీయరంగము.—మోహినీ శయ్యాగృహము.

మోహిని, రుక్మాంగదుఁడు, చాటించువాఁడు.

(మోహినీ రుక్మాంగదులు నిద్రించుచుందురు. తెరపడి జనులకు నగపడక యుండవలెను. తెరలోనొక కిడికిమాదిరిగనుండి దానికిఁ బట్టవేసి యుండవలెను.)

(చాటించువాఁడు ప్రవేశము)

(భేరివాయించుచు)-ఓ హోహో హో! వినుఁడి, కనుఁడి, వినలేదనేరు కనలేదనేరు. ఈదినము దశిమి, తేపేయేకాదశి. మఱునాఁడు ద్వాదశి ఇవి హరివాసరములు. ఈ రాత్రి నిరశనులైయుండుఁడి. తేపహర్నిశలు నిద్రాహారంబులువదలి శ్రీహరిని భజించుఁడి ద్వాదశి ప్రాతఃకాలంబున బ్రాహ్మణులకుఁ బాయసాన్నంబులు భుజింపఁబెట్టి మీరు భుజించి దినమెల్ల నిదుర వదలి యుండుఁడి. ఇది యాబాలవృద్ధులు సలుపవలెనుసుఁడీ ఇందులకుఁదప్పకుఁడి. తప్పిన రాజదండన కలుగును. నిజమిది వినుఁడి

(అనుచుఁ బలుమాఱు బిగ్గరగ నఱచుచుఁ బోవును.)

(రుక్మాంగదుఁడు నిద్రలేచి కిడికినుండి వెలికి మొగముంచి చెవులొగ్గి విని క్రిందికిదుమికి నిలిచి)

శ్రీహరీ! ఎంతటిపాపంబున కొడిగట్టితి (అనుచుఁ గేలుమోడ్చి యేకాగ్రచిత్తత)

హరికతిరగడ.

అజరుద్రాద్యమరార్చిత ! యశోదాద్యాశ్రితగర్భకటాహా!
నిజభక్తజనాఘవినాశనకర ! నీరజచక్రగదాంచితబాహా॥

క్షీరాంబుధి శేషఫణీరత్న। శ్రీరుచివిలసిత పేశలశయ్యా।
నీరేజాలయ సేవాపరవశ। నిగమాంతాకల్పిత సునిశాయ్యా॥
సాత్త్విక రాజస తామసగుణగణ। సర్గోత్పత్తిస్థితిలయకారణ।
తత్త్వజ్ఞానోదితవైరాగ్య। ద్రవ్యాలయసింహాసన పోషణ॥
మాయాకారణ మాయనికారణ। మాయాజనిత నినాదవినోదన।
ఆయతశబ్దోద్భవితాకాశా। యంబరసంభవితాతతపవనా॥
పవనజనిత సంభావితతేజా। భాసితతేజోద్భవజలరూపా।
భువనోద్భవ సకలస్తుతభువనా! భూతేశస్తవనీయకలాపా॥
పంచగుణాతతయోజితకలలా। ప్రాంచత్కలలాండోద్భవత్రిభువన।
చంచలనారాధ్యాగ రూపాయిత। చారుశరీరా హరి నారాయణ॥
నిద్రాహారవిహారవివర్జిత। నియతివ్రతసంపూజితచరణా।
భద్రగుణైకాశ్రయవైకుంఠా। భావుకదా! భవరోగనివారణ॥
విందుగవిందును నావీనుల గో। విందా! నీదగుభవ్యచరిత్రము।
సందేహము లేదిందునునందును। సంకర్షణ! నీమహిమ పవిత్రము॥
అరవిందానన! నావందనముల। నందుమప్రీతిని డెందమునన్గని।
అరిషడ్వర్గంబుల లోఁజిక్కమ। నంగజవశుఁడై యందితి నార్తిని॥
మోహవిపాశ విబద్ధుఁడనై నే। మోహినిపాలై వ్రతతిథిమఱచితి।
దేహము గేహము నీకర్పించెద। దీనావన! బ్రోవుము నీవేగతి॥
నతులర్పించెద నుతులొనరించెద। నయభక్తిని నీ మహిమఁబఠించెద।
సతిసుతులను నీహితమతి మఱచెద। సత్యంబీవని నేమదిఁదలఁచెద॥
నీరజనేత్రా! నీకువందనము। నిత్యానందా! నీకునమస్కృతి।
నీరధిశయ్యా! నీకిదెదండము। నిగమస్తుత్యా! నీకిదె నా నతి॥
మారమణీపతి! నీకివె మ్రొక్కులు। మారజనక! నీకివె జోహారులు।
నారాయణ! నీపదములునమ్మితి। నాగశయానా! మోడ్పితిఁగరములు॥

(అనుచునతులొనరించి).

జగద్రక్షా! ఖచరగమనా! ఈ ఖచరచకోరలోచనా కుచకలశపరిరంభ సంభావితసమ్మోదమానసుండవై యామున్నాయత్రయీవందితుండవగు నీపదసేవ మఱచితి. కలుషకదళికాభద్రకరీ, హరీ, దురితశుండాలహరీ! ఈ మోహినీ సమ్మోహనబాణప్రహరితచిత్తుండవై పరిసరశయితవధూటీసురతశ్రమచే నిద్రం జెంది హరివాసరవ్రతంబు నేమఱచితి. భవమహార్ణవతారకా! అరిషడ్వర్గ పరిహారకా! దురితవనీకుఠారకా! ఈ నాకానోకహపుష్పగంధిం జేరి విషమాస్త్రకేళీకలాప సల్లాపంబుల నైమఱచి పరిభూతవ్యథనంబులును, దురితనిర్మథనంబులునగు నీపుణ్యకథనంబుల సరకుం జేయక చిత్తగం జిత్తవృత్తిని నామత్తకాశినీలావణ్యరసాంబుధిలో ముంచితి. భక్తమందారా: ఈమందయాన యాకారవికారంబులుం జూచి శ్రీకరమైన నీచిరశుభాకారములం జూడ నేమఱచితి. పద్మోదరా! ఈ మోహినీ లావణ్యవాహినీ తరంగావళులోం జిక్కువడి మంగళకరమైన నీ సుగుణామృత సాగరంబునందు మునుంగ మఱచితి. పుండరీకాక్షా! నమ్రైకరక్షా, దనుజద్విరదహర్యక్షా, నన్నేటు నిర్దళితదోషునిం జేసి సంతత సాధురక్షణుండను తోయజదళాక్షుండను బిరుదు రక్షించుకొనియెదవో! నన్నేటు బ్రోచెదవో?

సీ॥ జలజాతగర్భుని చదువులకును దోడు, నిర్జరాదులకు పెన్నిధులవీడు
నీరధిమునింగెడు ధారణికి నావ, త్రిదశారిహృదయ నిస్త్రింశనఖుండు
భూనభంబులదవ్వ మేనఁగొల్చినవాఁడు రాజులరక్త తర్పణపరుండు
దశశిరోధికి విపద్దశఁగూర్చుదైవంబు రేవతీదేవికి భావజుండు॥

గీ॥ అసురకాంతల శీలాగ్ని నార్చుఘనుండు
తురగఖురఘట్టితానేకదురితచయుండు
పంచతత్త్వవిశిష్టకప్రణవవాసి
దాసునిఁగఁ బ్రోచుఁ దా సదా ధరణినన్ను॥

(అనుచు వందనంబులిడి).

హా! ఈ మోహిని సరస నేనిప్పుడు నిలిచితినేని మఱల నను మోహవారధిలో ముంచును. కావున వైళమ్మె నాగృహంబుఁ జేరి యాదనుజవిధ్వంసుని, జగత్ప్రశస్తుని, చక్రహస్తుని, నిస్తులార్చనలఁ బ్రొద్దుపుచ్చెద. పోయెద.

(నిష్క్రమము).

(మోహిని నిద్ర లేచి అటునిటులఁ జూచి రుక్మాంగదునిఁ గానక నలుదిక్కులు వెదకి)

మోహిని—ఆహా? మోసమాయెను. నిష్ఫలమాయెను. ఇచటనెందును రాజు లేడాయెను. హా! నిద్రాదేవతా! నిర్భాగ్యచరితా! మాయానికరసంవృతా! మందప్రజ్ఞలాలితా! విద్యావృద్ధ్యంతరాయశోభితా? నను బొందిన దేవతా కార్యంబునకు విఘ్నంబాచరించితివి నీసహజదుర్గుణమ్ముఁ జూపితివి. అబలలకు నిద్ర బలమనునది నిజమయ్యె: ఏమి సేయుదును.

ఉ॥ పోయెను రాజు వీడువిడి, పోయెను నాపరిరంభణంబునన్
బాయుచు. నేమి సేయుదును? భంగము వాటిలెఁ గార్యభాగమం
డీయెడఁ, బాపునిద్ర నను నీగతిఁ జెడ్డఁ జేసె, నక్కటా!
యాయువతీ మనోహరుని నారసి తెచ్చెద నెందు నుండినన్.

కానిమ్ము. ఎచటఁ బోయియుండును? ఎందున్ననందుఁ బోయి మోహపాశముల బంధించి, వలపులు హెచ్చించి, వలరాజునకు నొప్పగించి, నిర్నిద్రత నేఁగాచియుండెద.

నిష్క్రమము.

పంచమాఙ్కము.

ప్రథమరంగము. రాజగృహము.

(రుక్మాంగదుఁడు, మోహిని, సంధ్యావళి, ధర్మాంగదుఁడు, శ్రీహరి.)

రుక్మాంగదుఁడు—(నిమీలితలోచనుఁడై జపమాలఁద్రిప్పుచుండును).

(మోహిని ప్రవేశము.)

మోహిని—(రుక్మాంగదుని నెగాదిగఁజూచి జపమాలగుంజిపాఱవైచి) ఓరా! నాటుమాయకారీ! ఎన్నియవతారములెత్తెదవు? ఇపుడొక గడియనుమున్నె గదా రతిరాజపీఠము నలంకరించి రాజ్యమేలితివి? ఇపుడీ యతిరాజపీఠమలంకరింపఁ జూచెదవు. ఇదిసాధ్యమా? ఏనుఁగు నెక్కి దిడ్డి నాకిలిసుండి పో నలవియా? ఈజపమాల మోహినీ వక్షోజయుగలాలిత మాలలనూడిక్క నీ యతను తనుతాపంబార్ప నేర్చునే? రమ్ము వలదీ జపతపములు.

రుక్మాంగదుఁడు—(లేచి) మోహినీ! నను(బలక్కరింపకు! హరివాసర వ్రతదీక్షఁబూనినవాఁడను. మూఁడు రాత్రులు నీముచ్చటలునాకు వలదు.

గీ॥ భవ్యచరితాళికిం జయభాసురంబు
వాసుదేవ ప్రియోత్తమవాసరంబు
భూసురాత్యంత పుణ్యౌఘవాసరంబు
భాసురాంగిరో! విను హరివాసరంబు॥

కామినీ! ఇట్టివ్రతదీక్షఁ బూనినవాఁడనుకావున నకాలంబున స్త్రీ సంపర్కంబు దూష్యము. నీవును దద్వ్రతదీక్షఁబూని వాసుదేవు నారాధింపుము. కైవల్యంబు కరతలామలకంబగును.

మోహిని—హా! హా! ఏమీ- ఎట్టెట్టూ- ఔరా పిచ్చి! ఔరా మాటుమాయల వేదాంతము! సార్వభౌమా! ఏమీ! వ్రతదీక్షయా? రతిదీక్షయా? ఇంటగెలచి రచ్చగెలువుమను లోకోక్తిఁదెలియదా? మదనవ్రతదీక్షసమాప్తియైన పిదపఁగదా మదనజనకవ్రతదీక్షఁ బూనవలెను? ఉట్టిబట్టి స్వర్గమునకుఁ బోనగునా? విల్లును వెలగకాయ రెంటినిఁబూనిన గుఱి కుదురునా? రాజ్యమేలువారికి ముక్తిరమా రాజ్యము లభించునా?

చ॥ వదలుమ దీక్ష ప్రాణపతి! వాడఁగనేల విచారతప్తుఁడై?
కదలుమ మద్గృహంబునకుఁ గాయజసంగర మాచరింపుమా
పదిలముగా, నవీనకృతబంధచమత్కృతులన్ రతాంతసం
పదల నిమీలితాక్షుఁడయి, స్వర్గసుఖంబులఁ జెందుమా భువిన్॥

మోహనాంగా! పంచతత్వావృత శరీరప్రపంచంబు నరిషడ్వర్గసహితుఁడై పంచాయుధుం డేలుచుండును. పంచాయుధగురుసేవ సేయుమని శాస్త్రములోఁ బలికినపలుకులకు మూఢులు వేఱొక యర్థంబుఁగల్పించి యాశబ్దంబు హరికి నన్వయించుచుననిరి. దేహతత్వంబుఁగనరైరి. కావున నీవు పంచాయుధుని సేవయొనర్పుము. అదియె స్వర్గసుఖంబని తలఁపుము. లెమ్ము.

రుక్మాంగ॥—మోహినీ! నీమాటలిఁకఁజాలు. ఏకాదశీవ్రత చరితంబు వినిచెద విను.

సీ॥ దుర్భరభవరోగ తోయదపవనమ్ము, వనిత! యేకాదశీ ఘనదినమ్ము.
బహుజన్మదురితేభ బంధనాలానమ్ము, వనిత! యేకాదశీ ఘనదినమ్ము.
దుస్తరసంసార తోయధితరణమ్ము, వనిత! యేకాదశీ ఘనదినమ్ము.
భూనుతపుణ్యౌఘ భువనైకభవనమ్ము, వనిత! యేకాదశీ ఘనదినమ్ము!

గీ॥ స్మృతిమతావన మేకాదశీ దినమ్ము
శ్రిత ముదావహ మేకాదశీ దినమ్ము
సితకరానన! యేకాదశీ దినమ్ము
రతివిధానమ్ము తగదు సమ్మతిగఁబొమ్ము॥

వారిజాయతలోచనా! వారిజాక్షుని వ్రతదినమ్మున సారసాక్షుల రతి సంయోగంబు తగదు. బహుజన్మకృత దుర్దాంతదురితతోయధిఁ దరింప హరిచరణసరోరుహారాధనయను తెప్పఁ దప్ప వేఱుమార్గం బీధరన్ దొరకదు. అట్టిహరికిఁ బ్రియమ్మైన వాసరంబిది. ఈవ్రతదినంబులందు మానవులు భూరివివేకతావహవిభూతిసమేతులై, హరికథాశ్రవణతత్పరచిత్తులై, నిష్ఠురజపానుష్ఠాన నిష్ఠాపరులై, నారాయణ రూపావలోకనము, నారాయణవిగ్రహారాధనము, నారాయణపదసేవనము ఇట్టిపుణ్య విధానంబులఁ గాలక్షేపం బొనర్పవలయును. అంగజువశులై యంగనా సంగంబొనర్చిరేని తద్వ్రతదీక్షాభంగం బగు. కావున నన్నీరీతిబాధింపక నీమందిరంబుఁ జేరుము.

మోహిని—ఔరా! ఆనాఁడటవినిఁ బటుతరమగు నీ కామశాస్త్రార్థ ప్రవీణత వెల్లడించితివి. ఈనాఁడిటు నీకుటిలవేదాంతార్థోపదేశంబు నకు మొదలిడితివి. నీయందు విరుద్ధధర్మంబులు పెక్కులున్నవి. హింసాత్మకా? సంసారసుఖంబు వదలి కంసారిసేవ సేయుటకా నన్నిటుదెచ్చినది? జడాత్మా? జడజాననలందా నీవిడంబనములు? క్రీడాపరమ్మైన వ్రీడావతి యెడనా నీవైరాగ్యాడంబరములు? మందమతీ! కుందరదనల మది కుందొనర్చి ముకుందసేవఁ జేసిన నీవు నిత్యానంద మొందుదువా? వలరాజే యీయిలఁ గొలువందగిన దైవమనియు మేనుఁబాయులే కైవల్యమనియును సర్వజ్ఞులువచింపరా? వలదీవ్రతము లెమ్ము. (అనుచుఁ గేలుఁబట్టియీడ్చును).

(సంధ్యావళీ ప్రవేశము.)

దుష్టాత్మా. నన్నుకష్టబెట్టకు. ఈజగరాగమాటలచే నాకువగఁ గూర్పకు. శూలిమోహిం నెక్కాలంబు నన్నాలుగ నేలెద నిన్నెడఁ బాయనని నుడివినను పవులు స్థిరపఱచికొనుము. ఈకట్టడివ్రతములచే శరీరమునుఁగష్టబెట్టకు.

కం॥ దిట్టా! కట్టడిపై, న
న్నట్టిటు గావించి వెఱ్ఱ నగునే నీకున్?
గట్టుము రతిరాజ్యమునకు
నెట్టనఁ బట్టంబు నాకు. నెట్టుమువ్రతమున్॥

రుక్మాంగదా! లెమ్ము. మందిరమ్మునకు రమ్ము (అనుచు గుంజును)

రుక్మాంగ—(కోపంబున) భామా! నీబూమెలమాటలు విని కామునికిలోనై కామజనకుని నోము వమ్ముఁజేయుదునా? ఎన్నటికినిఁ జేయను. హరివాసర వ్రతము వదలను.

ఉ॥ వదలుదు రాజ్యమున్, సకలవారిధివేష్టిత భూతలంబునున్,
వదలుదు సర్వవైభవము, వారణవాజి పదాతిరాజియున్,
వదలుదు దార పుత్త్ర హిత బంధు పురోహిత సేవకాళినిన్,
వదలను శ్రీహరివ్రతము, వారిజలోచన! మాటలేటికిన్॥

నీరజాక్షీ! నీటిబుగ్గనుబోలు నైహికసుఖంబును నమ్మి, నిరంతరానంద దాయకుఁడగు నీరజలోచనుని చరణసేవ వదలఁగలనా? వేదండయానా! ఎండమావులవంటి యాయువును నమ్మి, పండువెన్నెలవంటి సంపదను నమ్మి, నిరంతర నీవివిమోచనరతుఁడనై, దండధరుని క్రూర దండనకులోఁబడకుండ హరివాసర వ్రతం బాచరించి, హరిచరణాంబుజ పావనసలిలంబు తీర్థంబుగఁగొని, పక్షివాహను చరిత్రామృత

ఘూరిత వాహినిలోనోలలాడి, మునిచేతస్సరో హంసునిఁగొనియాడి, శ్రుతివధూసీమంతినీవీధులఁదిరుగులాడి, జన్మజన్మాంతరార్జిత దుర్భర దుస్సహ దుస్తర దురితంబులఁ బోనాడి, హరికరుణాపరిలబ్ధ జ్ఞాన కలిత భావులగు భాగవతులఁ గూడి, భవబంధురసింధువును దరించెద. దీనికినంతరాయంబుగఁ బరిణమింపకు. నీవెంత వేఁడినను నెంత దూషించినను నెంతదండించినను నేనీవ్రతంబును వదలను.

మోహిని — మానవనాథా? మానినీమణిని నన్ను వంచించితివి. మగ వారికృత్యములు సందునుడిమాయలని యిపుడుగదా నేనెఱింగితి. ఆహా! ఆనాఁడేమని పలికితివి? „ మోహాఫలమధురాధరా? నీవచనములే వేదవచనములని నమ్మెద. కలికీ! నీపలుకు కళాధరునిపలుకని శిరసావహించిచేసెద. చంద్రదలపనా? నీమాటశిలాస్థాపితలిపిగాఁ జూచెద" ఈయర్థంబునిచ్చు మాటలాడికదా ననుమోసగించితివి? ఆకలి తీరినపిదప నళులు విరులఁబాసినరీతి ననుఁబాసితివి. వట్టివల పులనన్నాఁడి పెట్టితివి. ఇలాధిపుల చెలుములు జలములోనివ్రాఁత లనునది నిజమయ్యె, ధరాప రాగంబు ధరాపరాగంబనునది స్థాపించితివి. అయ్యో! వంచకా! నిదురించువేళ నన్ను వంచించి యీ చంచలాక్షినిఁ గూడ నపేక్షించితివియా? వెంటనంటి నేఁగనుఁగొంటి నని వ్రతవ్యాజంబున ననుఁగికురింపఁజూచెదవా? తుంటవిల్తుని కేళికి ననువెలిచేసెదవా! కంటకమతీ! నీతుంటతనంబు నాయెడ ఫలించునా? నైళమ్మె వెళ్లుము. నామందిరమ్ముఁ జేరుదము.

సంధ్యావళి — అమ్మా మోహినీ!

ఉ॥ మానవతీలలామ! యజమానసపుత్రివి నీవు కావునన్
భూనుతధర్మసూక్ష్మములు బుట్టుకతోడనె నీకుఁదెల్లమౌ.
మానవనేత నీదుపతి మానఁగరాని హరివ్రతంబుఁ దాఁ
బూనినవాఁడు భంగమిటుబోలదు పల్కఁగఁబాతకంబగున్॥

భామినీ—ప్రాకృతమానినులంబోలె నీవిటులాడనగునా? భర్తనలయింపనగునా? భర్త దైవంబుగాదా? సతికిఁబతికంటెను వేఱుదైవంబు గలఁడా? పతివచనములుగదా సతికి వేదములు? అధిపతి యానతిగదా సతికివ్రతనియతి? భర్తముదముగదా సతికి మోక్షము? ప్రియుని ప్రియభాషణముగదా సతికిఁబాయసాన్నము? పతిభక్తిగదా సతికి భూషణము? పతిదర్శనముగదా సతికిఁదోషణము?

సీ॥ కరతలామలకంబు గాదఁటే చెల్లెలా? యిభయానకును ముక్తి విభునిభక్తి
కొంగుబంగారమ్ము కోమలీ కాదఁటే? వనజాయతాక్షికి వరునిభక్తి
ప్రాంగణస్థాపిత పారిజాతముగాదె? తరళాయతాక్షికి ధవునిభక్తి
తలయంపి మేరు వెలయదే చెల్లెలా? నలినాననకుఁ బ్రాణనాథుభక్తి॥

గీ॥ సతికి పరదైవమీధరఁ బతియసుమ్ము
వనిత కీయిల వ్రతనిష్ఠ వరుఁడెసుమ్ము
పడతి కీభువిఁ బరగతి పతియెసుమ్ము
చాన పతిభక్తి సతికిని శక్తిసుమ్ము॥

తరుణీమణీ! వరునెదిరించి మారుత్తరమిచ్చిన నారికి నిరయము సరసమందునుగదా! బిసరుహాక్షీ! కాంతుని సేవచేయక కసరుచువిసుకుకొనుచునున్న కిసలయపాణి కీవసుమతి సుఖముకలదా? సతీమణీ! పతివ్రత శుచీభూతయై తనపతిని సదాపూజించినఁగదా రమాపతి మెచ్చు. ఈధర్మంబులు నీకుఁదెలియవా?

మోహిని—అమ్మచెల్లి! ఎంతటియెత్తిలాడివే? కారులఱచి కథలు జెప్పవచ్చితివికదా? పాడిదీర్చెదనని పిలువనిపేరంటమునకువచ్చి భార్యాభర్తల నడుమనిలచి యహమించి గరితవలె ధర్మంబులు తెలువసాహసించెదవే? నీవెంతటిపతివ్రతవు? పుట్టుకతోడనే పుణ్యపాపంబుల తారతమ్యంబు సహజముగాఁదెలిసిన నాయెదుటనా నీయుప

న్యాసంబు? అగ్రహారములోనా తంబళజోస్యము? నీవెఱిఁగినంత పతిభక్తి నేనెఱుఁగనా? కంచునిస్సాణమెదుటనా ఢక్కవాద్యము? పతిభక్తియను బెదరువెట్టి మెరికెలవంటి మాటలాడి సతీపతులకు వియోగంబుగల్పింపఁ జూచెదవా? అడ్డగఱ్ఱిమాటలాడి వాతివాడి తనంబునెఱపి నఖమాంసన్యాయంబున క్షీరోదకమురీతినున్న దంపతులలోఁగలహంబుఁబెంచి తత్కలహఫలంబు నీవనుభవింపఁజూచెదవా? గట్టువాయిపలురాగా! ఎన్నిపన్నాగములు పన్నితివి? ఛీ గయ్యాళీ! ఇచటనుండి వెడలిపొమ్ము. పొమ్ము పొమ్ము. ఎఱుకగలచేడియ కొకపలుకు చాలదా? ఛీయన్న కడమరాగము సేయుదురా?

రుక్మాంగ॥— మోహినీ! ఎవరిని నీవట్టిమాటలాడునది? అదినాపట్టపు రాణి సంధ్యావళి పతివ్రతాశిరోమణి. హీనోన్నతతారతమ్యంబులు దెలిసి మాటలాడుము.

మోహిని— ఏమీవంచకా! ఏమీయెఱుంగని యింతినిఁగొంతు విఱువఁజూచెదవా? కుంభినీధవులు కుటిలత్వము కూడుగాఁగుడుచు వారను నది సార్థకపఱచితివి. మెత్తనిదొంగవీవు. పువ్వుఁగుత్తులతోఁగుత్తుకకోయుదువు. ఎడమచేయి యిది కుడికేలిది యని తెలియని జడజనయనకుఁ బెడబుద్ధులుచెప్పి పడకవార్తలుదెలిపి సదాకాలము నిన్నెడఁబాయుననని మృడునిపైఁగేలిడి కఠినశపథంబులు నుడివి కడుసంబరమున విడిదికిఁదెచ్చి వైడజవ్వనము సడలించి యిపుడీజడజాక్షి నుడువులువిని నన్నిటు లిడుములఁగెడపెదవా? జడాత్మా!

సంధ్యావళి— మోహినీ యేమిమాటలివి.

మ॥ తగునే ధర్మవిరుద్ధచర్య లిటు కాంతా? యింతకాతింపఁగా
నగునే? యీవసుధాతలాధిపుని నోనాడంగ నోరాడునే?
మగువా! శ్రీహరివాసరవ్రతము సన్మాన్యంబుగాఁజేయు నీ
మగనిం దూరకు. నాహితమ్ము విని పొమ్మా చెల్లెలా! యింటికిన్॥

చెల్లెలా! ఈవ్రతదీక్ష ముగిసినతోడనే నీయిష్టానుసారంబు నీమగఁడు నిన్నెడఁబాయకుండును. పతిని నోనాడుటతగదు. మందిరంబునకుఁ బొమ్ము.

మోహిని—అవునే: గయ్యాళీ? చెల్లెలాయని నన్నుఁబిలిచెదవు? ఏనాటి బాంధవ్యంబిది? ఈచుట్టఱికముఁ గుదిర్చినవారెవరు? మిన్నాగువలె మిడిసిపడియెదవేల? మందురాలా? ఈమందిరంబున నినుఁబొందను నామగనివదలి మిన్నక నామందిరంబునకుఁ బోదునా? ప్రపంచంబులో స్వకార్యపరులు మాటలాడుపిఘంబదియ కాఁబోలు. రాజ్యవైభవమదాంధుని మాటనమ్మి చేటుఁదెచ్చికొంటిని. మానవాధిపా! ఆనుపహారణ్యమున మాహేశ్వరుని యుత్తమాంగంబున నీపాతకహస్తముంచి మోహినీ! సదాకాలంబు నిన్నెడబాయక యుందునని యాడినమాట లనృతములుగదా? సూర్యవంశమునన్ బుట్టి హరిశ్చంద్రుని వంశసంభవులై సకిసన్నఁగాంచిన పుడిమిపులు నృపుని యెడఁజేసిన శపథము మృషయౌనిన్ జాలు. నీకున్ మెడఁజాచిన ఫలంబున నినున్ దలఁచికొనుచు నడవులంబడి ప్రాణంబులు విడిచెద.

రుక్మాంగ॥—మోహినీ! ఎంతటికాఠిన్యముఁ బూనితివి? అర్యమకులోద్భవుఁ డనృతంబులాడునా?

ఉ॥ నీరజలోచనా! వినవె, నీరజగర్భుని వ్రాఁతఁదప్పినన్
వారిజలోచనాంబకుని వాడిశరంబున ధారఁదప్పినన్
వారిధిమేరఁదప్పినను వారిపపఙ్క్తియుదారిఁ దప్పినన్
సూరకులోద్భవుండెటుల సూనృతవాక్కులు దప్పు? మానినీ!

వారిజాననా! భానుకులమునఁబుట్టిన మానవాధముఁడైన ననృతము లాడ నోడుననిన సకలమానవమానితుఁడగు మానవాధిపుఁడు నేను సూనృతములాడక తప్పుదునే? అనృతభాషణమునకంటె దోషాధికుఁడీ ధరఁగలఁడా? ప్రతిజ్ఞఁజేసి మృషాలపితుఁడ నగుదునా?

మోహిని-మానవనాథా! కామి నిజము పల్కుట కలలోనిమాట. కానిచో నీవు నన్నిటులెడఁబాసి వత్తువా? ఇపు డేమాయెను. నీవ్రతదీక్షవదలి యతనుదీక్షఁ బూనెదవా? పూనవా? ఎటులొనరించినను నాకు సంతోషము. సూర్యకులోద్భవుండు వారిజాననకు గౌరీశుని మ్రోల నిచ్చిన వాగ్దానంబు నెఱవేర్పక యబద్ధము లాడెనని లోకులనికొనినం జాలు. అదియ నాకు ముదము.

రుక్మాంగ॥—మోహినీ! నన్నేల యీరీతి బాధించెదవు? మిన్నక రెండు దినంబులుండుము.

మోహిని—కుటిలాత్మా! కపటపుమాటలు నాకు సరిపడవు. హరివ్రతము నీవు వదలఁజాలవు. హరికామకుని వ్రతము నేనుఁ దలఁజాలను. మా యిరువురకి దూరము. కావున నన్నృతములాడితినని పలికి నీయిచ్ఛానుసార మే వ్రతమయిననుఁ జేసికొనుము.

రుక్మాంగ॥—మోహినీ! వ్రతమును వదలుమను వచనంబుఁదప్ప వెఱద్ది యడిగిన నిచ్చెద. ప్రాణమడిగిన నిచ్చెద.

చం॥ సకలభువిన్ ద్యజింతు, సరసంబగు భోగములుఁ ద్యజింతు, నా
సకియలనెల్ల నీచరణసారససేవకునుంతు, సూనుని
త్తుఁదగఁద్రుంతు. చిట్టినయి తోయజలోచన సన్న్యసింతుఁ గో
రిక కలదేని, మానను హరివ్రత మాడ నబద్ధమెయ్యెడన్॥

మోహిని--పశూ! నృశంసా? స్త్రీవంచకా! బాలఘాతకా? ఏమిపలికితివి! నీమాటలు చక్కఁగ గమనింపను. పతియొకతూరి పలుకుము. వీనులార వినియెద.

రుక్మాంగదుఁడు—మోహినీ! నా ప్రతిన మరలవినఁగోరెదవా? అట్లైన వినుము.

("సకలభువనైకకర్త" అనుపద్యంబుచ్చరించును.)

మోహిని—రుక్మాంగదా! ఇంతటి సత్యహరిశ్చంద్రుఁడవా? అనృతంబు లాడవా?

రుక్మాంగదుఁడు—మోహినీ!

కం॥ వెఱవను యమదండమునకు,
వెఱవను హరిచక్రమునకు వెఱవను శస్త్రి!
గఱకంఠ శూలమునకును
వెఱచెద మృషలాడ హృదయవీథినిఁ గనుమా!

మోహిని—మానవనాథా! ఇట్టిమృషావచనంబులాడకు. ఒకతప్పు సవరింప వేయితప్పులుచేయకు.

రుక్మాంగదుఁడు—మానినీ! నీకేసందియమువలదు. సత్యపాశాబద్ధుఁడను నేనసత్యంబాడను ముమ్మాటికి నాడను.

మోహిని—(ఆలోచించి) కఠినాత్మా! పుట్టించి పెంచిన నీకు దయలేనిది నాకేల? ఏదీ నీ పుత్రునిశిరము నీచేతులార నీ ఖడ్గమున నాయెదుటఁ ద్రుంపుము. నీ తెంపుఁజూచెద.

రుక్మాంగదుఁడు—(హాయని నిశ్చేష్టతఁగూర్చుని మూర్ఛఁబడును).

సంధ్యావళి గా॥ { ఇంతీ! యోసరతా? వయోవాదము? నీ వీరీతి నాబాలునిన్
గొంతున్ గోయఁగఁగోరఁగాఁ దగునా? యోగొడ్రాల! ఛీ పాతకీ!

మోహిని { కాంతా! యన్నిటు దూరనేమి కత మీకాంతుండు నీపుత్రకున్
గొంతుం ద్రెంతునటంచుఁ బల్కెఁగద. నీకున్ వీనులున్ లేవఁటే?

సంధ్యావళి—జగజ్జాతా! ఎంతటి పాలుంతకారివే! భూకాంతుని స్వాంతమును జీకాకుఁబఱచి శిశుహంతవైతివిగదవే! గుడినుండిమే గుడిత్రాళ్లు గోయుచందాన మాయిల్లుచేరి మాయింటితనంబుఁ జెఱుపఁ బ్రయత్నించెదవే! గయ్యాళీ! నీవుగొడ్రాలవు. బిడ్డకుబ్బెటుఁగవు

కావున కటికగుండియవై కనుకందని పసిబాలుని యసువులార్ప నను బట్టితివి. నిష్కళంకమూర్తియగు నీభూవిభుని మన్ననకాదని వినయసంపన్నుని తనయుని కంఠంబుఁదెగ వేయుమని యడుగనగునా? చెఱుకుతియ్యనని వ్రేళ్ళతోనమలనగునా?

మోహిని—జగరాగా! తలపొగురా! మించిమాటలాడి రంతులొనరించెదవు? హనుమంతుని ముందరఁగుప్పిగంతులా? సుతుని గొంతైన ద్రుంతునని కంఠోక్తిగఁ బలుమారు నీప్రేమాలనే నీవిభుఁడే పలికెనుగదా! అపుడేలమిన్నకయుంటివి? నీనోటఁబురువు బట్టియుండెనా? కనియుండెనా? హెచ్చుమాటలాడకు నీతలపిచ్చిదించెదను సుమీ. హెచ్చరిక.

(ధర్మాంగదుని ప్రవేశము).

సంధ్యావళి—(తనయునిఁగౌఁగలించుకొని) ధర్మాంగదా! ఇపుడేలయిచ్చటికివచ్చితివి?

ధర్మాంగ—అమ్మా! ఇచట నేరగుచుండ నేమికారణమోయని చూడ వచ్చితి. (నేలంబడినతండ్రినిఁజూచి) అచ్చెరువంది.

క॥ నాతల్లీ! యిదియేమిటె?
నాతండ్రిటు బడియె నేల? నాకుఁ జెపుమా
యేతప్పుఁ జేసిరెవాఁడే
మాతని చిత్తంబుఁగలఁత నిమ్మనిధరణిన్॥

అమ్మా: నాయన్నమేల నాయన్నాయని నన్ను బలకరింపక చేరఁదీయక శిరంబుమూర్కొనక ముద్దిడక నేలపైఁబడినాడు? ఎవరేమొనర్చిరి?

సంధ్యావళి—(కన్నీరుదొరఁగుచు) నాయనా! నేనేమనిదెలుపుదు (అనుచు నేలఁగూర్చుండును)

ధర్మాంగదుఁడు—(స్వ) ఇదియేమిచిత్రము? నాతండ్రి నేల బడనేల? ఆకారణంబడిగిన మాత్రన నా తల్లి కన్నీరుమున్నీరుగా దొఱఁగుచు భూమిపైఁగూలఁబడనేల? (మోహినింజూచి) తల్లీ

కం॥ తల్లీ! యేమిదిచిత్రము
తల్లియుఁ దండ్రియును దుఃఖితప్తులునగుచున్
దల్లట మందఁగనేలా?
తెల్లంబుగఁ దెల్పుమమ్మ దీనికతంబున్॥

మోహిని—తనయా! ధర్మాంగదా: ఈవ్యసనవృత్తాంతంబు నేనేమని తెలుపుదు? నాకును వ్యాకులముగనున్నది.

ధర్మాంగదుఁడు—అమ్మా! మీరింతటివారైన నాగతియేమి?

మోహిని—నాయనా! బ్రహ్మమానసపుత్రినైన నేను వింధ్యాటవిని సంచరించుచుండ నీతండ్రి నన్నుఁ వరించి నన్నెప్పుడేగాని యెడఁబాయనని యాపంచాననుని యెదుట శపథంబుగావించి యిచటికిఁ దెచ్చెను నేఁడుహరివ్రతదినంబున నామందిరంబువదలి యిచటికి వచ్చెను. హరివ్రతమువదలి నామందిరంబునకు రమ్మని పిలువ నా సుతునైనఁ జంపెదను హరివ్రతము వదలనంటెను. సుతునిఁజంపుమని నేనడుగ నీకీత నేలపైవ్రాలెను తనయా: నీవినయవివేకంబులు జూచి నామనంబు కఱఁగుచున్నది ఇంకను నీవుబాలుఁడవు వృద్ధికిరాఁదగినవాఁడవు నిస్తులంబగు నైహికసుఖంబులింకానుసారంబుగ ననుభవింపఁదగినవాఁడవు బ్రదికియుండిన శుభములు బడయనగునని పెద్దలు వచించిరి. ఈ నీతండ్రి ముదిమదిఁదప్పి తనసుఖమునకై నీప్రాణంబులు దీయ సమకట్టెను నీవందులకు సమ్మతింపకయుంటివేని నీప్రాణంబులునిలుచు. ఇక సుఖంబులుదక్కు. సుఖానుభవము కొరకైగదా జనులింతగఁ బాటుపడియెదరు.

ధర్మాంగదుఁడు—తల్లీ! తనయున కేమి బోధించెదవు? పితృవాక్యోల్లంఘన నాకు హితమగునా? అది హితముగాదు.

ఉ॥ మానవదేహ మెత్తుచును, మాయవశీకృతుఁడై నరుండు, తాఁ
గానఁడు ప్రాక్కృతానుభవకష్టఫలంబు, భవిష్యదాపదల్,
జ్ఞానవిహీనతన్ బ్రకృతికర్మ సుఖంబులఁజిక్కి సౌఖ్యముల్
మానఁడు పాపకర్మమును మానసహర్షద మద్ది కావునన్॥

తల్లీ! మానవుఁడు దైవాధిష్టిత కర్మయోగంబున మాతృగర్భాంధకూపములఁజిక్కి బాల్య కౌమార కైశోరవయోజరావస్థలకున్ లోఁబడి సంసారావర్తగర్తంబున సుడివడుచు విత్తవయోరూప విద్యాబలంబుల నహంకరించి పయోదధిఘృతగ్రాసంబుల సమీరపూరితమైన తోలుతిత్తి బలెబలసి యంగనాసంగమాది భోగములుగోరి కామకేళీపరతంత్రుఁడై యకర్తవ్య కర్తవ్యతా విచారంబుల పీటంబుచ్చి మూలము వాడినతరువు నిలువెల్ల వాడినరీతి క్షీణించి యాధివ్యాధులకుసిక్కించి దేహమువీడి ఘోరనరకంబులంబడి తల్లడమందుచు మఱలఁగృతఫలానుభవమునకై పుడమిఁబుట్టుచు బాధపడుటకంటెను హరివాసరవ్రతరక్షణకై పితృవాక్యపరిపాలనంబు సేయుట శ్రేయస్సాధంబుగాదా! తల్లీ! నాప్రాణంబునకేనా వీరింతగఁజింతిల్లునది? ఇదియెంతటిపని (అనుచుఁదండ్రిఁజేరి) నాయనా! నీయనుంగుతనయుఁడు నీమోమువీక్షించుచు నీసుభాశురకలితాశీర్వచనంబునకెదురఁజూచుచు నిలిచినవాఁడు లెమ్ము, నీముద్దుకొమరునిఁ గన్నులారఁగనుము.

రుక్మాంగదుఁడు—(లేచి కన్నీరుగార్చుచు ధర్మాంగదునిఁ గౌఁగలించుకొని శిరముమూర్కొని) నాయనా! నీవేలయిచటికివచ్చితివి! నిన్నెవరురక్షించిరి?

ధర్మాంగదుఁడు—తండ్రీ! నాతల్లులిరువురు గట్టిగ వాదులాడుచుండిరి. కారణంబరయవచ్చితిని. నాతల్లి మోహినీదేవిచే నిజమెఱింగితి. తండ్రీ! సత్యవచోపరిపాలనం బొనరించి నిత్యసుఖంబులందుటకై యనిత్యంబైన నాశిరంబు ద్రుంచుటకుఁ జింతింప నేల?

రుక్మాంగదుఁడు—పుత్రకా! పున్నరకాటవీతరుకుఠారకా! బహుజన్మకృతదురితలవిత్రకా! నీశిరంబుఁ దఱుఁగ నే నెటువలతు? (అనుచుఁ గూర్చుండును)

మోహిని—ఓరీకుటిలాశయా! పెఱభామల మానముఁ దెంప నేర్తువు గాని నీసుతునికంఠంబు ద్రెంప నేరవు కాఁబోలు? నీకు సుతప్రేమ హెచ్చుగనున్నబో నన్నృతమాడితినని పలుకుము. ఆలశ్యంబునకుఁ గాలంబు లేదు లెమ్ము.

ధర్మాంగదుఁడు—తండ్రీ! వేదాంతవిదుఁడు, రుక్మాంగదుఁడని పడిసన్నఁగనిన నీవింతటి వ్యామోహవారిధిలో మునుంగనగునా! దృశ్యంబులైన యీ యైహికవ్యవహారసంబంధబాంధవ్యములు శాశ్వతములా?

క॥ ఈతతి సుతదారాప్త్యత
కే తరివై యనృతమాడ హేయము గాదే!
యేతతిని వెంటనంటిన
యాతత పాపిష్ఠకర్మఫలము లడపవ్వళకు॥

తండ్రీ! ఆలస్యంబువలదు. ఇదిగో నాశిరము. అదిగో నీకరవాలము. హరిచింతనాపరుఁడవై వైళమ్మెత్తుఁగుము.

రుక్మాంగదుఁడు—తండ్రీ! నే నేఁని యీపాపికరముల నీసుకుమారకంఠంబును నా వాడికరవారమునఁ ద్రుంతును? అయ్యో! శ్రీహరీ!

ఎంతటి దురిత వారిధిలోనను ద్రోసితివి? (నిశ్చలుండై యంతుక నిలుచును)

మోహిని — రుక్మాంగదా! ఆలస్యమేల? వైళమ్మె వాలమ్మున నీబాలుని శిరముత్తెఱుగుము. ఇదిగో కరవాలము (అనుచు గత్తి నిచ్చును)

రుక్మాంగదుఁడు — (కత్తినిఁ బారవైచి) మోహినీ! నన్నేలయీరీతి బాధించెదవు?

సీ॥ ఆపన్నసత్వయౌ యతివ నాలోకించి పుమపత్య పుణ్యంబుఁ బొందనలరి
పాదుగుళ్ళలోనున్న పుత్రుని వీక్షించి ముద్దుపల్కులు విని మోదమంది
చిన్నినవ్వులు నవ్వు చిరుతనిరీక్షించి ముచ్చటలనిధిలోన మునిఁగితేలి
వినయవినీతుని తనయునిఁ గన్నులఁ గాంచి సర్వస్వమందంచు సంతసించె

గీ॥ పుత్రకళత్రుని మానసనీమ నిలిపి
తనియుదురు సర్వమనుజాళి ధరను గాద?
తనయుకంఠముఁ గటిపనిధర్మ మౌని
తలఁగ నగు నెటు? తరుణి! యీతలఁపు వలదు॥

కోమలీ! నాకులభవనస్తంభము గదా యీ ముద్దుకుమారుఁడు! భామా! నాజరాభారంబుఁ బోకార్చు సుధామాత్ర గదా యీసుతుఁడు? వనితా: బహుకాలాగత పితౄణబంధ విమోచనధనఖని గదా యీతనయుఁడు? పూఁబోణీ! పున్నామ నరకమునుండి మాతాపితృలనుదరింపఁజేయు పుణ్యఫలాకారంబు గదా యీపుత్రుఁడు? మానినీ! యిట్టిపుత్రునిఁ జంపుఁ దలంపు నీకేల గలిగె? వలదీతలంపు నాకును. అళినీలాలకా: సంతోషజలరాశి వీచికలఁ దలిదండ్రులఁ దేలించు బాలకుని వంశపాలకుని యముని పాలికిఁ బంపుమనియెదవు? నీకు నోరెటులాడెను? నీవిటు పలుకకుము. నావంశదీపమార్పకుము, వనజాయ

తనయునా: దేవతా వితానమునకు ముదము తానము సంతానంబు బలె జనవితానమునకు సంతానము సంతోషస్థానముగదా! వాలు ని ప్రాణంబులు రక్షింపుము.

మోహిని—అసత్యవాదీ! నీవిపరీతచర్యలుగంటిని. నీమనంబున నొకటి, ఆడునది వేఱొకటి, జేయునది మఱియొకటి ఇట్టివారుగదా వైభవమదాంధులగు భూవిభులు. ఇట్టివారు రాజులనికదా “రాజ్యాంతేనరకంధృవం” అనిపెద్దలాడిరి. రుక్మాంగదా! ఇంతగనీకుఁ బుత్రవాత్సల్యముఁగలదేని యసత్యంబులాడితివని పలికి పుత్రునిఁ బోషింపుము.

ధర్మాంగదుఁడు—(తలవంచుకొని వ్యసనమునఁగూర్చున్న తండ్రినిఁ జూచి జనకా! ఈవ్యసనంబు మానుము. ధైర్యముఁబూనుము.

మ॥ అనఘా! యచ్యుతభక్తియన్ శరముచే వ్యామోహపాశంబునన్
మునుముట్టింపుమ, సత్యవాగ్విభవసమ్మోదాత్ముఁడై మాన్యుఁడై
తనయున్ద్రుంపుమ, సత్యకీర్తి జగతిన్ దధ్యంబుగా నిల్పుమా,
కనుమా యారవిచంద్రతారకముగాఁ గళ్యాణసౌభాగ్యమున్॥

జనకా! వలదీ చిత్తవైకల్యము. వైళమ్మె లెమ్ము కరవాలమ్ము గొమ్ము (అనుచుఁగరవాలమిచ్చును).

రుక్మాంగదుఁడు—(రుక్మాంగదుఁడు కత్తి పాఱవైచును)

మోహిని—(రుక్మాంగదునిఁజూచి) సత్యహరిశ్చంద్రా! నీసత్యవాగ్ధోరిణిఁ గంటిని. ఇఁకనేఁబోయివచ్చెద. అసత్యవాదులలో రుక్మాంగదుఁడగ్రేసరుఁడని జగతిని నీనామము శాశ్వతముగ నిలుచుఁగాత. (అనుచువెళ్లు దానిబలె రెండడుగులు వెనుకకునిడును)

రుక్మాంగదుఁడు—(దిగ్గునలేచి కేలుఁబట్టిదివిచి నిలువంజేసి) హా! దైవమా!

సీ॥ కటకటా! నాకంఠ కాలపాశములయ్యె కాంత వినూతన కాయరుచులు
హరి హరీ! ప్రాణాప హారవిషంబయ్యె హరిమధ్యరుచికలితాంగవల్లి
అక్కటా! శిరముపై నశనిపాతంబయ్యె నావర్తనతనాభి యనుఁగుఁబలుకు
దుర్భరదుర్వార దుష్ప్రసహంబయ్యె విమలలోలాపాంగ వీక్షణములు॥

గీ॥ నారికానేరదిది మహామారి ధరను
నాతికానేరదిది మహా భూతి మకట
దయితకానేరదిది దొడ్డ దయ్యమయ్యె
ఁజెడితినన్నిట నీచెలి చెలిమిఁజేసి॥

అకటకటా! ఈకుటిలాలక యింతటికటికగుండియయని తెలియనైతిని. అయ్యో! ఈకలకంఠకంఠి నా బహిఃప్రాణంబైన బాలుకంఠమునకు నకాలకాలపాశంబుగఁ బరిణమించెనుగదా? ఈదుర్వర్తి యగునాతి నాకామితపారిజాతంబయిన సుతునకు శిరోనిర్ఘాతపాతమై పరిథవిల్లెనుగదా: హా! ఈకోమలగాత్రి నాపుత్రప్రాణాపహారిణియగు గాళరాత్రిగదా: ఈకాలాహివేణి నాబాలునకుగళబద్ధోగ్రకాలాహి యయ్యెనుగదా? ఈయుడురాజవదన యురుమనిపిడుగై నాకొమరుని శిరముపైఁ బడియెనుగదా! ఉడుగనికార్చిచ్చయి యీచిఱుతనుగాల్చ నెంచెనుగదా! ఈశాతోదరివాక్తతి, యమృతపూరిత వర్ణతతియని యెంచితినిగాని చక్కెరపూతపూసిన విషంబని తెలియనైతిని. ఈమత్తకాశిని చిత్తము, శిరీషకుసుమంబునకంటె మెత్తనని యెన్నితినిగాని వెన్నమెత్తిన పాషాణంబని యెఱుంగనైతిని. ఈచెలువ తళుకుబెళుకులు, విమోహానురాగ అతలనియెంచితినిగాని నన్నుగట్టుటకుఁదెచ్చిన రత్నఖచితసువర్ణశృంఖలములని కాననైతిని. ఈయలివేణి, మండూకస్వన ఫణిగాని పూఁబోణిగాదు. ఈచెలి, మేకవన్నెపులిగాని నామేలుగోరెడి యాలు

గాదు. ఈమధుకరచికుర, నాశీలక్ష్మాధరవజ్రధార. ఈహారిణీలని భాలకజాల, దయాజలధి బాడబజ్వాలయయి నాకులపాలకుని బాలకునివ్యాకుల జలధిలోముంచెనుగదా. ఈయువతీలలామ మృషాభిమానమదహింసాజననసీమగాని స్వాభావికభామగాదు. ఈకలాపికలాపకుంతల నాపురాకృత సుకృతసారంగ శార్దూలగాని నాసుఖాలవాలమైన గుణజాలగాదు. ఈకుంభికుంభోపమకుచకుంభ, దంభాకారముక్ బూనిన యాప్రళయకాలాభీల భైరవమూర్తియై, యీకోమలమూర్తిని నాసుతుని మృతికినెదరుఁజూచెను. ఈలలితచంపకకుసుమసమవిలాసనాసవేసం బావిలయకాలాత్యంతకుపితాంతకుఁడుబూని నాసన్నిధిఁ బిలిచెను. ఈవిద్రుమారుణాధరరూపంబునంద కటా! యాదక్షయజ్ఞధ్వంసనాకుతూహలవీరావేశవీరభద్రవిగ్రహంబవతరించి నా కుమారవిగ్రహంబును రూపుమాపెడు. ఈయండజరాజగమన నాకనుపండువవ్వైయుండునని యెంచితినిగాని నాకుఁ గుండెతల్లడమగునని తలఁపనైతిని. ఈవినిర్మలదర్పణకపోల నాసుఖాలవాలమగునని తలఁచితినిగాని నాపసిబాలుని కంఠమునకు గాలమగునని యెంచనైతిని. ఈయంసగమన నాయలసటకు నమృతకలశమగునని తెలిసితినిగాని నాకంటికి నలుసగునని యెఱుంగనైతి. ఈమచ్చేకంటి నాసచ్చరితములకుఁ దోడగునని యుంటినిగాని నాపచ్చడంబునఁ జిచ్చగునని యెన్నవైతిని. ఈదుశ్చరిత నాకుఁ దుశ్చికిత్సంబగువ్యాధియయ్యె. ఈజడజానన నాసుఖార్ణవ బడబానలంబాయె. ఈయురగవేణి నాపరిధానాంతర్లీన మహోరగమయ్యె. దైవమా! పాపిదైవమా! నేనెటుల నాకరములెటుల- నాపాడుకరములెటుల- యిచ్చట- ముద్దుముచ్చట లఁబెంచెడు తల్లియెదుట- యీ నాకుమారుని- సుకుమారుని- మారసమాకారుని- నాకరవారమున- పీరవైరివారప్రాణాపహార

కరమగుకరవారమునఁ ద్రుంతును? ఎటులజీవింతును? అయ్యో! జీవమా! నీవేలపాషాణంబుబలె- భద్రమున నామేననిలిచితివి? పో వేల? (అనుచుఁగూర్చుండును).

మోహిని—ఓరీ? కుటిలాత్మకా: ఆకటిపనితీరినవెనుక నళులు సుమములను తుచ్ఛముగఁజూచినభంగి నీకెలసముతీరెంని నన్నుబలువిధముల తుచ్ఛముగమాటలాడితివి. అమృతముగ్రోలిన నోటనే విషముగ్రోలితివి ఛీ, దురాత్మా!

చం॥ కుటిలతఁగూడుగాఁకుడుచు కుంభినినేతవునీకు సత్యవా
క్పటిమకుటిల్లునెట్టు? ధరఁగుక్కుట మెట్టుమయూరమౌ, నయో?
కటికలధర్మమూనుచును గర్భలమావముఁ దెంపఁజూచు నీ
కెటులలభించు నక్కటక? మేలవిచారము చాలుఁలెమ్మిఁకన్ ॥

ఓరీ? తప్పుడుబాసలుచేసి నాకన్యాత్వదూషణంబొనరించిన వానికి ధర్మాధర్మసూత్రంబులు దెలియుటెటుల?

సంధ్యావళి—తల్లీ!నీవేల యింతటి కఠినతఁబూనితివి? ఈనాతనయుఁడు నీతనయుఁడుగాడా? మనయుభయుల వంశము నిలుపువాఁడుకాడా? ఆపసిబాలునిపైన నీకింతకసియేల? వాఁడునీకేమంతొనర్చెను?

సీ॥ దాసినై నీసేవఁ జేసినేమనియెదఁబుత్రబిక్షమొసంగి ప్రోవుమమ్మ
కరములమోడ్చెదఁ గమలాయతాక్షిరో పుత్రబిక్షమొసంగి ప్రోవుమమ్మ
ఒడియొడ్డికడుభక్తి జడజాక్షి వేఁడెదఁబుత్రభిక్షమొసంగి ప్రోవుమమ్మ
అడుగులఁబడియెద నతివరో దయఁబూని పుత్రబిక్షమొసంగి ప్రోవుమమ్మ॥

గీ॥ ముదిత నీకీదజాఁగిలి మ్రొక్కెదెద
పుత్రబిక్ష మొసంగుచుఁ బ్రోవుమమ్మ
దిక్కులేదిఁకనినుఁ దప్ప దీననైతిఁ
బుత్రబిక్ష మొసంగుచుఁ బ్రోవుమమ్మ॥

(అనుచుఁ గన్నీరువిడుచుచు మోహినీ పదములపైఁబడును)

మోహిని—(కాళ్ళతో విసరితన్ని) మాయురే మాయలాడీ! ఔనే వగలాడీ! తగవునకువచ్చి జగరాగాయని కన్నకూతలాడి దూషించి యదేనోటితో నిపుడునన్ను భూషించెదవా! పుత్రభిక్షనీకొసఁగెడువాఁడు నీమగఁడు. ఆతనిని వేఁడికొనుము (రుక్మాంగదునింజూచి) కుటిలాశయా: కన్నీరుగార్చుచు వృథాకలహంబులు బెంచుచుఁ గాలంబుఁగడపఁ జూచెదవా! మంచినేర్పరివి! ఇట్టియేడ్పుఁగోలు సత్యవాక్పరిపాలనము శ్రేయోభివృద్ధికిఁ గారణంబుగాదు. ఈ గయ్యాళి సంధ్యావళి నాంకాళ్ళంటి నాయాంయువుతగ్గించెను. మిగత నీభార్యలువచ్చి నాగొంతుపిసుకుదు రేమోయని భయమయ్యెడి, నేఁబోయివచ్చెద.

సంధ్యావళి—పాణనాథా! ఈ మోహినీ చర్యలు లోకసామాన్య మానినీ చర్యలకు విపర్యయముగానున్నవి. ఇదినీమానసంబుశోధింప నవతరించిన యవతారకామినిగాని సహజమానినికాదు. కావున ధైర్యమూని కాఁదగిన కార్యంబుఁగావింపుము లెమ్ము

ధర్మాంగదుఁడు—జనకా! ఈకరవాలమ్ముగొమ్ము నాశిరమ్మునిశ్చలచిత్తుఁడవయి ద్రుంపుము. జడియవలదు,

రుక్మాంగదుఁడు—(లేచి కన్నీరుతుడుచుకొని కత్తిచేతనంది నిమీలిత నేత్రుఁడై)

ఉ॥ పక్షివరాశ్వ. దీనజనపక్ష, ఖలావళిశిక్ష, యక్షయా,
కక్షిగతప్రపంచ, వరకుంభివరప్రద. రాక్షసాంతకా
రక్షితలోకపాల, మునిరాడ్గతిమోక్షద. నిత్య, వారిజా
క్షణ, యక్షరాత్మ, భజియింతునుతింతు! రఘూపతీనినుఁ॥

(ధర్మాంగదునిఁజూచి) తనయా! వినయవిధేయా! సుగుణసముదయా! నిశ్చలమానసుఁడవై నిలువుము హరిస్మరణచేయుము కటికలాఁగటికమైన నీతండ్రి నీకంఠముద్రుంచెడు.

ధర్మాంగ.—తండ్రీ వెఱవకుము. ఈశిరముఁదెగనఱకుము.

ఉ॥ ఓపరమాత్మ, తాపసకులోత్తమచిత్తనివాస. మోక్షవి
ద్యాపరిశోభితాంగ! యమరారి విజృంభణభంగ, దీనసం
తాపనివారకా! భుజగతల్పక! ముక్తిరమాధినాయకా!
నీపదదాసుఁగాఁగొనుమ నీరజలోచన! నిన్నునమ్మితిన్॥

(అనుచుఁగేల్మోగిచి) శిరమువంచును.

రుక్మాంగదుఁడు—(కరవాలమెత్తి ధర్మాంగదుని కంఠముపై వ్రేయఁబూనును)

మోహిని—(రుక్మాంగదుని కేల్పట్టి) పిచ్చిరాజా! అరకాసుఁజేయని హరివాసరమునకై సుగుణాకరుని కొమారుని శిరముఁదఱుఁగఁగరవాలమెత్తెదవా? ఇనుపములకుఁగాను మేడఁగాల్చెదవా? పరోక్షంబునఁగలుగు సుఖంబతిసందియంబు. ప్రత్యక్షంబునఁగలుగు పుత్రఘాతకదోషంబు సిద్ధంబు. వారిదము నీరునమ్మి చెరువునీరు వెలిఁజల్లుదురా? అపుత్రస్యగతిర్నాస్తి యను ప్రశస్తవచనంబు నీవుపినవా? ఏలయిట్టిదురితంబునకు లొగ్గెదవు? హరివ్రతము మానుము నీపుత్రుని దక్కించికొనుము.

రుక్మాంగదుఁడు—మోహినీ! దుర్గుణగణవాహినీ! నీమాటలు చాలింపుము.

ఉ॥ తాతవశంబుగాద తనితాతతరంబునుగాదు, మానినీ!
నీతరమా నాప్రతిన నీఱొనరింపఁగఁ? జాలుఁజాలునీ
చేతలు. శ్రీహరివ్రతముఁజేయక మానను, పుత్రుకంఠముం
గాతశరాళికిన్ బలి ప్రశస్తముగా నిడఁదప్ప నిచ్చటన్॥

కుటిలాలకా? మాటలాడకు నేదృఢప్రతిజ్ఞుఁడను నాప్రతినమాన్ప నెవరితరంబునుగాదు.

(అనుచరుఁగరవాలమెత్తి ధర్మాంగదుని శిరముపై వేయనది సుమహారంబై ధర్మాంగముని కంఠభూషణమగును).

(విష్ణు ప్రత్యక్షమై)

ఉ॥ మెచ్చితి నీదృఢవ్రతమును మెచ్చితి నీవ్రతదీక్ష, భూపతీ!
మెచ్చితి నీదుపావనత మెచ్చితి నీబుధమార్గవర్తనల్
సచ్చరితా! నిరంతర యశంబొనఁగూడెను నీకునిద్ధరన్
నిచ్చలువిష్ణు భక్తతతి నీవుశిరోమణివై వెలుంగుమా॥

(అందఱు నమస్కరింతురు)

మోహిని—(నమస్కరించి)

మ॥ అజరుద్రామర దేవవందితపదా! యామ్నాయ శబ్దాంగదా!
యజునిన్ మానసపుత్రి నే నతనివాక్యంబాచరింపంగ నీ
రజనేత్రా! మహా నీ మహామహునినాంతే బాధలన్ బెట్టితిన్
వృజనాబ్ధిన్ బడిమున్గితిన్ మురహరీ! పీతాఘునన్ జేయుమా॥

మహానుభావా! దేవా! నేనొనర్చిన దోషంబెటుమానునో తెలియదు. ఎటులననురక్షించెదవో యదినీభారము,

శ్రీహరి—మోహినీ! ఈరుక్మాంగదుని హరివాసరవ్రతదీక్ష వసుంధరయందు శాశ్వతంబుగనిలిపిన కీర్తికి నీవుపాత్రురాలవైతివి. ఇందునుండి నీకేపాపంబునురాదు. ఈవ్రతంబాచరించువారు ద్వాదశి దినంబున పాలుమాలి పగలుపరుండినచో వారివ్రతఫలంబు నీవందుదువు సందియంబులేదు. ఇదినావరము.

(రుక్మాంగదునిఁజూచి) రుక్మాంగదా! నీవ్రతచరిత్ర యతిపవిత్రమై యీధాత్రి నాచంద్రార్కస్థాయిగ నిలుచును. నీకుఁగైవల్యంబిచ్చెద. నీపుత్రుఁడతిపుణ్యాత్ముఁడు వానికిన్ రాజ్యపట్టంబుగట్టుము

ఈసతి సంధ్యావళి పతివ్రతాశిరోమణియని భువిఁబ్రసిద్ధిఁగాంచి మోక్షపదవినందు. నేఁబోయివచ్చెద.

రుక్మాంగదుఁడు— శ్రీహరీ! హృతాఖిలభవఖేదమ్ములు ఆత్మవిద్యాప్రమోదమ్ములు సంసారపాశవిచ్ఛేదమ్ములు సాధులోక సంవాదమ్ములు విదూరితసుపర్వానీకవిషాదమ్ములు ఆమ్నాయత్రయీవినోదమ్ములు మునిజనాహ్లాదమ్ములునగు మీపాదమ్ములకు వందనంబాచరించెద. నిగమస్తుతపాదా! మనుజునకు ముక్తికంటె నిత్యానందపదవివేఱొద్దియును లేదు. అట్టియానందపదవి నేనందితి ధన్యుఁడనైతి. భక్తపాలా! కృపాలా! గోపాలా! ఈబాలుని పరిపాలనచేయుభారంబునీయది.

ఉ॥ పావనజీవనంబిడుచు బాలునిపాలనచేయుమా హరీ!
భావమునందు నిష్కపటభక్తి స్మరింతును నీపదంబులన్
కేవలదైన్యవృత్తిని నకించనరక్షణశీల! యాత్మవి
ద్యావిభవాశ్రయా! వరదయామయ! మానిహృదంబుజాలయా॥

(అనుచుఁ బునర్వందనమ్ములిడును)

శ్రీహరీ—రుక్మాంగదా! నీకేసందియమునువలదు. ఈబాలుఁడు హరిభక్తుఁడై నాపరిపాలనయందుండు మీకెల్లరకు శుభమగుఁగాత.

మంగళము. పాట.



శ్రీరామజయము.

పాటలు.

(ఈక్రింది పాటను నాందిపద్యము ముగిసినదా పాడవలెను.)

పాట॥ ౧॥

నాటిరాగం—రూపకతాళము.

పాహిమాం - గౌరీలోల ॥ పాహి ॥

ఈశ్వరుండ - నీవు - భజన - సాటించయనుచు - సెలవిమ్మతి

మోక్షదాతవు - నిచ్చి - నేగ - రక్షించు శాంభవీలోల ॥పాహి॥ ౧॥

మునములతోడ - మొదలు భజన - సదయుఁలొనిన్ను వేడిన.

మదిని దిగులు బాపుము - గౌరి - హృదయలోల త్రిజగము నేలగ ॥పాహి॥ ౨॥

(మొదటిపుట కుష్ఠాంగమందే క్రిందిపాటపాడుచు ప్రవేశించును.)

పాట॥ ౨॥

కమాజురాగం—ఏకతాళం.

జ్ఞానసాగరనిలయదా - శుభదా - సురపాలనమోదా - వరదద ॥జ్ఞాన॥పల్లవి॥

వినుతజనవిధానా - విశ్వభావనా - గుణపాలనా - జనార్దనా,

శ్రీనాథనా - మానావనా ॥జ్ఞాన॥౧॥

నిగమవినుతపాదా - నిష్కళంకదా - మదిగోరదా - ఆరోగ్యదా

ముక్తిప్రదా - బ్రోవు - సదా ॥జ్ఞాన॥ ౨॥

(6 వ, పుటయందు "విశ్వావసుఁడు" ఇదినా గ్రహచారబలము)

(అనుచోట యీక్రింది పాటపాడనగు.)

పాట॥ 3॥

కల్యాణిరాగం—చాపుతాళం.

తాముడిశటులారా - శాపిశిధరనేను - శర్మప్రోచి - నన్నుగాంచుడు ॥పల్ల॥

అంతేలి-నమ్మమీరు లోలానైయాద్యగ-ఆహా-మీబాధాలు - వలదు చేయువారు॥ తా॥౧॥

ఇదుభుతి నమ్మమీరు-వేదేద ననిదు-లోలానై-[illegible] - వలదు చేయువారు॥ తాము॥౨॥

(9 వ, పుటలో "[illegible] సీయదీనము [illegible]")

(అష్టాంగమందు కప్పినతోడనే - యీక్రింది [illegible])

౯-వ, పాట॥

రాగమాలిక — [illegible] తాళము.

కల్యాణిరాగ్రా - యదురాధ [illegible] [illegible]
నేవకుల [illegible] [illegible] ॥పల్లవి॥

[illegible] - మాటలాడి - నీతటులిగతి
చోరుడనీ - తేరినమ్మ [illegible] - [illegible] కల్యా॥౧॥

[illegible] - మనసేను - ఓనరించు - కర్మఫల్లమ్మిది
[illegible] నేను - [illegible] కల్యా॥౨॥

[illegible] - [illegible] - [illegible]
[illegible] - [illegible] - చోరూడనీ - మొన్న రాలితి ॥ కల్యా॥౩॥

(10-వ పుటలో "చాకలదగ్గను - దర్శికనిదైలాగు" దగ్గదు)
("ఏమి పాడుగుడిలో ఏలపడితివే" బసకు వెళ్లుము.)
(అనుచోట ఈ క్రిందిపాటను పాడనగు.)

౧౦-వ, పాట॥

హిందుస్థానితోడిరాగం — త్రిశ్రగతి — ఏకతాళము.

పల్లవి॥ [illegible] - లేవెంటకనుకలములైలనె - గానీపడగ నేలనె -
గుడిచేరాగాచూపా - చలముయేలనె ॥౧॥

పల్లవి॥ పోర - పోర - పోర - పదర - పొందువదలరా - నాదుపొందువదలరా ఓరీ
పొందువదలరా - ఇందు - నేను పొందియుండు పొందువదలరా ॥౧॥

పల్లవి॥ కలములైల - పలమనీకు - కలువతనేమిక - ఓసీ - కలువతనమికా
కులువ - తనము - వలదునీకు - చెలువరాయికా ॥౨॥

పల్లవి॥ మారితోనపోరలేను - చేరరానురా ఓరీ చేరరానురా
[illegible] - కూతలాడలేను - కదలుమాయికా ॥౨॥

(12-వ పుటలో దర్శినిది తెలుసుకొని మాటలాడుము)
([illegible] అనుచోట యీ క్రిందిరైలాగు పాడనగు.)

[illegible]

[illegible] తాళము.

పల్లవి॥ [illegible]

పల్లవి॥ [illegible]

హారత్ను॥ సా త్తిద్ది పెండ్లికేసినాను.

మద్గడు॥ మీనేత నేను [illegible]

మద్గి॥ నేను [illegible]

హారత్ను॥ పొట్టనేమ తినదవేతిండి.

మద్గడు॥ మీనుంచి కష్టమొచ్చిందంటె - [illegible]

(17-వ, పుటయందు "నారదుడు" యాక్రిందిపాటపాడుచు)

(ప్రవేశించును)

౭-వ, పాట॥

మాండ్ రాగం—ఆదితాళము.

నారాయణ కేశవా - మురారిహరి - మురారిహరి

మురారిహరిహరి - మురారిహరి ॥ నారాయణ॥ పల్లవి॥

వారాధిశయనాసీ - నామాము నెన్నెదర

వారిజనయనసద కరుణగాంచుమీ ॥నా॥౧॥

(20-వ పుటయందు "నారదుడు నేబోయివచ్చెద" యనిన)

(తోడనే రుక్మాంగదుడు యాక్రిందిపాటపాడనగు)

౮-వ పాట॥

హిందూస్థాని కాపిరాగము—ఆదితాళము.

మదమందితి మదినేడు చాలా నీదు దివ్యచరితమును - వినుచు॥ ముద॥ పల్లవి॥

భూరి పుణ్యమీవ్రతము - సలుపా, ఘోర పాపము లెల్లనణంగు

ధారుణియెల్లర - ధర్మసహితముగ, నీరజనేత్రుని - నిరతభక్తిని ॥ ముద ॥౧॥

(28-వ పుటలో "మోహిని" తండ్రి అని యాక్రిందిపాటపాడనగు)

౯-వ పాట॥

బిలహరిరాగం—ఆదితాళం.

శ్రీహరివ్రతమును - [illegible]

గోవ్రతము మానుచు - ఉపనిషదలను॥ పల్లవి॥

భూపతివ్రతమును - నా పుటనులకము

[illegible] - అనీమది - దోషదినావము ॥భూ॥౧॥

(3?-వ పుటలో "రాగేశ్వరుడు" యాక్రిందిపాట పాడుచు ప్రవేశించును)

౧౦-వ పాట

బేహాగురాగం—రూపకతాళం.

[illegible] అలనగాననము - దానబంధి [illegible] పల్లవి॥
[illegible] - భవభవాదాని - సారమాగననాథా
[illegible] ॥పల్లవి॥ ౧॥

(39-వ పుటలో "యోగీశ్వరుడు" ఈ క్రిందిపాట పాడుచు ప్రవేశించును.)

౧౧-వ పాట॥

గౌరీమనోహరిరాగం—ఆదితాళం.

పావనీశభీ - బ్రోవుమా [illegible] ॥పా॥
సారహీనసంసారమును బాసీ - జేరాయటివినీ - జేరె ఘోరవనారి ॥పా॥ ౧॥
కంజలోచనా - కాంచమానమునా - పంచశరుడుతా - బెంచుగాదెబాధ ॥పా॥ ౨॥
ధామసన్నిధి - పాదములుమాని - ప్రాజ్ఞులనిరిగా - నేరుమును బూనీ ॥పా॥ ౩॥

(40-వ పుటలో "సంధ్యావళి" రాదిగ్భమాము ప్రవేశించిన)

(సముచితముగ - ఈ క్రిందిపాట పాడనగు.)

౧౨-వ పాట

బేహాగురాగం—రూపకతాళం.

భయహర [illegible] - [illegible] ప్రాణేశ వేడుదానను ॥భయ॥ పల్లవి॥
ప్రాణపతి - మీ ప్రయాణము - నేనుదలచితి
కరము - తెల్పగోరితి ॥భయ॥ ౧॥
[illegible] - కారణంబును - దాపకలదె నా
దాపనలేక - సృపబూని తెల్పగోరితి ॥భయ॥ ౨॥

(41-వ పుటలో "రుక్మాంగదుడు" ప్రయాణమైవిని ఆని)

(చెప్పినదె "సంధ్యావళి" ఈ క్రిందిపాటపాడనగు)

౧౩-వ పాట॥

హిందూస్థానితోడి—ఏకతాళం.

[illegible] పల్లవి॥
[illegible] ॥పా॥ ౧॥
[illegible] ॥పా॥ ౨॥
[illegible] ॥పా॥ ౩॥

(42-వ పుటలో సంధ్యావందనము చేయుచున్నాను అని చెప్పినపిదప) [illegible]
(రుక్మాంగదుడు ఈక్రింది పాట పాడవలెను.)

౧౪-వ పాట॥

శంకరాభరణరాగము—రూపకతాళము.

సరసీజదళ - నయనా - సారసాంగనను నే - గానము [illegible]
నారీ - ధర - సుకుమారి - ననుగూడక - ఘనుని నేనువిడక [illegible]
ననువిడిచి పోనిచేర వేడెద - నానయములరహ్మ సరస - మానవతిను [illegible]

(45-వ పుటలో "మోహిని" ప్రవేశించి ఈక్రింది పాటపాడవలెను.)

౧౫-వ పాట॥

శంకరాభరణము—రూపకతాళము.

తాళజాలను మారుబారి నేసినటంబునన్
సుందరాకారులనన్ను బ్రోచ జేసెదుగా ॥తాళ॥ ౧॥
రాజసూని గాత్రము గాంచుము నే కన్నులారగన్
గోరుకమునా - కంగు కేసుల గాత్రముందేల్చునా ॥తాళ॥ ౨॥
మల్లెపువ్వుల మాలి మొగ్గల మదినిగలవాడున్
తాళజాలా - తాపమునే - తాళ - నేనికా ॥తాళ॥ ౩॥

(47-వ పుటలో "రుక్మాంగదుడు" ప్రవేశించి ఈక్రిందిపాటలుపాడవలెను)

౧౬-వ పాట॥

కల్యాణిరాగం—రూపకతాళం.

కంటినిందు - కుంటునిల్లుని - కన్యకామణి - రమణి ॥కంటి॥
కామాంకుగశ్రమ గాయను - కన్నులాలరు కాంచనాంగిని ॥కంటి॥ ౧॥
చంద్రభానితులకటము - చారుచంద్రికా విలాసము -
సారసారసమాధుని ధ్యానము - సలుపు కాంతను గాంచుభాగ్యము ॥కంటి॥ ౨॥

౧౭-వ పాట॥

బిలహరిరాగము—రూపకతాళము.

[illegible]
[illegible]
[illegible]

(48-వ పుట - "రుక్మాంగదుడు [illegible]
(మోహినిని) [illegible] ఈక్రింది పాట [illegible])

౧౮-పాట।

[illegible]రాగము - ఆదితాళము.

[illegible] - [illegible] శ్రీ [illegible]
[illegible] - [illegible]గాంచుమి । [illegible] । ౧ -
[illegible] - [illegible] - [illegible] - [illegible]
[illegible] - [illegible] । [illegible] । ౨ ।

(50-వ పుటలో - [illegible] భూపాలుడు [illegible])
(అనుచోట ఈ క్రింది పాటపాడవలెను.)

౧౯-వ పాట।

మోహనరాగం - రూపకతాళము.

భూపతి[illegible] - [illegible] - భూరి[illegible] - [illegible] -
నెయ్యమిగను । భూప । పల్లవి ।

[illegible] - [illegible] - [illegible] - [illegible]
[illegible] గడవుదాన [illegible] । భూప । ౧ ।

[illegible] - [illegible] - [illegible] - [illegible]దాన
[illegible] - [illegible] - [illegible] । భూప । ౨ ।

(51-వ పుటలో " మోహినీ రుక్మాంగదుడు " రుక్మాంగదుడు దుఃఖించుచు,
(లో [illegible]నుచోట - ఈ దైలాగుపాడవలెను.)

౨౦-వ పాట।

హంసధ్వనిరాగము ఆదితాళము.

రుక్మాం। [illegible] - [illegible] । పల్లవి ।
[illegible] - [illegible] - [illegible] - [illegible] సాలయుచు [illegible] । [illegible] । ౧ ।

మోహి। [illegible] - [illegible] । పల్లవి ।
[illegible] - [illegible] - [illegible] - [illegible]

రుక్మాం। [illegible] - [illegible]
[illegible] । ౨ ।

మోహి। [illegible]
[illegible] । ౨ ।

చర॥ మారుడు - కలతలిడుచు - కాఠింపగా - ఘరామనిబుగగా
భామిని - మార్పునేవము - మారిమిగా గలంచె - శ్లేశా
కోరిన కోరికలారగ ॥చానా॥ 3॥

మోహి॥ భూపాల - పురుషులనడి కాకోటి - కలికాపుమేపుగా
బాధగ - పాపకోటులు - పార్థివాపలజి [illegible]
[illegible] - [illegible] ॥[illegible]॥ 3॥

(58-వ పుటలో "రుక్మాంగదుడు" [illegible])

(అనుచోట మోహిని ఈక్రిందపాట పాడవలెను.)

౨౧-వ పాట॥

మాలకంస్ రాగం—త్రిశ్రగతితాళం.

మోహనాంగా నాడు - ముదాముగనే - మానసాము చాలా॥
ముదాముగనే - మానసాము చాలా॥
ఇహలోకా సౌఖ్యమాయెఁ ముదాముగనే మానసాముచాల ॥౧॥
మీరకునీమాటలను - సారసనేత్ర - చారుతరా - సార్వా ముదమ్ముగనూ -
వినుమనవి - అనామయ - మీరకువచనము, మనమున - మానధనా - లాలింపుము
లోలాధికలీలా, ముదాముగనే॥ మానసాముచాలా॥ ౨॥

((58-వ, పుటలో మోహిని భూకాంతుసిగూడెద అనుచోట)
(ఈక్రిందిపాట పాడనగు.)

౨౨-వ పాట॥

బిలహరి రాగం—త్రిశ్రగతితాళం.

మా పెదనా సాహసము - బాపెదనూ - ఖార్యవతము -
కానికాని - కార్యములా - క్షదపడగను జేయుడునూ ॥మాపె॥ ౧॥
మీరిన గారురథాశ్వి - కాదైధనా కోర్కెదీర
తీరుచేరి - మారుకేళి - గోరెదనాతిమీతిర ॥మాపె॥ ౨॥
తీరుని - మానసంబును - నీవ్చెదనాదిక్కుచేరా
భూరిధైర్యసారమల్ల - పీల్చెదనాక [illegible] ॥మాపెదు॥ ౩॥

(59-వ పుటలో, [illegible] - [illegible]
([illegible] అనుచోట ఈక్రిందిపాట [illegible].)

౨౩ - వ పాట

శంకరాభరణము — ఏకతాళము.

శరణు శరణు [illegible] - [illegible] ॥

[illegible] - [illegible] - [illegible] ॥ పల్లవి ॥

[illegible] - [illegible] పాలనా - [illegible] - [illegible] -

[illegible] - [illegible] - [illegible] - [illegible] ॥ శరణు ॥ ౧ ॥

64 - వ పుటలో (మోహిని నిద్రలేచినను [illegible])

(ఈ క్రిందిపాట పాడనగు.)

౨౪ - వ పాట

భూనేత నను విడిపోయెను గా - ఆనాటి నుడి [illegible] - ఆయెను గా ॥ పల్లవి ॥

మానాథ [illegible] - మానీ భూనాథుడు -

బానేను ప్రకటించి తాన - నెగలచెద ॥ భూనేత ॥ ౧ ॥

మాతని - జనకుని - భూరి ప్రతము మాని -

మాతని - కోని - బోన - చేయుదు వడి ॥ భూనేత ॥ ౨ ॥

(65 - వ పుటలో మోహిని ఈ క్రిందిపాట పాడుచు ప్రవేశించును)

(మోహిని ప్రవేశము అనుచోట ఈ పాట పాడనగు)

౨౫ - వ పాట

కమాజురాగం — ఏకతాళం.

అవనీశ్వర నే - నారయ [illegible] నంతయు మాయలు వలదిక విసుమా ॥

తెమ్మా నీవిక యిటు లేది - రమ్మా వేగ [illegible] జేర -

మానక [illegible] - అనాథను - కావే గాను ॥ అవ ॥ ౧ ॥

(67 - వ పుటయందు, రుక్మాంగదుడు సన్నికిరి [illegible])

(కంబు జేరుము అనుచోట - మోహిని - రుక్మాంగదులిరు.)

(వురు యీ క్రింది రెండు [illegible] పాడనగు)

౨౬ - వ పాట

కాఫీరాగం — ఏకతాళము.

రుక్మా! [illegible] ॥ [illegible] ॥ పల్లవి ॥

[illegible]

రుక్మా॥ కనుమా చెలియ - వినుమా పలుకు - తనుమా నీవిడదికి -
వనజాయతాక్షు వాసరమ్ము - వమ్ముగాదు వలదిక పలుకులు ॥ చానా ॥ ౧॥

మోహి॥ పలదీపలుకు - చెలిప్రీనులకు - ములుకులై - అయించు
వెలలేనిమారు - కేళిలోన - మానమూన - కలవుము ననువడి ॥ వల ॥ ౧ ॥

రుక్మా- వారి॰ ఁక్షి - వారిజాక్షు - వాసరమ్ము - వదలపలుకకు
భూరిపుణ్యకారి శ్రేయసారమైన వ్రతదినమిదిగను ॥ చానా ॥ ౨ ॥

మోహి॥ హీనదీక్ష - పూననేల .. మానహీన - వలమువ్రతమును,
సూనబాణా - కేళిలోన - మానమూన కలవుమననువడి ॥ వల్లది ॥ ౨॥

రుక్మా॥ ఏలనన్ను - చాలదూఱ - పాలుమాలి పలుకకో కలికిరో -
చాలుచానా - మేలుకాన - జాలమేల - చనుమికవిడదికి ॥ చానా ॥ ౩॥

మోహి॥ కాలకంఠమ్రోలనీవు - కావరాన పలికినపలుకులు -
బోలునేరా - పాలుమాలి - బొంకుచేయ కలుషముగదయది ॥ వల ॥ ౩ ॥

౨౭ - వ పాట॥

మోహనరాగం—రూపకతాళం.

రుక్మా॥ కోమలాంగి కరుణగాంచుమా -
కోరుకోర్కెలెల్లదీరు - కోమలిననుకరుణగనుము ॥ కోమ ॥ ౧ ॥

మోహి॥ కోమలాంగ - కరుణగాంచుమా,
కోరినిన్ను వేడుదాన - కోర్కెమీర కాముకేళి ॥ కోమ ॥ ౧ ॥

రుక్మా॥ కాంతరో - మ్రొక్కెద - చెంతను జేరకు - సంతసమందుము ॥ కోమ ॥ ౨ ॥

మోహి॥ కంతుని - కేళిని - నెంతయు వదలను సంతసమందగ ॥ కోమ ॥ ౨ ॥

రుక్మా॥ చేడియ - నేడిది శ్రీహరి వ్రతమును జేయకమానను ॥ కోమ ॥ ౩ ॥

మోహి॥ భూవుడ - నేడిక - మారుని వ్రతమును - సలుపకవదలను ॥ కోమ ॥ ౩ ॥

రుక్మా॥ మూడపెూ రాత్రులు వీడుము నన్నను గూడెదవిదవను ॥ కోమ ॥ ౪ ॥

మోహి॥ మూఢగుని మిసములైనను - నిన్నునె - గూడకవదలను ॥ కోమ ॥ ౪ ॥

(69 - వ పుటయందు "సంధ్యావళి" అమ్మా మోహిని)

(యని ఈక్రింది పాటపాడనగు)

౨ పాట॥

బేహాగ రాగం—రూపక తాళం.

తగునే దోషమిది - తగువా - యిటు - మోహ - లాగ ॥ తగు ॥ పల్లవి ॥

మానవాధినాథు జేరి - మాన్యగా యి లనీవు -
మాటలాడుచు - మానసంబును - లోబర - జేయ ॥ తగు ॥ ౧ ॥

వారిజాక్షు - వాసరమ్ము - వమ్ము నేయ - నీతిము గాదు -
సారసాక్షిరో - భూరి పాపము - గోరా నేల - నీ ॥ తగు ॥ ౨ ॥

(71-వ పుటలో " మోహిని " యన్న కందరాము)

(" యుదరా " యనుచోట రుక్మాంగదుడు)

(మోహిని " సంధ్యావళి " క్రింది పైలాగు పాటపాడనగు)

౨౯-వ పాట॥

మాండ్ రాగం—ఏక తాళం.

రుక్మా॥ వలదూ - పొగురు - వచనములాడి - చాలునిల్పుము నీ పరసములు
వెళ్లుము - నారి - నన్ను వదలుచు - దండిం పకనుమా - నిన్ను ॥౧॥

మోహి॥ అగురా నాథ - తగుర - ధరాప - భూరితసర్వరీ వని తెలిసె
నేరని నారిమానస నహరా - చాలురనీ బిగువు చాలూ ॥౧॥

సంధ్యా॥ పతిని - నీవిటులాడపోలునె - పాతకము కా - నా - భూరి ॥౧॥

రుక్మా॥ చలనువలదు - చెలువరొసకు - మేలాయీ అతి మాటలు పలుకు
చాలునె వెళ్లుము నన్ను వదలుచు - శిక్షింపదకనుమా - నిన్ను ॥౨॥

మోహి॥ అగురా తెలిసెను - నీదురీతి - సత్యవిహీనుడవు - నీవు ॥౨॥

(72-వ పుటయందు " సంధ్యావళి " మోహినినిముందిరంము)

(నవొమ్మనుచు సంధ్యావళి ఈ క్రిందిపాట పాడనగు.)

౩౦-వ పాట॥

కాపిరాగము—ఆది తాళం.

ఇటు మాటలాడ నేలనే - సఖీ ॥ పల్లవి॥

(౮౧-వ పుటలో "రుక్మాంగదుడు" కత్తిపారవైచును అను)

(చోట రుక్మాంగదుడీ క్రిందిపాట పాడనగు.)

౩౮-వ పాట॥

సురటిరాగం — చాపు తాళం.

కలినిలిన - మానసపాపబుద్ధి మదినిపయుబాని ॥ మన ॥ పల్లవి॥

మానిని పుత్రుని - మహిమనన్ ॥ మన॥ ౧॥

నినుజా చిమాతగా - గనుగొనుతనయుని

గునమునమ నిని గనుమా - ప్రేమను యాని ॥ మన॥ ౨॥

కలఁడేక పుత్రుడు - కలికిరో యనః ఁడు

చలమిటువానిపై సలుప న్యాయనే॥ ౩॥

(౮౩-వ పుటలో మోహిని ధర్మాధర్మంబులు దెలియ జెటులు)

అనుచోట సంధ్యావళి ఈ క్రింది పాట పాడనగు.)

౩౯-వ పాట॥

తోడి — రూపకతాళం.

సారసాక్షి భూరిదయా, పరతను సుతుని బ్రోవ

నేరమేమి - సేయడయె - నిండుదయాగనుమవాని బ్రోవా॥ ౧॥

మదిరా క్షి సోదరతా - మదిగని పుత్రుని - బ్రోవుమనీ

పదముల నేబడెద - నిండుదయాగనుమవాని ॥౨॥

కలఁడేక పుత్రుడయె - సులలితా - గాత్రుని బ్రోవవె - నీ

పదముల నేబడెద (నిండుదయాగనుమవాని) ॥సార॥ ౩॥

సుతుభిక్షమివ్వుమని - సతినిను వేడెద - బ్రోవవెనీ - పదముల నేబడెద

(నిండుదయాగనుమవాని) సారసాక్షి ॥౪॥

(85-వ పుటలో "ధర్మాంగదుడు" తండ్రికెదురుకుము ఈశిరము దగనరుకుము)

(అనుచోట ధర్మాంగదు డీక్రిందిపాట పాడనగు)

౪౦-వ పాట॥

మాలకంస్ రాగం — ఆదితాళం

శంభో - సుఖసదనా త్ర్యంబక - సకలశివకరా సుగుణనిధానా ॥శంభో॥ పల్లవి॥

౩౫-వ పాట॥

భీమపలాసురాగం - రూపకతాళం.

మాతనీదు - మాటరీతి - మనమునాను - పూనగా -
ఘనమార్గమును - వీడి - అనూనయాని వదలా ॥ మాత ౧ ॥

మానవేకారిని - సూనుప్రేమనూ - యాని -
మానవేలహీనరీతి - కనావె పుణ్యమార్గము ॥ మాత ॥

(78 - వ పుటలో ధర్మాంగదుడు - నాశిరంబుద్రుంచుటకు జింతింపనేల)

(యనుచోట - ధర్మాంగదుడు ఈక్రిందిపాట పాడనగు)

౩౬ - వ పాట॥

రాగము——తాళము.

నాయన - యేమిది కనకరిపు - తనయుని మనవిని వినుమిక ॥ నాయ ॥ పల్లవి ॥

తనువుల్ నిత్యము ॥ తగదిదివెసనము

తానావె - ధర్మము - కాయము - హేయము లెమ్మిక ॥ నాయ ॥ ౧ ॥

సతము - రాజ్యము - సతిని - విడముడి -
చాలిక - వాలున - నీసుతుకంఠ ముద్రుంపుము ॥ నాయ ॥ ౨ ॥

(80-వ పుటలో ధర్మాంగదుడు "జనకా! ఈవ్యసనంబుమానుము")

(ధైర్యము బూనుము అనుచోట ధర్మాంగదుడు ఈక్రిందిపాట పాడనగు.)

౩౭ - వ పాట॥

రాగం——ఆదితాళం.

భూపాలా - పుణ్యపథమేలవదాలా
పుణ్యపథమేలా - వదలా ॥ భూ ॥ పల్లవి॥

తనయునందు తగనిప్రేమా
దాల్పగనదియేలా ॥ భూపాల ॥ ౧॥

తప్పగనగునా తథ్యముదారి
దెప్పగునా - చనునా ॥ భూపాల ॥ ౨॥

మోహిని

రుక్మాంగద చరిత్ర